శ్రీ

సాత్రాజితీయము.

ఐదంకముల నాటకము

బ్రహ్మశ్రీ బలిజేపల్లి లక్ష్మీకాంత కవిచే

రచియింపఁబడి

బ్రహ్మశ్రీ భాగవతుల సుబ్బయ్యగారిచే

ప్రకటింపఁబడియె

విద్యానిలయముద్రాక్షరశాల

రాజమహేంద్రవరము

1914

వెల [illegible]

ఈ నాటకమునందు వచ్చు పాత్రములు.

పురుషులు.

కృష్ణుఁడు	కథానాయకుఁడు
వసంతకుఁడు	కృష్ణుని వేడుక చెలికాఁడు
శతధన్వుఁడు	సత్యను గామించిన మత్సరయుక్తుఁడు
రేవంతుఁడు	శతధన్వుని సేవకుఁడు
సత్రాజిత్తు	కథానాయిక తండ్రి
శంబరాసురుఁడు	శతధన్వుని హితుఁడు కంసమిత్రుఁడు
జాంబవంతుఁడు	భల్లూకపతి
వసుదేవుఁడు	కృష్ణుని తండ్రి
బలరాముఁడు	కృష్ణాగ్రజుఁడు
సాత్యకి	కృష్ణుని సోదరుఁడు
అక్రూరుఁడు	వసుదేవుని మంత్రి.

స్త్రీలు.

సాత్రాజితి	కథానాయిక
రుక్మిణి	కృష్ణుని పట్టపుదేవి
కళావతి, మంజువాణి	సాత్రాజితి చెలికత్తెలు
మదనిక	రుక్మిణి చెలికత్తె
దేవకి	కృష్ణుని తల్లి
మాయాసత్య	శంబరుని సత్యవేషము

శ్రీరస్తు.

సాత్రాజితీయము

ప్రథమాంకము.

నాంది

ఎడపయిఁనున్న దారమణి ♦ యెక్కడిదా మణి? నేరమేమియు
న్నదకను నేంమేమి! రమ ♦ నీ మణులన్నను గొల్లలేటికె
న్నద? వఱఁగొల్లలైరి రమ ♦ నీ మణులిచ్చుకువారు మాకుఁటం
చెదపయి మామణి౯ మణివ♦హించెకు వెన్నఁడు మిమ్ము బ్రోవుత౯

[నాంద్యంతమున సూత్రధారుఁడు]

(పారమున సభవాలోకించి) ఆహా! భగవంతుండును బురాణపురుషుండును సంన్యాకాల తాండవాడంబర కేళీవిలాసభాసురుండును మహానటుండగు బ్రిథమపుత్రుండును బ్రమథగణంబులకెల్ల నధినాథుండును విఘ్నాధిపుఁడునగు గజవదనునకు జరుగు నీ మహోత్సవసమయమున సమకూడిన యీపరిషజ్జనుల [illegible] గిరుచున్నది. [illegible] సముచిత నాటకప్రయోగంబున సంతసింపఁజేయవలయునని [illegible] (తెరవంకఁజూచి) మారిషా! నీవు త్వరగా విచ్చేయుము.

[illegible]— ఇదె వచ్చితి.

సూత్ర— [illegible] అన్ని యును సిద్ధపడినవా?

మారి— [illegible]

[illegible] యున్నది. [illegible],

ఉ. [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

సూత్ర— [illegible]

మారి— అంత [illegible]

[illegible]

[illegible]

కుడు వినుము,

ఉ. పాములపాటివంగడపు ♦ వార్ధికిఁ బుట్టుచంద్రుండు, వి
ద్యామహాసిముకీయకవి ♦ తావనితాభితతాభిమాని, ల
క్ష్మీమహిళాకృపాశ్రియుఁడ ♦ శేషజనప్రథమానదాన వి
ద్యావరశోభి, వొల్చు సుగు ♦ ణాంబుధి సుబ్బనాయకస్వామియై.

చ. పరహితకారి యాతఁడు శు ♦ భంకరుఁడీ కవితాప్రియుండై స్థిరం
తర తదభీష్టదాయియయి ♦ నవ్యవిధానకథావిధాబుధా
దరముగ నత్యపెంపిలికి ♦ నొక రచియింపఁగఁజేసి తాఁ గృతీ
శ్వరత వహించి యించు సుయ ♦ శఃప్రసవంబులనించి దిక్కులన్.

సూత్రి — మారిషా! [illegible] నీకృతీశ్వరుని భాషాభిమానమును నుదారగుణ
మును మెచ్చఁదగియున్నవి.

మారి — ఆర్యా! [illegible].

ఉ. ధారా సుధారససుశ్రితవి ♦ ధంబులరార నొకావడంతి సిం
గారపు లేనవ్వు [illegible] ♦ [illegible] భావము [illegible] లైఫుం
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible].

మారి — [illegible]
[illegible]
[illegible]

సూత్రి — [illegible]

గీ. [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible].

(తెరలోపల) [illegible]
సర్వధా యంగీకారయోగ్యము యున్నది.

సూత్రి — మారిషా! అల్లదె [illegible] [illegible] నిరాక
రింపఁబడిన కృష్ణుఁడు ప్రవేశించుచున్నాఁడు, [illegible].

(నిష్క్రమించెదరు.)

ఇతి ప్రస్తావన.

శ్రీరస్తు.

సాత్రాజితీయము

ప్రథమాంకము.

[పిమ్మట వసంతక ద్వితీయుండై కృష్ణుండు ప్రవేశించుచున్నాఁడు.]

కృష్ణు—సాధు భరతపుత్రా! సాధు! అనుభవలబ్ధమైన నీయీవాక్యము సర్వథా యంగీకారయోగ్యమై యున్నది. వయస్యా! వసంతకా! యాచన యెంత చెడ్డదోయీ, చూడు

చ. నడకలు మందమౌ, మొగము ♦ నల్ వికలత్వమెసంగు, మాటలున్
దడబడు, [illegible] మారెలుంగ ♦ నల్ జెడిపోవును, మానసంబునన్
దడ జనియించుఁ, బాదనుము ♦ దల్తలదాఁక వడంకు, నింతలోఁ
బడి చెయుసాను యాచకున ♦ వన్థలకంటెను జావమేలగున్.

కావున

కం. తననుఁ బరమేశ్వరుఁడి
చ్చినదాన దనిసి పెలకుఁ ♦ జేసాపక యు
ట్టినడుంపు [illegible]రవముగా
మను నాతనిమనికి భువన ♦ మాన్యను సుమిత్రా!

వసం—మిత్రమా! సత్రాజిత్తును మఱి యనుకుటునుఁ దొలుత నీకీవేదాంతములుఁ దోఁచ కుండెను గార్హ్యాలోచనమునందు బృహస్పతివంటివాఁడనైన నాతో జెల మంతలిండనైతివి!

కృష్ణ—వసంతకా! నేను స్వప్రయోజనపరుఁడనై శ్యమంతకమును నపేక్షింపలేద కదా. యాదవరాజు దేశములోని యనావృష్టిమారీజాడ్యబాధల నపనయింప దన్నడిగితిని. సత్రాజిత్తునకీమాత్రపుఁ బరోపకారబుద్ధి యుండవలదా! మాన

గీ. ధనికుఁడై యున్నఁ బదుగురక్ ♦ మనుపవలయు
దాఁ దినని యర్థికీని వి♦త్తంబదేల ?
తనసుధారసధార సు♦ధాకరుండు
పూని ముక్కోటివేల్పులఁ ♦ బ్రోచుఁగాదె.

వసం—లోభిని యాచించిన ఫలమిల్లే. పామునకు నింపఁ బాలుండినను నెగఁజేపుమ దగ్గర చేరనీక కాటువేయఁబోయినఁ దన్నుదు ముందుకువచ్చినఁ గొమ్ములతోఁ గుమ్ము బడి గేద పాలెవ్వరు పిదుకఁగలరు ? కాని నీవుకూడ నింతప్రయత్నము చేయఁదగి నంతటి ప్రభావ మాశ్యమంతకమణియందేమున్నది ?

కృష్ణ—వసంతకా! శ్యమంతకప్రభావమెన్నఁడును నీవు వినలేదాయేమి! ఆలాగైన వినుము

సీ. కృష్ణపక్షవిభావ ♦ రీ వేళలందేని
వెలయించుఁ బండువె ♦ న్నెలలపిండు
మకరాంకకేళికా ♦ మర్మ పాండిత్యంబుఁ
గలిగించుఁ గామినీ ♦ కాముకులకు
కోరునర్థములఁ జెం ♦ తారత్నమునుబోలి
గృహమేధికి నొసంగు ♦ నహరహంబు
విశ్వంబునకు ననా ♦ వృష్టి మారీవ్యథా
జాడ్యరాహిత్యంబు ♦ సంతరించుఁ

గీ. పవలు రేలు బ్రవర్షించు ♦ భానమాన
పద్మరాగచ్ఛటల్ నూరు ♦ బారువుల క
సిండియు నిజప్రభాపూర ♦ హిండనాతి
దంతుర దిగంతమైన శ్య ♦ మంతకంబు.

వసం—ఇంతప్రభావముఁగలిగిన దీనిని సత్రాజిత్తు యెక్కడనుండి సంపాదించినాఁడో చెప్పుమా.

కృష్ణ—సూర్యు నారాధించి సంపాదించినాఁడట.

వసం—మిత్రమా! నీవును నీలాటి మణుల నేనవేలు సంపాదింపఁగలవాఁడవే. దానికై నీమనస్సునింక నాయాసపెట్టికొనకుము.

కృష్ణ—ఆయాసమేమియు లేదు. విశేషించి సంతోషముగానే యున్నది.

వసం—ఎందుచేత?

కృష్ణ—అమ్మణి వెదకుటకుంబోయి నేను జూడవలసినదానిని జూచుటచేత.

వసం—ఏమీ సత్రాజిత్తునకు మణితోఁగూడఁ గుమారీమణి గూడనున్నదా యేమి?

కృష్ణ—వసంతకా! నీయూహ యుక్తముగానే యున్నది. నీకిది యెవ్వరైనఁ జెప్పిరా?

వసం—ఎవ్వరేల? నీముఖమే చెప్పుచున్నది.

కృష్ణ—ఏమని?

వసం—నేఁడు దేవిరైన రుక్మిణి తప్పక కోపభవనమునుఁబ్రవేశింపుననని.

కృష్ణ—దుర్మార్గుఁడా! నీవుపోయి నిష్కారణముగా దేవికి నాపై ననుమానము గలిగించెదసుమీ!

వసం—పదారువేల గొల్లయిల్లాండ్రు నిరంతరము నిన్ను సేవించుచుండినను నస్ఖలిత బ్రహ్మచారివని లోకప్రఖ్యాతి వహించిననీపై దేవికెందుకన్ని కొండెములు చెప్పిన నేమి ప్రయోజనము? కాని యాసత్రాజిత్కుమారీమణి నీకెక్కడ నెట్లగపడినది!

కృష్ణ—వయస్యా! వినుము. నిన్నటి సాయంసమయమున మణివెదుకుటకై సత్రాజిత్తు నింటికేగి మరలివచ్చుచుండఁగా నచ్చట సైంధవ శిలాజాల సంఘటితంబులై పారసుధారసధవళములగు కలధౌతభిత్తికలచే నొప్పారుచు నత్యంతమనప్రభా గంబైన యాతని కేళీసౌధాగ్రంబునందలి చతుశ్శాలాప్రాంగణ ప్రదేశంబున బంధురసుగంధ ప్రసూనగంధసార సంబంధంబుచేఁ బుష్పంధయంబుల కోగిరమ్ము పెట్టుచున్న తనధమ్మిల్లబంధంబు గంధవాహంబును సార్థకంబుగఁబోదిసేయుచుఁ బాలవెల్లిపైనున్న యల్లోలుముల యిల్లాలిలీలఁ బల్లదామరగద్దియపైఁ గొలువు దీర్చిన యల పలుకుల వెలందివలెను, వెండికొండ నెత్తంబుల విహరించు నలముం మంచుఁగొండరాచూలి చెలువుగ స్వైరవిహార లాలసయగుచునుండి బంగారపు టపంటిబోకలోని వడిమిలేతమువ్వయందలి పన్నయం బుక్కిలించి యొయుమియూ మున్న తన నవ్వుంపు టంగకంబులకాంతి తవరతిబాల నగల జిగిబెళ్లువలతోడం గలిసి యాకసంబున కకాలంబుగ నింద్రచాపలాభంబు గలిగించుచుండిన యొక్క

కాంతారత్నంబు వినయంబుతోడి విద్యరీతిఁ దనకెయ్యంపుఁ గత్తియతోఁ గలి
యేమేమో మంతనములాడుచున్నదాని, చెండి యు

సీ. అజుని సృష్టికినెల్ల ♦ నవతంసకంబుగాఁ
దారార్కుణ మొనరింపఁ ♦ దగినదానిఁ
దివిజగతిలావణ్య ♦ దీప్తిరాశి యనంగ
నభిరామ విగ్రహ ♦ మైనదాని
అనమబాణుని పేరి ♦ యైంద్రజాలికు చేతి
మంత్రపింఛము నాఁగ ♦ మలయుదానిఁ
గవివాక్కులకుఁ జిత్రి ♦ కారుకుంగియ కేని
వలఁతియై మించు చె ♦ ల్వంబుదాని

గీ. విమల శృంగారరస సము ♦ ద్రమునఁ బుట్టు
నగ్రిమాణిక్యమని చెప్ప ♦ నైనదానిఁ
జూడఁజూడ నొక్కొక వింత ♦ సోయగమున
నలరునిదు వాలుగంటిఁ గ ♦ న్నారగంటి.

వసం—ఈ మెరయేనా సత్రాజిత్తు కుమారి?

కృష్ణ—మఱియుం కెవ్వరు?

వసం—తిరిగి యేదో శాస్త్రిమీఁదికిఁ దెచ్చితివి. చేసేకర్మ మెఱుఁగకున్న నీలాటి కార్యములకన్నిఁటికి నీకు చేసే నోడ్పడుచున్నావని రుక్మిణి యిది కే నాకొంప త్రిప్పుచున్నది. ఆమె యనుమానమునఁ దగినట్లా బానిసకూఁతు మనవిక రోజ్జు తేలువలెఁ జాటుచాటున నాపై రుక్మిణితోఁ గొండెములు చె చుంకును. ఇట్లుండఁగాఁ దిరిగి యిక్కాంత యెక్కడనుండియో నాప్రాణ నకై దాఁపరించినది. అయినను నీవుగూడ మెచ్చుకొనుట కామె యెట్లుండు చెప్పుము.

కృష్ణ—మిత్రమా! ఆమె యిట్లుండునని పోల్చి యెట్లు చెప్పవచ్చు? మాను,

గీ. తుల్యగుణ ధర్మవస్తుల ♦ తోడఁ బోల్చి
వర్ణ్యమిట్లుండునని చెప్ప ♦ వచ్చుఁగాని

పడఁతితోఁ బోల్ప సృష్టిఁ బంచబాణుండు
సదృశమేదియు లేదుకో శక్యమగునె ?॥

సం — అవును. నీవన్నట్లు ప్రపంచమంతయు వెదకి చూచినను గాని నా భార్య కాయకంటి తోఁ బోల్పఁదగిన వస్తువు నాకెచ్చటను గనపడినది కాదు. తెల్లగ నుండుటం జేసి యు, నీరోడుటం జేసియుఁ దొరలుతీసిన నీరుల్లిగడ్డ సమానమగునేమో యని తలంచినను నా భార్య కాయకంటియందున్న చపలస్వభావము దానియందు లేకుండుటచేత నదియు సరిగాఁ గుదిరినది కాదు. అట్లే సృష్టియందొక్కొకచోట నెక్కుడను పోలికలు లేని యాశ్చర్యపు వస్తువులు గనంబడుచుండును.

కృష్ణ — మిత్రమా! ఆకాంతామణిని సృష్టించిన యా సృష్టికర్తకే దాని సౌందర్యం బాశ్చర్యధుర్యమై యుండెనో యని నేనిట్లు దలంచెదను.

సం — ఎట్లు!

కృష్ణ — మ॥ తననిర్మాణకళావిలాసమునకా శ్చర్యమెద్భుచున్ ధాత క
ల్కినిఁ జెప్పన్వశ మూచుటక్ మిగులదాఁ గేఁ దృష్టిదోషంబు దా
ననెక్కు నల్పఫలంబులై చనియెనన్ గాంచెయ్యదృగ్బు సం
తనపోకుండఁ బడంతికిన్ గమనసౌందర్యంబుగా దలచెఁ జెంగా ॥

సం — ఓహో! యిందుకే కృశాంగియైన యాయంగనకు నీవు వర్ణించుచున్నది?

కృష్ణ — మూర్ఖుఁడా! నయనంబులయందలి చాంచల్యంబును, నడుమునందలి కార్శ్యంబును నడలయందలి మాంద్యంబును సుందరీమణులకు సహజాలంకారములు గదా!

సం — అలాగైన లంకెగుమ్మడికాయవలెనున్న యీ లంబోదరము నాకు సహజాలంకారమేయైనది. కాని నావలెం బరమభాగ్యుఁడనైన యాబ్రహ్మ నీకాంత నింత చక్కఁగా నెట్లు సృష్టింపఁగలుగు? ఆమెను సృష్టించినది నీవంటి రసికశిఖామణి యెవ్వఁడో కానోపు.

కృష్ణ — అదియేమో కాని,

మ॥ భువనానందకరుం డొకండు నిశినే పుణ్యుండు సృష్టించెనో
ప్రవరామోదవిలాససూనకమాల మేఁ భవ్యుండు నిర్మించెనో
చివురుంబోఁడిమ నింబుగూడ నలుగఁ జేసృష్టించెనే కాని, యీ
నవలావణ్యసుధాబ్ధిలేశమయి నర్తించెనా రాలేద యారెంటికిన్ ॥

కృ— మిత్రమా ! చూడ వేమి !

క. కలువలపై గాఁదజల్లిన
చెఱువున, జాబిల్లి రేక ♦ చిక్కసి తెలి వె
న్నెల రసముం జిలికెనక్రియ
పొలఁతుక నను ముంచె నిద్ద ♦ పుంజూపులతోఁ.

చెంది యీ సాయంగవ నన్నుఁజూచినదిం దలంచుచు నాయంతరంగమూరక నాన
లకుఁ దాహిదౌదున్న ది.

వసం— నీచిత్త మెప్పుడు వ్యర్థమైన యాశలను వహింపకుకాని యామె నిన్నెట్లు చూచి
నదో చెప్పుము.

కృ— సావధానముగా వినుము.

మ. తొలుత౯ నన్గని తెప్పలార్పక కన౯ ♦ దోడ్తోడ శేసిగ్గుచ౯
దలక్రిందెంచొబుగవంచి నేలబాట వే ♦ ల్దాటింపుచు౯ బ్రక్క ను
న్న లతాంగిన్ గనుమాటు జేసియరకం ♦ టౖ సానురాగంబుగా
జెలిపైఁ దాల పెన్ విలోలతరల ♦ స్నిగ్ధంబులౌ చూపుల౯.

వసం— అట్లుగాక నిన్నుఁజూచినతోడనే మేడమీఁదినుండిదిగివచ్చి నీతోడ మైఁగూర్చు
ను ననుకొంటివా యేమి? నీపై నా పైదలికి వలపంకురించిన గనుకనే నిన్నంత
యు కూరముగాఁ జూచినది. నీవంటి కాముకులపాలిటి కట్టి క్రొంటి చూపులే
మరుని చూపులు.

కృ— ఆవాలుగంటి క్రొగఁటిచూపులతో మరుని తూపులెట్లు పనికివచ్చును ? చూడు

మ. మును బూఁదూపులఁదీ మెల్లఁగొని యా ♦ [illegible] క్రొంటికన్నంటచే
తను భస్మంబయిపోయెఁగాని మరుఁడీ ♦ [illegible] గి భ్రూవల్లికా
ధనువందు౯ జెలివాలుచూపుగవ [illegible]ద్దామాపుల౯ చూపుచే
యనుసంధించి యదల్చినన్ గెలువఁడే ♦ యీనాఁడె గౌరీపతి౯.

వసం— ఆమన్మథుఁడట్లు భస్మమైపోయినను విరహుల వేధింప మానలేదుకదా. ఎట్లయిన
నేమి ?

కృ— ఎట్లు మానును ? ఆవిలాసవతి నన్నాలాగున నిజవిలోకన సుధారస ధారలచే
ముంచివేసినప్పుడు నాస్థితి యేలాగున నుండెననుకొంటివి ?

వసం — మితిమీఱి భోజనము చేసిన వానిస్థితివలె నుండెదవేమి?

కృ — కాదు నెచ్చెలీ! వినుము.

మ. అనిమేషస్థితిగాంచెఁ గన్నగవ, రా ♦ గానందభోగస్థితిం
గనెఁ జిత్తంబు, చెమర్చె దేహము విదా ♦ ఘూర్ణాంతమై పుల్కరిం
చెఁ దనుంగా! యిఁక నేమనందు హరియిం ♦ చెన్ జిత్తమా మత్తకా
శిని, వెన్వెంటనె తుంటవింటిదొర గ్రు ♦ చ్చెన్ మేనఁ బూబల్లెముల్.

వసం — ఓహో! నీవు చేయు దర్భపోటు భోజనమువలెనే నీకథయెంతసేపటికిఁ గడముట్ట కున్నది. ఇంత యారాటముగలవాఁడవు నిన్నా కామిని యంత యొయ్యారముగాఁ జూచినప్పుడు వెంటనే యా వాలుగంటి మీఁదమీఁది కేగి యామెను నీ హృదయంబేల తెలియపఱుపకపోయితివి?

కృ — మూర్ఖురాలా! ఈపాటి స్వల్ప పరిచయమునే స్త్రీల మనంబు లారయ వచ్చునా!

మ. అరకంటన్ గనుఁగొంట, పయ్యెదను నొ ♦ య్యారంబుగా దిద్దుకొం
ట రువారంబుగ నవ్వుచుంట, కొనవం ♦ టన్ మోవి సారించుటల్
సరసీజాక్షులకున్ స్వభావమగు చే ♦ ష్టల్; కాముకుల్ సంతసిం
తురు లోలోన వియెల్ల సాత్వికపదో ♦ ద్యుక్తంబులం చెన్న దుర్

వసం — సంతసింతురో కాదో మీఁదుమిక్కిలి దబ్బఱ కూడఁ దినుచుందురు కాని యింతకు నాకాంత యభిప్రాయ మేదియో తెలిసికొనకయే వచ్చితివా?

కృ — ఎట్లు తెలిసికొందును! ఆ వాలుగంటి నన్నులాగునఁ జూచుచుండఁగా నెక్కడి నుండియో చుక్క తెగిపడ్డరీతి,

మ. అరజారుం దెలిచీరకుచ్చిళులు పా ♦ దాబ్జంబులన్ జిందులా
డ, రటన్నూపురయై, వలగ్నమసియా ♦ డన్ బైటఁ జేరాడ, న
త్వరయై, కొమ్మునుమోము గొందు విగళ ♦ ద్ధమ్మిల్లబంధంబుతో
నరవిందాననయోర్తు వచ్చెఁ దతమా ♦ ర్గానూనఖన్నాంగియై.

ఇట్లువచ్చి యేదియో యాపాత్రజతికిం జెప్పి,

ఆ. వె. తత్తరంబుతోడ ♦ నత్తన్వి తనకేలు
బాలకేలుతోడఁ ♦ గీలుకొల్పి

పడఁతదయే మొనాఁగ ♦ వడివడిఁగొనిపోయె
సకియ నాదుప్రాణ ♦ సమితితోడ.

వసం—ఎక్కడెక్కడ? ఆ బాలసహోదరుడు తీసికొనిపోవునపుడా సాత్రాజితిని మాత్రమే కాక నీ ప్రాణములనేల కొనిపోయినదో దాని కొప్పుపట్టి నీయొద్దకు లాగి కొనివత్తును వచ్చెదనిమ్ము (పోఁబోవ)

కృ—మూర్ఖుఁడా! అది నిజముగా నాప్రాణములకు గాదు ప్రాణమువలెఁ బ్రేమాస్పదమైన యా శమంతకరత్నమును మాత్రమే తీసికొనిపోయినది కాని నీవు శాంతింపుము.

వసం—శాంతించినాఁడను కాని ఈవిషయమై నీశరీరమును నిష్కారణముగా నాయాసపెట్టికొనకుము.

కృ—మిత్రమా! నీవిట్లు నిరుత్సాహము చేయుచున్నావు?

వసం—నిరుత్సాహము కాదు నేనన్నది కుడుములుంగావు, ఉండ్రములుగావు

కృ—వయస్యా! నీకెప్పుడును భోజనభ్రాంతియే. ఇఁక విషయమును వినుము. అట్లు వచ్చిన మచ్చెకంటి తనకుం జెప్పిన యేదియో యొకవృత్తాంతమునంజేసి యాకన్నియ కిందుక సంభ్రమపాటుచేఁ గలిగిన మనోవైకల్యమున నన్ను జూచినను కాని యెంతమాత్రము లేకున్నను, నెట్టకేలకు నవ్వులుగంటి వెనువెంటఁజనుదెంచి,

చం. మఱచితి నే పిఱుందనెల ♦ మానికపుంజిగి యుంగరంబు నే
బిఱబిఱనేగి తెత్తునని ♦ పక్కకువచ్చి నిజాననంబుపైఁ
జిఱునగవింతినంతగయి ♦ నీయఁగ ముద్దునన్నుఁ జూచె బి
త్తరి నునుసిగ్గుతోఁ గలిసి ♦ తారటలాడెడు నోరచూపులన్.

వసం—ఈమాట చెప్పవేమి. ఆ యొప్పులకుప్ప తన్ను తనంతతానే నీకొప్పగించికొన్నది. అదృష్టములన్నియు నీకట్లు కలిసివచ్చుచున్నవి. కాని యోమ్మ బిడ్డలు గొట్టుకొనుచు వంశతోందరగా నక్కడకువచ్చి యక్కన్నియను దీసికొనిపోవుటకా బాలసహోదరుడు కొంప యేమి మునిఁగిపోయినది?

కృ—నీవదే యచ్చట నుండు నేనకులవశుఁగా వారిట్లు చెప్పిరి.

వసం—ఎట్లు?

కృ—నేనా సత్రాజిత్తును మణికొఱకుగుటకు మాసుదివసముల క్రిందటనే ప్రాణికంతమును ధరించి వేటకేగిన తనతమ్ముని ప్రసేనుని నెవ్వండో వధించి మణి హరించెనను వార్త యప్పుడ సత్రాజిత్తునకుఁ దెలిసినది. అని

వసం—ఇప్పుడు నీకన్నింటికిని తెలిసినది. మణియుఁ గన్యామణియు లేకపోగా విశేషించి యమ్మణికై నీవే యీ ప్రసేనుని జంపితివను దుష్కీర్తి పేరి యింద్రనీలమణి నీపాలఁబడినది. ఇప్పుడు నీవును సత్రాజిత్తును తలపట్లు పట్టుకొనుఁడు.

(తెరలోపల) స్రగ్ధర॥

హేతుండై సద్బాంధవుండై యిపుడు మసువఁ జెంతన్ ద్రోహంబు సేసెన్
శతధన్వీ! వేఁటకేఁగం జనుసమణికై శౌరి నా సోదరు న్నార్చెన్
కృపావర్మా! యింక నీ దక్షతనిఁగని మనమా కృష్ణుఁ బోనీయరాదీ
బ్రతుకేలా? కాల్పనే? యీపగ నెటులయినన్ బాపుకోలేమి యున్నన్॥

కృష్ణు- (ఆలకించి) వసంతకా! నీవనినట్లా సత్రాజిత్తు నాపైకి యుద్ధంబునకే సన్నద్ధుండై వచ్చుచున్నాఁడు.

వసం—నేను మీనమేషములఁ జక్కఁగా లెక్కపెట్టి చెప్పిన మాటలే యవి కాని వన్నమాత్రము నాభార్య కొప్పగించిరమ్ము. సమదుడైన నాభార్య వైధవ్య దుఃఖము ధరింపలేదు.

కృష్ణు—భీరుఁడా! నేను నీదగ్గరనే యున్నానుకద.

వసం—అట్లయిన నీ వెనుకనుండియే నేను యుద్ధము చేసెదను.

[పిమ్మట శతధన్వయు రేవతుఁడును సత్రాజిత్తు ప్రవేశింతురు]

శత—మామా! సత్రాజిన్మహీపాలా! యిక్కడ జూడుము,

చం॥ బలిసిన గండుఁబిల్లివలెఁ బాల్యమునుండియు గొల్లపల్లెలో
పలమొలమెల్ల వెన్నయును బాలును ద్రుచ్చిలి, యాటితేటి స్త్రో
వలఁదెలివాటుకాఁడగుచుఁ బాంధులసొత్తు హరించుచుండు దొం
గలగురువైన కృష్ణుఁడనఘా! యితఁడే, పగదీర్చుకొమ్మికన్॥

సత్రా—ఏఁడీ ఏఁడీ యాదురాత్ముఁడు!

రేవం—గర్వాతురమైన యీ వృద్ధమర్కటముతోఁ గూడ నిక్కడనే యున్నాఁడు.

సత్రా—

శా॥ ఓరా! మాధవ! యింతలోనె యిటులన్యాయంబుగావింతువా?
క్రూరాత్మా! నిను నేమిజేసితిని నాకున్ బాపముల్ వచ్చునే?
ఘోరంబైన మదీయ ఖడ్గమున నీ కంఠంబు ఖండించి నా
వైరంబెల్లను దీర్చికొందు నిలురా పాపాత్మ! ధీరుండవై॥

వసం—

చం॥ గడగడ కాళ్లు మెల్ల వడఁకంగ, బెదవుల్ చలియింప, మోముపై
ముడుతలు ప్రేలుచుండ గడుఁ గన్బిగియించుచు, బోసినోటితో
వెడవెడమాటలాడుచు చదివింబీరముతోఁ, జగణద్వయంబు త్రో
క్కుడువకు నిన్ను నీవు సరిఁగోపముఁజూచిన నవ్వవచ్చెడిన్॥

సత్రా— ఏమీ! వారి ముసలికోపమా? ముసలికోపమో మీసలికోపమో నీవమూచెదవు కాక.

కృష్ణు— అయ్యా! యీ బ్రాహ్మణునితో నేమి తొందరపడకుము.

వసం— కృష్ణా! రానిమ్ము కంపతో సుగిస్పివట్లేని చావలసి నీకెప్పుడైనిపోవుటకు నేను నా కొంకిఱరతో నిక్కడ సిద్ధముగానే యున్నాను.

కృష్ణు— వసంతకా! నీవిప్పుడు తొందరపడకుము. మామా! నేను నీకుఁ జేసిన ద్రోహ మేమున్నది?

కళ— (తనలో) ఏమీ! ఈదుర్మార్గుఁడు సత్రాజిత్తును "మామా" యని పిలుచుచున్నాఁడు. వీనికిని సత్యభామయం దనురాగము కలదు. దానికిని వీనియందే మనస్సు పారియున్నదని దానిచెలికత్తె కళావతి నాతోఁ జెప్పినది. ఈ కృష్ణునకు సత్రాజిత్తునకేలాగైన విరోధము పెట్టితినా సత్రాజిత్తు వీనికి తన కూఁతునిచ్చి వివాహము చేయఁడు. అప్పుడు నేనే యీ సత్రాజిత్తునకు అల్లుఁడనయ్యెదను (ప్రకాశముగా) మామా! చూచితివా! యేమియు నెఱుంగనివానివలె నీ కృష్ణుఁ డెట్లు నటించుచున్నాఁడో! ఇంతమాత్రమున మనమాతని విడిచిపెట్టరాదు.

ఉ॥ పోటరివయ్యు నీవు వెలిఁబొందెదు, వీనికి దొంగకున్ బలెన్
మాటలయందు మాయికలమానసమం దభయంబు మోమునన్
గాటపుటిచ్చపాటును, వికారపుఁజూపులు తెచ్చికోలు నా
రాటము, హెచ్చెఁగావునఁ దిరంబుగ వీఁడె హరించె నీమణిన్॥

వసం— ఓరీ! నిర్భాగ్యుఁడా! నీవు నామీఁద చెప్పవుండ లేదుకదా.

కేవం— బావురుబిల్లివలె దొంగమాపులు చూచుచున్న నీవు కూడ నీ దొంగతనములలోఁ జేరియే యుండవచ్చును. నీవంటి చెడుగుబాపనయ్యలకు ధనాశ యెక్కువ.

వసం— కేవంతుఁడా! నీ కొండముచ్చువేసాల చాలింపుము.

కేవం— చెడుగా! ముక్కతోన్న పేలగింజవలె నూరక పేలకుము.

శత—(కనుగీటుచు) నీవు తొందరపడకు నేను చక్కఁగా నీకిరువురకుం బుద్ధి చెప్పెదను. (ప్రకాశముగా సత్రాజిత్తుం జూచి) నీకింకను సందేహమెందులకు ?

క౦॥ తనయాఁడికి వచ్చిన నీవే
ఘనునికి మహాటవిని నీ స♦హోదరు వనియుం
చెను నిజమింతయు! నేఁటి
పెంకిందెగేఁజూకుపీఁడు ♦ బాంధవ్యము లో॥

కృ—ఓరీ! శతధన్వ! యేలరా నిష్కారణముగాఁ గృష్ణవంతవానితో కలహము తెచ్చి పెట్టుకొనుచుంటివి. నీకాత్మవినాశకాలము సమీపించినదా యేమి !

శత—నిజమాడితినని నీవు నాపై నలుగుచున్నావు. నీకు వినాశకాలము సమీపించినది కావుననే నిష్కారణముగా పాపలేదగా వింప మొదలుపెట్టితివి. (సత్రాజిత్తుతో) మామా! నీవేమైన ననుకొన్నావా ఈ కృష్ణుఁడు నీ కెంతెంత ద్రోహము చేయుచున్నాఁడో నే నిప్పు డెఱింగించినచో నీవు సహింపఁగలవో లేదో? కాని,

శా॥ మోమోట పడలేక పిలిపిన దుం ♦ పుణ్యాత్ముల నమ్మి, నీఁ
డేమున్నాఁటికి నీమణిన్ గొనిన వాఁ ♦ డీనాఁటికిన్ దీరకే
మీ మానంబు నవన్ను చూడెనఁట యి ♦ న్నెంగూడ ఖండింపఁగా
మామా! యెంతకు నేఁడు మట్టు మనుమిన్ ♦ మన్నింతు వేమోనువిరా॥

సత్రా—అల్లుఁడా! నన్నుగూడ జంపనెంచుచున్నాఁడుగా నేను వీనికేఁ జేసిన ద్రోహమేమున్నది ?

శత—నీవు బ్రదుకుటయే యతనికి నీవు ద్రోహము చేయుట.

సత్రా—అదెట్లు?

శత—ఎట్లులా? మరల నెప్పటికైనఁ దాగఱించిన మణిని నీ వపహరింతువని నిన్నుగూడ మట్టుపెట్ట నాలోచించుచున్నాఁడు ఇప్పటికైనఁ దెలిసినదా?

సత్రా—ఓరీ దుర్మార్గుఁడా! ధూర్త గోపాలా? ఎంత దురాలోచనముఁ జేయుచుంటివిరా.

వసం—సత్రాజిత్తూ! పిచ్చిపట్టినదా? యెన్నారకలను మనుమన్న యీ యల్లుని నీవెక్కడ నుండి సంపాదించితివి. నీ విషయము నీకు తలకెక్కినదా యెవ్వరేమిచేయఁ జాలరనుమీ!

శత—ఓయీ వసంతకా! పొట్టకూటికై నేర్చుకొన్న నీ వంకరమాటలు చాలింపుము.

వసం—పొట్టకూటికేఁగాక సత్రాజిత్తుని బాగుచేయుటకనికూడ నీ మాటలు. పాపసామి పరివారము నాలుగుదినములు ప్రపంచములో జీవించి యుండుట నీ కిష్టము లేదు

సత్రా—ఛీ బ్రహ్మబంధుఁడా! ఈ గొల్లవానికిఁ దోఁడుదొంగవై యుండుటకు నీవుబాగుగా నుపకరించితివి. సిగ్గుమాలిన నీజన్మవిూభూమికి మిక్కిలి భారముకదా?

వసం—నేను నిన్న దేయనుచున్నాను. నీవూరక నమాలోచనముగా నిందాలు వేయకుము. మాకు యీ కృష్ణుఁడు నిర్దోషియైనట్లు నీకొక ప్రబలసాక్ష్యము చూపించుచున్నాను.

సత్రా—ఏదీ చూపుము.

వసం—యిదిగో వినుము. ఓవృద్ధరాజా!

గీ॥ నిజము కల్లనెఱుంగక ♦ నింద మోపి
వాసుదేవుఁ దూఱుట ♦ దోషమనుచు
నూఁగులాడెడి నీచెవి ♦ పోఁగుజతరమె
రెండు చెంపల వాయించు ♦ నుండెనిన్న॥

సత్రా—ఓసీ! కృష్ణా! జారచోరశిఖామణివైన నిన్ను బ్రాహ్మణుఁడనుసరించిన దీలాటి పిచ్చిమాటలు కాయుటకా?

కృష్ణ—మామా! ఇందు నిజముగా నీవేపిచ్చివాఁడవైతివి. వినుమ,

గీ॥ నీసువకేవరేము చెప్పిన ♦ వినుచుఁ దియె
నిజమును మఱచి దామసించెదు ♦ నీచమతివి
కొండెకాండ్రు పలువురు ♦ గూడి కీలు
బొమ్మవలెన టలాడింత్రు ♦ నమ్మకము న॥

మామా! దుర్మార్గుఁడగు నీ శత్రుప్రమాటలు పాటికెదచ్చి నామాట గిటువం బుద్ధి నీకింత యవిచారముగా మాటాడుచున్నావేమి?

సత్రా—గోపాలా! నేను విచారించియే మాటాడుచున్నాను.

కృష్ణ—మామా! నీవు నామాటలు నమ్మనియుండుచున్నావుగాని నీతమ్ముఁడేగిన యరణ్యమార్గమున నీకృష్ణుఁడేసుమంగాఁజూచిన ఈకేవంతుఁడింమలకుఁ బ్రబలసాక్షియై యున్నాఁడు (కన్నుగీటును) కేవంతుఁడా! నీవుకూడ నీ సత్రాజిత్తునకు నీకొన్ని విషయములు వివరించిచేయుము.

కేవం—సత్రాజిత్ప్రభూ! మీహాదములతోడు మీతమ్ము డెనువెంటనే ఈతఁడరణ్యము నకుఁ బరువెత్తుచుండఁగా నాకన్నులతో జూచితిని. అప్పుడీతనిచేత ధనుర్బాణము లున్నవి.

సత్రా—నందనందనా! యీదుడుకు నీవేమనియెదవు?

కృష్ణ — మామా! శాంతచిత్తుఁడవై విషయమును విమర్శింపక పిరట్లాడించిన నట్లాడుచున్నాఁడవు, చూడుము.

సీ. శతధన్వి నేఁడు నీ ♦ హితుఁడైన మాత్రాన
కడమవారందఱు ♦ గానివారె?
మణిఁ దీసికొన్న నడిగిన ♦ మాత్రి దానికి నీకు
తమ్ము నేఁ జంపుట ♦ తథ్యమయ్యె
నేఁడీ మనుజుఁ డేగు ♦ కాన కేఁగిన మాత్రి
యీరట్టు నా యందె ♦ నేరమయ్యె
ఈదారి దక్కఁగ సిం ♦ కేదారి మఱి నీకు
లభియింపదందుఁ ద ♦ లంతువయ్యె
గీ. నిజము కల్ల నెఱింగకె ♦ నేర్పవలదె?
చుట్టఱికమేని కానంత ♦ చూడవలదె?
చివరకుఁ బ్రమాణమును జేసి ♦ చెప్పుచున్న
నావచనమైన నిసుమంత ♦ నమ్మవలదె.

శత — మామా! యితఁడెంత వైగారముగా మాట్లాడుచున్నాఁడో చూడుము. నీతమ్మునిఁ జంపునప్పుడెవరైన నున్నచో నంతపని చేయుదురా? చుట్టరికమైనఁ జూడవలదాయెనట.

సత్రా — శతధన్వా! వీని కపటపువనములు నే నెఱుంగనివి కావు. (కోపముతో కృష్ణునిఁ జూచి) దురాత్మా! కప్పదీయుటకు పాముపైన నీవు నాకు బంధుఁడవు కావు.

శా. బంధుద్రోహివి నీవు, కాని మొదటు ♦ రావ్యాపార సంధానధౌ
రంధర్యంబున నాసహోదరు నడిం ♦ మ్రింగించి నైకొందువా?
బంధంబుల్ విడనాడి, బంధురతపో ♦ భాగ్యుండవై పద్మినీ
బంధుర్ లోఁగొని నేగఁదెంచినమణిన్ ♦ ప్రఖ్యాత తేజోధృతిన్.

వైరిగా నీప్రమాణవచనములు మేము నమ్మవలయుననా? అప్రమాణములయిన దారికేయిన నిన్నెవ్వరు విశ్వసింతురు. ఉగ్గుఁబాలనుండియు దొంగవైయు ములతోఁ బెరిగిన నీవంటుల గొంగనాన్హంపవు చెప్పుడు.

కృ — ఛీ మూర్ఖా! యేమి యెఱుఁగక నిష్ఠురముగా పలుకుచున్నావు.

ఉ. మాటికిమాటికిన్ దురభి ♦ మానముతో శతధన్వమాటలన్
బాటికిఁ దెచ్చినావయి న ♦ పంబిసి కూడెను, పెద్దవానితో

నేటికిఁ జిట్టనిమ్మనుచు • నేఁ గొనఁ గామకొలంది బల్ సివా
ట్లిమ్మటుచుఁ బైకివచ్చెదుగా కి • మింపవసుమ్మిఁక నిన్ను దుర్మతీ!

వసం—కృష్ణా! ఊరకొన్నకొలఁది నీవడిమిడుగింకను బైకివచ్చుచున్నాఁడవు, నీవుకొంచెము దూరముగానుండుము. వచ్చినవానిం గొట్టుటకు యమదండముఁబంటి నా యీదండముతో నీకిని వచ్చిన బురదకొయ్యం గొట్టినట్లు కొట్టెదను. ఏమి సత్రాజిత్తూ!

మ. మొనగానింబలె గొంతుసించుకొనెదీ • మూర్ఖంబు మాచేతగా
దనియా, హుమ్మని పైఁ వచ్చెదవు మా • కాపాటి ధైర్యంబు లే
దనియా, కన్గవ కెంపుజేసి మెడగో • యుగ్మ న తిప్పె కెత్తినం
తని చేతులెత్తి గియున్న వారమె దురా • త్మా! యేటికీ బింకముల్.

మ. సరసంజేరుచు మావిరోధి యెవఁడో • చాడీలు బోధించినన్
దురహంకారముచే నొడల్మఱచి గం • తుల్ వేయుదే మాపయిన్
అరయంగాఁ బనిలేదె కల్లయునిజం • బాపాటి శాంతంబు లే
క, రసాభాసముగా మొఱంగి పయిగాఁ • గాట్లాటకున్ వత్తువా?

కృ—వసంతకా! నీవూరకుండుము. ఓ వృద్ధరాజా! నేను నిన్ను నాశమ్యమర్థించి నందులకుఁ గదా నాపై నీకింతయనుమానము. కావలయునన్న నిట్టిమణులు వేనవేలు నేను గణింపలేనా!

మ. చటులప్రౌఢి వియన్మణిన్ దులిచి నీ • సాన్నిధ్యమందుంపనా
నటదీశోత్కట కాలకంఠ వన • నాగేంద్రభోగచ్ఛటా
తటకూటస్ఫుటరత్నసంచయములం • దర్శించి తెప్పింపనా?
పటుగర్వోద్భటవిద్విషద్భటభిదా • ప్రకాశింతిచక్రంబునన్.

సత—ఈ డాంబికవచనంబులకేమి లే.

కృ—సత్రాజిత్తూ! యీశతధన్వ నీకుఁ బ్రాణమిత్రునివలె నటించుచున్నాఁడు. మీకన్నియపులిమీఁదె నీమణి హరించెనేమో చూడుము,

గీ. మచ్చికయొనర్చి మెచ్చుగ • మాటలాడి
దుర్జనులు మోసగింతురు • తుదకు నోరుల
బోనుల నమ్మందిడి • బోయవాఁడు
మాయఁజేసి మెకంబులన్ • బట్టురీతి.

వసం.—ఓయీ! అమాయికుఁడా! ఈమాటకూడ నాలోచనీయమే సందిగ్ధకార్యమునకెఁగ న్నతలంత్రిప్పుటకే వీఁడు నీయింటఁజేరినాఁడు వీనినిఁ దొందరగా బోయాలో జేయ నుపాయమాలోచింపుము.

కేవం.—ఓయి దుష్ట బ్రాహ్మణుఁడా! ఈలాటి యుక్తులతో నీవు చిరజీవివై కాకివలె బ్రదుకుచున్నావు.

శత.—మామా! వినుచున్నావుగదా వీనియన్యాయపుఁబలుకులు

క. తన పైవచ్చిన యీనిం
దనునాపైఁద్రోసి తాను ♦ తప్పుకొనంబ
ల్కినపలుకులివిగ నమ్మకు
చెఁటిని దలదడిపి బాన ♦ చేసినయేనిన్.

సత్రా.—ఈవృత్తాంతమంతయు నాకు నత్యాశ్చర్యముగానున్నది. ఈవివరిమాటలని న మ్ముదును. కృష్ణా! శతధన్వా! మీకిరువురకు నేనొకమాటఁజెప్పెదవినుఁడు. నాకు సత్యయనునొక్క కన్యారత్నంబుకలదుకదా. ఇంతయేటికి!

శా. ప్రాణంబుల్ దీయఁబడ్డ నను ♦ ప్రాణంబునివ్వఁడు తే
నేరండమ్మణి యుందనూ మెచట నే ♦ నిట్టి జిక్కఁగావచ్చునేఁ
డో రేపో శతధన్వుఁడో మఱియు నీ ♦ వో లేక యింకెవ్వఁడో
చోరుండేకినాఁకు దానినెవఁడీ ♦ చ్చున్ వాఁడె నాయల్లుఁడౌ.

శత.—ఓరీ! కేనంతా! కార్యము మించివచ్చినదే శ్యమంతకమణి యెక్కడ సాధింతుము. సాధింపకున్న సత్యనాకెట్లుదక్కఁగలదు,

కేవం.—(రహస్యముగా) సాధించినను లేకున్నను బరువువకైన మాటయని మాత్రము.

శత.—మామా! అటైన నీవామాటమీఁద నిలిచియుండుము.

వసం.—ఓయీ! నిర్భాగ్యుఁడా! ఇప్పటికైన వీఁడు దొంగయాట నీకరూఢమయ్యెనా? ఆమణి వీఁడేహరించినాఁడు. నీవిప్పుడు కూఁతునిచ్చెదనను నాసలోఁ దచ్చి యి చ్చెదనని చెప్పుచున్నాఁడు.

సత్రా.—నాకెవ్వరెట్లిచ్చినజేమి? మణి మఱల నాకులభించుటయే నాకుంగావలసినది, ఆలాగు మణి యిచ్చినవానికి నాకుమారినిచ్చుట తథ్యము.

వసం — సత్రాజిత్తూ! కన్యావిక్రేతవై యిదివఱకే మాత్రము ధనము సంపాదించినావు పిల్లనిచ్చెదనని యాసపెట్టి నగలకై దనయుఁ జేరలకిచ్చెదననియు నీశతధన్వ కొడ్డనుండి యెంతసొమ్ము లాగినావేమి?

సత్రా — మహాబ్రాహ్మణుఁడవైన నీవు నన్నాక్షేపింపవలసినదే.

కృ — మిత్రమా! శతధన్వుఁడు మణి హరించెనేయుండు నా యేమి. నిజముగా వీఁడే మణిహర్తయైనచో నా కోరికలన్నియును వ్యర్థములుకదా.

వసం — విచారించకుము రమ్ము.

కృ — సత్రాజిత్తూ! నేను నమ్మణికై ప్రయత్నించెదను. నీవనిన మాట మాత్రము తప్పిపోకుము.

సత్రా — ఇటు సూర్యుఁడటు పొడయిందు కాట్లు?

కృ — అలాగైన మాకు సెలవిమ్ము. వసంతకా! రమ్ము. (నిష్క్రమింతురు)

సత్రా — నేను బోయివత్తును. (నిష్క్రమించును)

శత — అయ్యో! నాయదృష్టరేఖ యిట్లుండెనే నీకృష్ణుఁ డెక్కడనుండి దాఁపరించెనో! అయి నను కృష్ణుఁడు చేసినదేమున్నది; అక్కటా! ఎంతలో నెంత వైపరీత్యము జరిగినది.

మ. అకటా! పీటలమీఁద పెండ్లి వ్యథసే • యన్ నాఁడు నాపాడు వేఁ
టకు నేలాచనెనో శ్యమంతకముతో • దక్ మా ప్రసేనుండదే
టికి జోరుండు మణిన్ హరించి చనవా • టిన్ వానిశాసించెదం
తకుఁ బ్రాబ్ధము నాకు రమణీకిన్ • దప్పించె బంటేఁబుగన్.

అయ్యో! కేవంతా! ఇంకను నాకీదురాశ యెందులకు అచక్కఁదనాలమక్కఁనాఁటి నిర్భాగ్యవనదక్కునా? కాఁగలవివాహము నకిన్ని విఘ్నములేల దాఁపరముగ? మణిగణించి తెచ్చి సత్రాజిత్తున కిచ్చినఁగదా యామచ్చకంటి నాకుభార్యయగుట మాయావియగు గోపాలునితోఁ బ్రతిఘటించి నేను మణిసాధించెదననుట కల లోని వృత్తాంతంబు. ఏమిసేయుదును (ఆలోచించి) కేవంతుఁడా! ఈవిషయమై మనచిరమిత్రుఁడగు శంబరాసురుండేమైన సహాయము చేయుఁజేమా? వాఁడు కంసమిత్రుండగుటఁజేసి కంసధ్వంసియగు కృష్ణునితో నెల్లప్పుడు బలవద్విరోధంబు వాటింపుచుండును. మథురాపురంబునకేగి వానిం బిలిచికొని వత్తువా!

కేవం — స్వామి యాజ్ఞ యైనట్లు.

శర— శీఘ్రంబుగఁ బొమ్ము.

కేశవ— (నిష్క్రమించును)

శర— కేశవుఁడే యనంతరము వాఁడు వచ్చునా పురంబునకు నో లేదో!

కేశ— (ప్రవేశించి)

శర— ఏమి కేశవుఁడా! అప్పుడే వచ్చితివి?

కేశవ— శంబరాసురుఁడిప్పటికే వచ్చెను.

శర— ఏఁడీ ఏఁడీ?

శంబ— (ప్రవేశించి)

శర— మిత్రమా! అందఱు క్షేమమా?

శంబ— అయ్యో! రామకృష్ణులిరువురు సజీవులై యుండఁగా మాకు క్షేమమెక్కడిది! మఱియు,

శా. శూరోత్తంసుని కంసుఁ బెన్ జెలులతోఁ ♦ జట్టాలతోఁ సేనతోఁ
బోరన్ జంపిన రామకృష్ణుల శిరం ♦ బుల్ నేలపైఁ ద్రాల్చి పీ
నారంభంబునఁ బద్ధకవ్వ దునిమి ♦ రక్తప్రవాహ కల్లోలినీ
ధారాస్నాతుఁడఁ గాక నా హృదయసం ♦ తాపంబు చల్లారునే.

శర— (సహాస్యముగా) కేశవుఁడా! వీనికి రామకృష్ణులపై వైరము విస్తారముగా నున్నది యిది మనకార్యంబునకు మిక్కిలి యనుకూలముఁ గదా. అదిగాక తలంచిన మా తల్లి యాశీర్వాదమహిమయు మన ప్రయత్నంబునకు శుభసూచకంబని యే తలఁతును. ఏమందువు?

కేశవ— అవును. కాఁగల కార్యంబున కెల్లఁ బ్రారంభమున శుభశకునములు పొడఁగట్టుచుండుట సహజము. వీనివలన మనపని పూర్ణముగాఁ దీఱఁ బోదు.

శర— మిత్రమా! శంబరా! సమయమునకేతెంచితివి నీకు రామకృష్ణుల కేనాఁటి కేని కీడొనర్పఁ బోవు దినము నేఁటికో యనఁ జేరియున్నది. నాయాలోచనముగా నీకు సమయము దొరకినది.

శంబ— అదియేమి? చెప్పు చెప్పు.

శర— నేను వలచిన సత్యభామను దానిఁగూర్చి వచ్చిన నా వివాహమునకు భంగము చేయుటకుఁ గృష్ణుఁ డిప్పుడు ప్రయత్నించుచున్నాఁడు.

శంబ— పిల్లనిచ్చువాఁడు సత్రాజిత్తు నీపక్షమై యుండఁగాఁ గృష్ణుఁ డెట్లు నీ వివాహమును భంగముగావింపఁగలఁడు.

శర— అవ్వృద్ధరాజున కొకమాటయా యొకపలుకా! తాను ప్రసేనుని కారణమునఁ గోల్పో

యినమణి నెవ్వఁడు తనకు సంపాదించియిచ్చునో వానికిఁగన్యనిచ్చెదనని యిప్పుడు చెప్పుచున్నాఁడు.

శంబ — నీకుఁగన్యనిచ్చుటకు నొప్పుకొని యిదివఱకే వివాహప్రయత్నములు సయితము చేసినాఁడుకదా.

శత — అయ్యో! అంతయు సిద్ధమైనవివాహమునకే యిన్నియగచాట్లు! ఏమిచెప్పుదును.

మ. సరసాలాపములాడుచుఁ బడతులో, సత్యావతీ! పెండ్లికే
పరువెంచుఁ శతధన్వ నీమగని పే, రాసక్తిఁ బల్లింపుమా
పొరపాటొందెదు పెండ్లిలోనన ముదం, బుంగోపముఁ లజ్జయుఁ
బెరయన్ మోమరవాంచుచుండుఁ గటకా సీరత్న మొయ్యారమై.

శంబ — మిత్రమా! చింతిపకుము సత్రాజిత్రాజు తేజోవిరాజియగు నీకంబరానురుఁడు నీకై తనప్రాణంబులనైన నర్పింప సిద్ధముగానుండఁగాఁ గృష్ణుఁడెట్లు నతిసాధించితెచ్చుసత్యం బెండ్లియాడఁగలఁడు. అదిగాక యాశ్యమంతకమే పొందఁజేసి నీకేమి విరుము.

మాలినీవృత్తము. ప్రకటితఘనమాయా, ప్రౌఢవిద్యాసవద్య
ప్రకృతివిధునవాత్తా, రాతినానాకు గృష్ణుం
డొకగణనమొకేళీ, యుక్తినామాంకంబే
లికిఁ గొసి చనుదెంతున్, తీవినా ప్రాపుబోనేన్.

శత — మిత్రమా! నీవచనములు నాకిప్పుడు సుధారసధారలుగానున్నవి. ప్రాణమిత్రుఁడవఁగా నీయట్టివాఁడేకదా చూడు,

ఉ. బాగుగనున్న చోఁ బగనా, బంధువులందఱుభూమిలోనవా
బాగుమటొక్కలాగయిన, బంధువుఁడొక్కఁడు గానరాఁడు బా
గోగులనొక్క రీతి నెనఁ, దోర్చి సుహృజ్జన వృత్తికుందువాఁ
డేగద ప్రాణమిత్రుఁడు స, బంధుఁడు మానవాళికిన్.

ఇఁక నాకార్య మనివార్యముగా నెఱవేఱునని యే నెదలంచెదను.

శంబ — నెఱవేఱినదే యనుకొనుము. ఇంకను దానికై చేయవలయు కార్యాలోచన మొనర్పఁ గిందురమ్మా. (నిష్క్రమింతురు)

ఇది ప్రథమాంకము.

సంపూర్ణము.

సాత్రాజితీయము

ద్వితీయాంకము.

రంగము—ద్వారకాపుర బాహ్యోద్యానవనము.

[ప్రవేశము శతధన్వుని సేవకుఁడు కేవంతుఁడు]

(కన్నులు నులుముకొనుచు నొసలుఁ బిఱుచుచు ఆవులించుచు) రామరామా! పొత్తుగా నిద్దురయన్న మాట లేక యవయవములన్నియు బిఱుగఁగొట్టినట్లున్నవి కనుఱెప్పల కుఁగొండంత బరువుగట్టినట్లుండి తెమలిరాక మూయఁబడుచున్నవి. రెండురాత్రులు బయ త్నయచేసి ఱెప్పలు పైకెత్తినా కనఁబడువస్తువులన్నియు నేమో బూదుగాఁ గన బడుచున్నవి. ఒకపగలా ఒక రాత్రియా మూఁడుపగళ్లు మూఁడు రాత్రులు నిద్దురయన్న మాట లేక కన్నుఱెప్పలుగలవలె నూరంతయు నీను మాస్వామియగు శతధన్వుఁడు నా తనిచెలికాఁడు శంబరాసురుఁడును మణికై వెదకివెదకి అలసిసొలసి విసిగి వేసారితిమి. ముక్కుడి నానిసులందిరు వారక్కసినుండకొండుకుడ లేమి. వాఁడెన్ని రాత్రులైనను ని ద్రగాయఁగలఁడు. నేనొక్కఁడను భోజనకాలమున కాలస్యమైన నోర్తునుగాని నిద్దుర కట్టోర్వను. ఇప్పుడీయుద్యానవనమునకువచ్చు కళావతితోఁ గొన్ని రహస్యములు చెప్పి రమ్మని స్వామియైన శతధన్వుఁడు నన్నంపెను. కళావతి యిచ్చటనున్నదేమో పిలిచెదను (అని) ఓకళావతీ! కళావతీ! (ఎవ్వరు పలుకకుండుటం జూచి) ఎవరున్నారిచ్చట వల్ల కాటివారు అరచి యరచి నాగొంతు పగిలిపోవలసినదే కాని ఇచ్చట పలుకువారెవ్వరు లేరు అబ్బా నిసకూఁతురు నిక్కుచు నీల్గుచు సొక్కుచు సోలుచు చెప్పటికిచ్చటికి వచ్చునో! అందాక నీ చెట్టు క్రిందనున్న నీడఁబట్టుండి హాయిగా నిద్రాసౌఖ్యమనుభవించెదను.

(పరుండి గుఱుపెట్టి నిద్రపోవుచున్నాఁడు)

(ప్రవేశము విదూషకుఁడు వసంతకుఁడు)

మాకృష్ణుండేల నాసాత్రాజితిం దూరెనో కాని యూరనివిరహానంత్రము ఈము సలివానిచాపునకు వచ్చినది. అసత్యభామ ఈకదళికారామమునకు వచ్చియున్నదేమో

నాచెలియమ్మని వసన్నకుఁడు పంపఁగా నిచ్చటికి వచ్చితిని. (అని వచ్చుచు) ఈ కెలంకుల నెక్కడను తెలుపలఁతుకే కిడియే లేకున్నది. (అని కలయఁజూచి) ఓహో! వీఁడెవఁడు. కృతయుగము నాఁటికుంభకర్ణుఁడు వంటిల నీద్వాపరమునఁ బుట్టెత్తి యున్నాఁడు. ఓసీ! వీనిగుఱ్ఱు క్షీరసాగరమథనధ్వనిని వడకించుచున్నది. వాఁడ వంటివీఁడ నోరుదెఱచికొని ఈఁగలుదూఱుచున్నను దోయక గుఱ్ఱుమని నిద్దుర బోవుచున్నాఁడు వీఁడు రేవంతునివలెనున్నాఁడు. (అని సమీపించును)

రేవం—కళావతీ! యింతసేపటికి వచ్చితివే? (అని కలవరించును)

వసం—వీఁడేమో కలవరించుచున్నట్లున్నాఁడు. వీ చేత నింకను చేయించెదను. రేవంతుఁడా! యిప్పుడే వచ్చితిని.

రేవం—కళావతీ! శతధన్వుఁడు కృష్ణరూపమునవచ్చుచున్నాఁడు. సత్యభామ నుద్యానవనమునకుఁ దీసుకొనిరమ్మ

వసం—ఎప్పుడు?

రేవం—సంధ్యవేళను పిమ్మట శంబరుఁడు సత్యభామరూపముతో వచ్చును.

వసం—అలాగా? (తనలో) మాయారూపులైన శతధన్వుఁడు పారిజాతహరణ సేసికొనిపోవుటకుఁ బన్నిన పన్నాగము తెలిసెను. ఈవృత్తాంతము మాగోపాలున కెఱింగించియుం దానిని నిక్కడికిఁ దీసికొనివచ్చెదను. (అని నిష్క్రమించును)

[పిమ్మట కళావతి ప్రవేశించుచున్నది]

కళా—కృష్ణునిపైననే కాఁబోలు పెల్లడి మిక్కుటముయిన మదనతాపముచే వస్వస్థతగా నున్న భర్తృదారికకై మృణాళములను శీతయరటాకులను గొనిపోవఁజేని యుద్యానవనమునకువచ్చితిని. ఎంతచెప్పినను మాశతధన్వునిమాటను సత్యభామ వినిపించునట్లు లేదు. (ముందు నడచిచూచి) ఏటికో రేవంతుఁడిక్కడఁబుండుకొని నిద్రించుచున్నాఁడు. రేవంతుఁడా! లేలెమ్మ (అని చేతితోఁ దట్టును)

రేవం—గుఱ్ఱుపెట్టుచు పొర్లుచున్నాఁడు.

కళా—చదివినవాఁడా! బావురుపిల్లులు పోట్లాడుచున్నట్లున్న నీగుఱ్ఱు వినిన నాకుభయమగుచున్నయది. ఈపాటికి నీవునిద్రలెమ్మ.

(అని కొట్టుచున్నది)

రేవం—(అదిరిపడి లేచి వికారముగాఁజూచుచున్నాఁడు)

కళా—ఓరి కుంభకర్ణుఁడా! నీయమ్మ పుఁజూపు మూసివేసి యీపాటికినీవు మేలుకొమ్మ

కేవం—ఎవరిది. (స కించి) కళావతీ! నీవఁటే నీకడుఁ బ్రియమగు సత్యభామను నేను చెప్పి నట్లు ద్యానవనమునకుఁ దీసికొనివచ్చితివా?

కళా—ఎవరు చెప్పినట్లు?

కేవం—నేను నీతోఁ జెప్పలేదఁటే

కళా—ఎప్పుడు?

కేవం—ఇంతకుముందే!

కళా—నేనెఱుఁగనే

కేవం—(తనలో) నేను నిద్దురయందున్నప్పుడు చెప్పితినో కైన వసుంధర్శకు గావాగితినా యేమి! యేమో కానిమ్ము (ప్రకాశముగా) కళావతీ! స్వామిద్రోహియైన శతధన్వుఁడుగారు నీకుఁ గొన్ని రహస్యములు చెప్పుమని నన్నంపెను ఇటు వినుము.

(అని తలపట్టుకొనుచున్నాఁడు)

కళా—అక్కడనుండి చెప్పుమా. ఇక్కడ నెవరున్నారు?

కేవం—ఓసి పిచ్చిదానా! గోడలకు సహితము చెవులుండునే.

(అని చెవిలో రహస్యమభినయించును)

కళా—మంచి యుపాయమాలోచించితివి.

కేవం—నీ మెట్టాలోచించినను నీసహాయము లేనిది శతధన్వునకు సత్యభామ దక్కఁ జేరదు.

కళా—నా చేతనైనన్ని పాటుపడెదను. నా బహుమతిమాట మఱచిపోవలదని మీ శతధన్వునితోఁ జెప్పుము. ఆసత్యభామ కృష్ణునకుం గాకుండ జేయుట కనేక మాయోపాయములు పన్నుచున్నాను. రుక్మిణి చెలికత్తెయగు మదనికతో "ఏమే కృష్ణుఁడు సత్యను పెండ్లియాడుటకుఁ బ్రయత్నించుచున్నాఁడఁట. ఈవృత్తాంతము మీదేవితోఁ జెప్పుము. నీకును మంచికానుక దొరకును" అని చెప్పితిని. రుక్మిణియెట్లును కృష్ణుని ప్రయత్నము సాగనీయదు

కేవం—మంచిపని చేసితివి. నీవు నీశక్తియంతయు శతధన్వునకై ధారపోసి పనిచేయుము నీకష్టముంచుకొనువాఁడను కాను.

కళా—చూచెదఁగదా నేనతొందరగా మృణాళములు నీకరంబుకొని పోవలయును లేకున్న మాకరము నవ్వునాడిన పెంకము మాయ్చుకొనుచుండు సత్యభామకు మఱింతకోపము వచ్చును. దాస్యమునకై యొకరికి శరీరమమ్ముకొనినప్పుడు స్వ

తంత్రితరెుక్క-డిది? కూరుచున్న లోకతప్పు నిలుచుండిన లోకతప్పు నీవుపొమ్ము నేను సంజవేళ శీఘ్రముగా వనమునకు సాత్రాజితిసెట్టులయినఁ దీనికొనివచ్చె దను. శతధన్వుని యథావిధిగా గమ్మనుము.

(ఇరువురు నిష్క్రమింతురు)

[ఇది ప్రవేశకము]

[పిమ్మట వసంతకద్వితీయుఁడై కృష్ణుఁడు ప్రవేశించుచున్నాఁడు]

వసంతకా! వనమాలేవంతుని కలవరింపుఁబలుకులయందు విశ్వాసముంచి యీకదళికారామమునకు వచ్చితిమి. నీవుచెప్పినవృత్తాంత మెంతవఱకునిజమో యూహింప రాకున్నది.

వసం—ఊహించుటకేమున్నది. శతధన్వుఁడును వాలేవంతుఁడును నిరంతరమీ దురాలోచనములఁజేయుచుండినఁగాని నిద్రయందుఁగూడ నవి తలఁపునకువచ్చికలవరింపుల మూలకముగా వెలిఁబడవు. మితిమీరఁ దినకుండఁ గడుపునొప్పిపుట్టదుగదా!

కృష్ణ—సరియేకాని వానికలవరింపువలన నీవేమని యూహించితివి?

వసం—నీయందు సత్యకను రాగముకలదని స్పష్టముగాఁ దెలిసినది.

కృష్ణ—ఎట్లు తెలిసినది?

వసం—నీయందామెకు వలపుండుటంజేసియే నీరూపముధరించి తాను సత్యకడకుఁబోవుద నని శతధన్వుఁడు చెప్పినట్లు లేవంతుఁడు కలవరించెను.

కృష్ణ—మిత్రమా! ఈవిషయమయి నీకున్నంత విశ్వాసము నాకులేకున్నది ఏమన,

చ॥ పరిచయమేమి చూపుడన, ♦ పావనసత్కులధన్యకన్య యీ
వరకె మనిర్గుణించి యప ♦ వాదము మోసితినా పెఁగ్రిచే
నిరవనియేమిసేయునది ♦ యేమగునో భవదీయవాక్యముల్
పొరిపోలిసూపుచున్నయవి ♦ పో మది నుయ్యేలలీలనాసలా॥

వసం—పరిచయము నీవకలిగించుకొనవలయునుగాని యూరకయెట్లుకలుగును? అడుగనిది అమ్మయైనను బెట్టదు. పోనీ నీవామెను చూచితివికదా- యిప్పుడామెను గుఱుతైనఁబట్టఁగలవా? అదిచెప్పు?

కృష్ణ—అయ్యో మిత్రమా! అట్లందువేమి?

చ॥ తలఁపునగట్టిగానిలిపి ♦ ధారణఁజేసి లతాంగి రూపముల్
దలఁచుకొలందినా చెలి య ♦ థాస్థితి నచ్చునఁబోసినట్లుగా

మెలఁగెడు నానామతంబుల • నేను గురువొప్పదు మున్ యథార్థవృం
బులకలో నిర్ణయింపుమని • మద్దియుఁ జేవుఁ జూపుఁ దాపులో॥

వసం—ఇదియరణ్యమున మన్మథపీడావశమైనప్పుడు పుట్టుచుండు వికారములు

కృ—అహా! భగవానుఁడా! కామదేవా! నీవొక్కఁడవే జగదేకవీరుండవు చూడు.

మ॥ కినుకన్ దిన్నని వారుండు ఫాలనయనా • గ్నిన్ గాల్ప భస్మంబుగ
న్విన యేరిన్ బెనుబూదివై జగములన్ • వేఁటాడు పూఁదూపులన్
గొని వజ్రాయుధధారినే గెలిచి యం • బల్గట్టియాశింపని
వ్వని నీవేమిరొ యొనర్పవంగజ! భవ • ద్వ్యాపారముల్ చిత్రముల్॥

వసం—మిత్రమా! యీ కదళికారామము చూడుము.

కృ—ఈ యారామమా! స్త్రీమణి లావణ్యమే నాకు స్మరణకుఁ దెమ్చుచున్నది చూడు,

మ॥ అళులు, సరోజము, ల్కనక • కుంభులు, కల్వలు పువ్వుగుచ్ఛముల్
నలినమృణాళములు గాల • వంటులు, నిమ్మది కోలతాంగి సొం
పులఁ దలఁపించినాకవల • పుందమిఁ బెంచు చునున్న వింక నే
నలకలవాణితో సరస • మాడి కృతార్థుఁడ నౌట యెన్నఁడో॥

వసం—మిత్రమా! నీవు విస్తరిలో వడ్డించుచుండఁగనే తొందరపడుచున్నావు.

కృ—ఇది లోకసామాన్యమే చూడుము.

గీ॥ వేశ్యఁగార్యంబు దొరకొను • వేళకన్న
నాన హేమ్చ్యఫలోన్ముఖం • బగుచు నుండ
నధికమగుమిక్కిగానున్న • యదనుకన్న
పెద్దదై చెట్టు ఫలమిచ్చు • వేళనాన॥

వసం—ఇంతకు నీ వలపువృక్షము ఫలోన్ముఖమైనదని ధైర్యము కలిగినదా!

కృ—సత్యాగమన వసంతసమయము నంగాని చిగిర్పనేరదు.

వసం—ఆమె నీపాటికి కదళికారామమునకుఁ గళాపతితోఁ గాని వచ్చియే యుండును.

కృ—వచ్చిన దేమో చూచెదము ముందు నీవు నడువుము.

వసం—నాకు శుభశకునములాయెను. రావలసిన కోవకులచాపక్కడనే రాఁబట్టు కొందును

కృ—దోవతులచాపు కాదోయీ కంకణము లేవవిప్పవు.

వసం—వేనికిఁ గంకణములు!

కృ—నీరెండుచేతులకు

వసం—కాదు రెండుకన్నులకును

కృ—అదియేమి!

వసం—నీవును నీస్త్రీ త్తకన్నియకును మధ్యరాయబారములుం చేసినందులకు రుక్మిణీదేవి నాయెన్నపాను విఱుగఁగొట్టుటచేత నారెండుకన్నులకును గావలసినన్ని కంకణములు అప్పఁగా కన్నీళ్లు.

కృ—వసంతకా! భయంపడకు.

వసం—నీవుకూడ నాకిత్తులోఁ గొంతపందుకొఁదువు గనుక నాకింకను భయము లేదు.

కృ—సరికాని వసంతకా! యింకను నాచెచ్చెలి యిప్పటికి వచ్చినట్లగపడదు.

వసం—రాలేదని నీకెట్లు తెలిసినది?

కృ—మిత్రమా! ఎట్లు తెలిసినదా! చూడుమిప్పట,

ఉ॥ తరునంతానము నూత్నదోహదనితాం ♦ తశ్రీలఁ జింపారలే
దరయఁ దెమ్మెరలఁ గురంగమదగం ♦ ధామోదమే లేదు నా
సరసాలాప వయస్యలఁ గలిసి ము ♦ చ్చట్లాడినట్లీవనాం
తరమందుఁ బ్రవహింపలేదు రసుధా ♦ ధారాసరిజ్ఝాలముల్॥

వసం—అలాగైనఁ గొంచెము ముందునకుపుము

కృష్ణ—(నడచుచు) మిత్రమా! ఇక్కడనిలుము నాచెలియచే దోహదక్రియలంగాంచి యర్థిల్లు నీవనస్పతులేమయిన నాయమరాక దెలుపుంగనేమో యడిగి చూచెద,

చ॥ మెలఁగఁ గాంచితివే యశోకవ! యిదే ♦ మేపల్కువా కల్కిపై
నలుకా తన్నఁగఁ దంచుచున్న? సురపొన్నా! నిన్ను నగ్గన్నెన
పువ్వులపాల్సేయుచుండు నల్కవివలే ♦ వోమూట! నీవేనియుఁ
దెలియంబల్కు రసాలమా! చెలిమురిఁ ♦ గేలంటిలాలించెడిన్॥

(కొంచెమాలోచించి) మిత్రమా! నావల్లవపాణికమ్మావి తనచిగురాకువన్నె యనవ నాసియయిన్నదను నీరసము చేఁగాబోలు నీరసాలమును నాకుదతియె వలగోపరక్తి ముత్తవహించి యూరకున్నది చూడు

వసం—మాటలో లేదు నావిమూగసైగలు నీకుఁదెలియ లేదు కాని పిల్లగాలిచే మెల్లఁగాఁ గదలుచున్న తనచిగురాకు చేతులతో నీచెలియ యీపంకగా వచ్చుచున్నదని

నీకుఁ జెప్పుచునే యున్నది చూడుము మాప్రక్కనుండి మబ్బులవలెగూడ నొక వచ్చుచున్నది.

కృ—(చెవియొగ్గి) నిజమే సుమీ!

గీ. దట్టమగు తీవె పొదరిండ్లు ♦ దాఁటి యిటకు
వచ్చుచున్నది చూడు నా ♦ ప్రాణపదము
నిబిడమగు మేఘపంక్తుల ♦ నిర్గమించి
చోక నేతెంచు జాబిల్లి ♦ రేక వోలె.

వసం—ఏదీ ఏదీ ఎక్కడెక్కడ. (అని చిందులు త్రొక్కుచున్నాఁడు)

కృ—మూర్ఖుఁడా! నీచప్పుడల్లరి చేయకుము. నిన్నొక్క పెద్దమర్కటమనుకొని స్త్రీజనము బెదరిపోవును.

వసం—పెద్దమర్కటము జేరియున్నయెడల నే గొప్పవాఁడనే యగుదును. ఆజాతియేకదా సముద్రమునకు సేతువుగట్టినది.

[పిమ్మట యథోక్తముగా సాత్రాజితీ, కళావతీ మంజువాణులతోఁ బ్రవేశించుచున్నది.]

మంజు—భర్తృదారికా! ఇటు యిటు.

కళా—సెచ్చెలీ! రమ్మా. ఈకదలిగ్రామము చిగురాకుచేతులతో నిన్ను రా రమ్మని పిలుచుచుఁ జిలుకపలుకులచేఁ గుశలప్రశ్నలనుగుచున్నది.

సాత్రా—కళావతీ! నేనును నా సెచ్చెలులైన యిచ్చటి స్నితీవియుల నెట్టెట్టులాదరింపవలయునో యట్టులే యాదరించెదను. ఆపై పురమునకుఁ బోవుదము రమ్మా.

కృ—వయస్యా! ఈమెసౌందర్యం బసదృశము గదా చూడుము,

చ. పొలఁతుక నెన్నవాళ్ళ తల ♦ పోసి సృజించెనో యువ్విరించి, యా
కళుకుఁగనుల్కపోలముల ♦ కాంతియుఁ బల్చనినూవిలీసి, వ
ర్తులకుచపాళిసంపదయు ♦ దోర్యుగలీల పిఱుందుచందమం
మలచినరీతి దాపినక్రి ♦ మమ్మునఁదీర్చినయట్లు రాజిలెన్.

మిత్రమా! ఈకన్యారత్నమును జూచుటకు నాకు నేత్రద్వయము చాలకున్నదికదా!

వసం—ఎట్టులో యింద్రుఁడు వేయికన్నులను సంపాదించినాఁడు నీవట్లు చేయలేకపోయితివి.

కృ—వసంతకా! నీవిప్పుడు హాస్యములు చాలింపుము. తదేకనిష్ఠాగరిష్ఠుఁడనై నాయన్నుమిన్నం గన్నులారఁ గాంచెదను.

శా. ఆమూలాగ్రముగం బుష్కరించెడి వయ ◆ స్యా! మేను, పూఁబోఁడినె
మ్మోముందామరపై, విశాలనయనం ◆ భృంగద్వయంబోయిపై
సామోద స్తనమంజరీయుగళిపై ◆ ...ంతమూర్తిపై లీ
లామోదంబున మన్మథాత్మనుపం ◆ బానక్రీఁ గ్రీడింపఁగన్.

వసం—వయస్యా! నీవు కనుమూతమూరకుండుము ఈచెలుల సంభాషణము విందము.

కృ—అట్లాగైన వారికి కనపడకుండ నీపూపొదరింటిమాటునఁ బొంచియుండము రమ్ము.

(అట్లు చేయుచున్నారు)

కళా—(స్వగతము) కలభాషిణియను కేవంతునితోఁ జెప్పిపంపిన పిలుపుపత్రికారమాతని కోర్కె దీర్చుట కేదోయుక్తిమాయోపాయము బన్ని భర్తృదారికను నిక్కడకుఁ దీసికొని వచ్చితి కలభాషిణియును కృష్ణరూపంబుధరించి యీపాటికిక్కడకు వచ్చియుండును. అతఁడేలాగో యీసాత్రాజితిని చేఁదిత్రిగానిపోఁవ మానఁడు. కృష్ణుఁడే యనుఁ డేమిటి యాఁగలఁడని తుఁచ్ఛిపకుమున్న భర్తృదారిక పొంగంతయు చేటితోఁ జల్లారును.

మంజు—ఏమే కళావతీ! ఇప్పుడెందుకే పడిపోయినట్లు వచ్చెను భర్తృదారికను నీసందవేల నిక్కడకుఁ దీసికొనివచ్చితివి?

కళా—మంజువాణీ! ఇంతలోనే యలసిపోయితివఁటే. చేతులార మనము నాటికొనిన పూలతీఁగలకు నీరుకోసి తగిన తరువులకు నల్లుపెట్టకపోయినయెడల వానికిఁ జక్కఁదన మెట్లువచ్చునే?

సాత్రా—ఔనే కళావతీ! నీవు చక్కఁగాఁ బలికితివే.

కృ—వసంతకా! ఈకళావతి పలుకు పొగడఁదగియున్నది చూడు,

గీ. ఒకరికొకరీడుజోడుగ ◆ నుండకున్న
నాయికానాయకులకేమి ◆ హాయిగలదు
లతలకుందగు జెట్లు చె ◆ ట్లకునుదగిన
లతలుగూడనిచోటఁ ◆ జెల్వంబుగలదె.

కళా—భర్తృదారికా! ఇక్కడఁ జూడుము; దట్టముగా జేసిన చలువపందిళ్ల నల్లుకొని నిండా

తరంబూదిన సన్నజాజులమీఁదను బంతిగురివిందపూవులమీఁదను వ్రాలి తీయని తేనె యున్నట్లోలి యటుపిమ్మట తామూల మధురబిందువుల నవపవంత లలోని తొండి కల్యజనిమూ మటకు నేమో సరసములాడుకొనుచున్నట్లు ఝంఝుమ్మనుచుఁ బరు వెత్తుచున్న యీ తేఁటిదంపతుల కోలాహలము వినుము.

పాత్రి—కళావతీ! అదేమోకాని యీ తేఁటిదంపతుల కోలాహలము నా చెవులకుఁ గటు వగుటయేకాక తలదిమ్ముగూడ ఘటించుచున్నదే.

కళా—ఆహాహా! ఇంతకు నీమనస్సెక్కడ లేదులే.

పాత్రి—(కొంచెము కోపముతో) మఱియెక్కడనున్నదే!

కళా—ఎక్కడ నుందును? రెల్లకాలకు నీకా (వంకించి) ఎందుకులే.

పాత్రా—కళావతీ! ఏమిసరసము లేయివి?

కళా—ఏమి సరసములా? పెండ్లిసరసములు.

పాత్రి—ఎవరిది పెండ్లి?

కళా—ఎవరుతొందరపడుచున్నారో వారిది.

పాత్రి—చాలుఁలే నేనేమియుఁ దొందరపడుచుండుట లేదు.

మంజు—అలాగైన నీకీయలుకెందుకుగాని పెండ్లియనఁగా నాకొకచిత్రమయినయూహ తోఁచినది; ధర్మదారికా! పుష్పోడియను పసపుఁజీర ధరించి చిగురుటోయిఁటి తో మొగ్గలను ముత్తెంపుసేసల నీనురసాన్ని పైఁ బోయుచున్న యీమాధవీలతిక యేలాగున్నదో చూడు;

కళా—ధర్మదారికా! యేలాగున్నదోఁ జెప్పనా?

పాత్రా—చెప్పు.

కళా—ఓపు నీవు పెండ్లికూతురవై శతధన్వునిపై సిగ్గిసి రోఁగిసి తలఁ బ్రాలఁబోయ నప్పు డేలాగుందువో యాలాగున్నది.

పాత్రా—కళావతీ! చాలును. ఆశతధన్వునిపై నీకున్న ప్రీతియంతయుఁ బైకిఁబోవుచున్నాదు కాఁబోలు యీలాగనఁ బరిహాసములాడుచుండు నీకడ నేనెందుకు నిలువవలయు? మఱియొకచోటికే పోవుదును; మంజువాణీ! రా పోదము.

(మంజువాణి చేయిపట్టుకొని పోవుచున్నది.)

కళా—పోనీ! నీకింతలోనే కోపమయిన నేనేమిచేయఁబోవుదును. (స్వగతము) ఏలాగో నేనిక్కడనుండివెళ్ళి కృష్ణునిరూపముతో వచ్చిన శతధన్వుని యీపెకడకంపి దీని

తుత్రిశృంగాగింపవలదుఁగదా. ఇప్పుడు నాకిది యొక మిషగూడ దొరకినది.

(పరిక్రమింతురు.)

కృ—మిత్రమా! ఈకళావతిపట్టుపట్టి యాకన్నియను శతధన్వునికే యిప్పించి శుభం తము నెగ్గించుకొనునా యేమి?

వసం—పద్మినికిని దోషాకరుఁడైన చంద్రునకును నెవ్వరు సంబంధము కలిగింతురయ్యా! ఆ నామశతధన్వుని పేరు వినినతోడనే నీ నెచ్చెలిముఖవైఖరి యేలాగున్నదో దానినైన యోజింపవేమి!

కృ—నిజమేసుమీ చూడు,

ఉ. ఇంచుక లేనినవ్వు సతి • యుంచి ముఖాబ్జము లేఁత సిగ్గునన్
వంచుటకిష్టకాలికికి • నైజము కాఁగల భర్తపేరు సూ
చించు నెచ్చెలుల్ పలుకఁ • సిందునెసన్ జిగురాకుమోవిపైఁ
గొంచెపు నవ్వు లోఁగలుగు • కూరిమి చెప్పక చెప్పుచుండినన్.

అట్టిమందహాసాదికంబు లేకయు లేక శతధన్వుని పేరు వినినతోడనే చిడిముడిపాటుతోఁ బెడమొగంబయి నా నెచ్చెలి యావలకుంబోవుటఁ జూడఁగా నాకిప్పుడూపిరివచ్చినట్లే యున్నది.

వసం—అయ్యయ్యో! అదిగోఁ గళావతి యాలాగున వచ్చుచున్నది. నేను నీకడనుండఁగా నాబానిసకూఁతురు చూచినదా నన్ను దెలిసికొనును. కావున నేనీ పొదయందు దాఁగియుందును. అప్పుడు గాని నీరూపముతో వచ్చిన శతధన్వునిగా నిన్ను జూచి భ్రాంతపడదు.

కృ—అవును నీవాయీరమువందుము.

వసం—[అట్లు చేయుచున్నాఁడు.]

కళా—(ప్రవేశించి) ఇంకను మాశతధన్వుఁడు కృష్ణరూపము ధరించి రాలేదేమి (వచ్చుచు) ఇదుగో ఏమండీ శతధన్వుఁడు గారూ!

కృ—శతధన్వుఁడెవ్వఁడే!

కళా—ఎవరన్న వారే.

కృ—ఓసీ! పిచ్చిదానా! నేను కృష్ణుఁడనే.

కళా—ఔఁ మరెందుకి నాకుఁ దెలుసును దొంగకృష్ణుఁడవు.

కృ — కళావతీ! ఎట్లు కనిపెట్టితివే?

కళా — ఓయన్నో! కేళీవనములో కేశవుఁడు దాఁగుఁడాయేమి!

కృ — నీవు మాయలమారివైనను వంచకురాలవే కాని నన్నిప్పుడు కతిధన్యనని రొహస్యరి వెఁగని పెట్టఁగలవా?

కళా — మొట్టమొదట నేనే పారిజాతపుష్పవనమునుంటిని. ఇప్పుడు కృష్ణునకును నీకును నేమియు భేదము లేదు.

కృ — నన్నిప్పుడావన్నెలాడి వరించునా?

కళా — ఇంకేమి సందేహము కృష్ణుఁడే తనకుఁ బెనిమిటి కావలయునని యామెకు యభిప్రాయమున్నది కాని యాసత్యభామ రెట్టింపక నీవిప్పుడే దానిదక్కించుకొనుము

కృ — కళావతీ! ఇదియంతయు నీవు చేసిన సహాయమే కదా నీయుపకారఋణము నే నెట్లు దీర్చుకొందునే

కళా — ఎట్లు దీర్చుకొందువో చూచెదఁగద. ముంజేతికంకణము నద్దాలెందుకు? ఉడుకఁ బోవుదుఁ గూరాకు రుచియనుగుటయెందుకు. నేనిఁకఁ బోయెదఁగాని నీవు మెలకువతోఁ గార్యము సాధించుకొమ్ము

కృ — పొమ్మా

కళా — (నిష్క్రమించును)

కృ — దీనిమాటలంబట్టి విచారింపఁగా సత్యకు నాయెడ ననురాగమున్నట్టే తోఁచుచున్నది

వసం — (హఠాత్తుగాఁ బరువెత్తుకొని వచ్చి) వయస్యా! నాకు నిప్పుడు నవ్వునిలుచుట లేదు. అత్తకూతురుకంటె బాగుగా ముక్కుపల్లిపాపు. దాని బుగ్గమీఁద చెయ్యివేసినదానికొక్కపాటి పుంజీపడలతో నాబుగ్గను నిరస నేయఁగాఁ బడిపోవును. నీవట్లు చేయకుము

కృ — ఆలాగుననే కాని నీవిప్పుడల్లరిచేయకుము. అయిత్తెమాపుల కళావతి యెక్కడనైనఁ బొంచియుండి మనలను మిత్తెమాపులఁ జూచుచున్నదేమో.

వసం — దానికిఁదగిన వేటకాఁడను నేనిక్కడనే యున్నానుగదా. నీవిప్పుడు నిశ్చింతముగా ప్రాణప్రియతోఁ మాట్లాడవచ్చును. అదిగో యామె మంజువాణితో నీలాగే వచ్చుచున్నది.

కంజా — ధర్మ్యులారా! కళావతి కోపమువచ్చి వెళ్ళినే వెళ్ళెను.

సాత్రా — మంజువాణీ! పోనిమ్మ కదా నీవన్న దేమన్నది. అదే నన్నెన్నఁడు ప్రల్లదపుమాట లనుచుండును. నాతండ్రి నాకుఁ జేసిన యుపకారమునకే నేఁ గృశించుచుండఁగా వీఁడు మిక్కిలి కళావతిగూడ మాటిపోటిమాటల వచ్చి బరిహాసము లాడుచుండును.

కృ — వయస్యా! ఈయువతికి సత్రాజిత్తు చేసిన యుపకారమేమున్నది?

వసం — నిన్ను నింటికిఁ బిలిచి యీమెను నీకిచ్చి వివాహము చేయక పోవుటకన్న నామెకిం కేమియుపకారము చేయవలయును?

కృ — నీవూరక నాకాసలు పెంచుచున్నావు.

మంజు — ప్రాణసఖీ! నీతండ్రి నీ కేమియుపకారముఁ గావించెనమ్మా?

సాత్రా — నావివాహవిషయమయి యతఁడు నాకుఁ జేసినదపకారము గాక మఱియేమిటే?

కృ — వయస్యా! ఆకన్నియ తనవివాహవిషయమయి ప్రసంగించుచున్నది. నీవు శ్రద్ధతో నాకర్ణింపుము.

వసం — వినుచున్నాను.

మంజు — నెచ్చెలీ! ఏమన్నావు?

సాత్రా — ఏమనుకొన్న నేమి ప్రయోజనము

చ॥ వరునికులంబు, శీలమును, ♦ బ్రాయమునారసి కన్నమానసం
బరసి సపిమ్మటన్ బరిణ ♦ యంబొనరించుట పాడిగాక ని
ష్ఠురముగఁ బైడికాసపడి ♦ తండ్రులు నీకొసఁగట్టి కూతుకా
పురమును గూల్ద్రోయుతల ♦ పుత్రులిదంపురిలకుంట ధర్మమే॥

మంజు — ప్రియసఖీ! నీతండ్రి పైఁడి కాసపడి నిన్నిప్పు డెవ్వని కీనెంచియున్నాఁడు?

సాత్రా — ఎవ్వనికని చెప్పను. శ్యమంతకమణి సంపాదించి తన కెవ్వఁ డిచ్చునో వానికి!

మంజు — దానికై యెవ్వఁడు ప్రయత్నించుచున్నాఁడో

సాత్రా — మఱెవ్వఁడున్నాఁడు నాదురదృష్టదేవునివలెనున్న శతధన్వుఁడు తప్ప

మం — ఆపాడు శతధన్వుఁడు నీకు బొత్తుగాఁ దగనివాఁడే సుమీ

సాత్రా — మంజువాణీ!

సీ॥ త్రాచుపామును మెడలోనఁ ♦ దాల్పవచ్చుఁ
గాలకూట విషంబును ♦ గ్రోలవచ్చు

చిచ్చువంటి దేహమిచ్చమై ♦ చేర్చవమ్మ
చెవటికతిధన్యనివరించి ♦ చెమటకన్న॥

కృ—ఓ సంతకా! కతిధన్యుడే మణిసంపాదించి తెచ్చి తిన్న వివాహమాడు నేమోయని యీయమ మిక్కిలి శంకించుచున్నది సుమీ.

మంజు—ప్రాణసఖీ! కొన్నినాళ్ళనుండియు నీవేలాగో కనబడుచున్నావు. అరవిచ్చిన తో నైన మాటాడవు. పెంపుడుచిలుకకుఁ జక్కెరఁ దినిపించుచుఁ బలుకుల నేర్పవు ముద్దుముద్దుగా వీణియం బలికింపవు. ఏకాంతమున నీలోనీవేయేదియో యాలోచించుచుందువు. వెన్నెలరాత్రులయందు మునుపటివలె మాతోఁ గ్రీడింపవు. అదియుం గాక నీ మనసిక జాడ చెప్పనిదో యొక్కమహాపురుషునకై వేలుపడి నట్లున్నది.

శాత్రి—(నిట్టూర్పు విడుచుచున్నది)

మంజు—సచ్చెలీ! ఏమో యాయాసపడుచున్నావేమిటే!

కృ—వయస్యా! మంజువాణి చెప్పినట్లే మె యొవ్వనితో నతి కాగ్రమైన మన్మథార్తిఁ జిక్కియే యున్నది. చూడు,

చ॥ పడఁతి కపోలముల్ నగము ♦ పండిన మేలు తమలంపుటాకుకై
వడిఁ జెలువారెఁ గ్రొంబసిమి ♦ వన్నియతోడివి పాండురచ్ఛవిన్
యుడుగక వేడియూర్పులను ♦ నుగ్మలి లేఁతగు రాకు మోవియున్
గసువసివాడియున్నయది ♦ కగ్గవనిద్దుర లేమిఁ గెల్వఁగున్॥

శాత్రి—(ఉలికిపడుచున్నది.)

మంజు—ప్రియసఖీ! ఏమేయట్లులికిపడుచున్నావు? పట్టి బట్టి కాసులదానిని నే నేమియు నీలాటిసంగతుల నెఱుంగను. ఎందుకే నీకింత పరితాపము?

శాత్రి—మంజువాణీ! నేనీపరితాపముతో బ్రతుకజాల భయమే

మంజు—అయ్యో! చెప్పుడేమిచేయుదునే (తత్తరముతో కదళీకాపత్రాదికంబులఁ గొని వచ్చి) భర్తృదారికా! ఇదిగో యీ మంచుతుంపురుల పైనఁజల్లనిమ్ము. గంధములం దమ్ము లేతవైన యీయరటాకులపైనఁ గప్పనిమ్ము. ఇదిగోఁ బచ్చకర్పూరపు దుమారమాదరిమ్ము చల్లనితామరపాకు వీవనలను వీవనిమ్ము (అట్లు చేయుచున్నది)

సాత్రా—మంజువాణీ! నిష్కారణముగా నీవెందుకాయాసపడియెదవే. చెచ్చెలీ! యిప్పుడు నాకుఁ దాపమినుమడియగుచున్నది.

కృ—మిత్రమా! ప్రకృతిసుకుమారమైన యీకామినీమణి శరీరమున కింత యాయాసముఁ దెచ్చిపెట్టిన యాకఠినాత్ముఁ డెవఁడో!

గీ॥ అరయ నైపుణ్యమూర్తి నా ◆ మాతృజనులు
చెలియనుదనాఁడినైక్యంపు ◆ మొలకలయ్యె
నేమనో వారుఁడీకాము ◆ నీమనంబు
చూఱగొనె నిజసత్సార్థక ◆ స్ఫురణఁ గాంచె॥

వసం—మిత్రమా! నీవుగాక మఱెవ్వరుకారుగాని తత్తరపడకు

మంజు—భర్తృదారికా! నీవు నాప్రాణసఖివిగాన నడుగుచున్నాను. పద్మినీజాతియువతివైన నీచేతఁ బ్రేమింపఁబడిన యారసికశిఖామణి యెవ్వఁడే!

సాత్రా—మంజువాణీ! అదృష్టహీనురాలనైన నేను దుర్లభజనానురక్తనై యీలాటి దురవస్థఁ బాలైతినిగదా

మంజు—నీకును దుర్లభుఁడైన యంతమహాపురుషుఁ డాతఁ డెవ్వఁడే!

సాత్రా—మంజువాణీ! నాకేకాదు సిద్ధవిద్యాధరాది దేవకన్యలకేనియు నతఁడు దుర్లభుఁడే.

మంజు—అతఁ డెవ్వఁడో నా చెవిని వేయవుగా?

కృ—వసంతకా! ఎట్లయినను నాకోర్కె కడముట్టుసమయము వచ్చినది. మంజువాణీ ప్రశ్నమునకీమె యేమని ప్రత్యుత్తరంబిచ్చునో

గీ॥ తత్తరవ్రుటాననగల్లాడు ◆ చిత్తమునకు
ఫలదవాక్యంబుసుధయౌనొ ◆ విషమెయగునొ
దప్పివడి మిన్న జూచు చా ◆ తకము నోటఁ
బడునదదివానచినుకొ—డో ◆ ప్పరవుఁబిడుగొ॥

మంజు—ప్రాణసఖీ! మాటాడవేమి. నిను నమ్మిన చెచ్చెలినైన నాయొద్దఁగూడ నీకు బిడియమైనచో నెట్లాగే!

పాత్రి—మంజువాణీ! ఇక్కడున్న కోరిక తీరు మనసున్నది చెప్పలేని చెప్పెద.

మంజు—చెప్పుము

కృ—వయస్యా! నీవును శ్రద్ధతో వినుము.

పాత్రి—

సీ. ఎవ్వనిజన్మమున యా ♦ దవవంశము ఖ్యాతిక
గణ్యమై పుణ్యవ ♦ రేణ్యమయ్యె
ఎవ్వనిచారిత్రంబు ♦ భవపాతకలతాల
విత్రమై భువన ప ♦ విత్రమయ్యె
ఎవ్వనిరూపము గోప ♦ యువతీమనోభాగ
ధేయమై వాంఛిత ♦ ధ్యేయమయ్యె
ఎవ్వనిశౌర్యము సర్జ ♦ రవిశోభకాంతాపి
లాపమై త్రిజగత్క ♦ లాపమయ్యె
గీ. చేది రుక్మిణి యెవ్వాని ♦ జెట్టబట్టి
ధన్యయై కాంతలందు మూ ♦ ర్ధన్య యయ్యె
ఆసామిగాఁడు దీనుల ♦ కైనవాఁడు
గోపికలజోడు నాపాలిఁ ♦ గొన్నవాఁడు.

వసం—వయస్యా! ఏన్నావుకదా.

కృ—వసంతకా! నేనుబయలుపడుట కిదియేమంచి సమయము. నీవీ యుద్యానవనద్వారమునకొక యారసుపంచాగి యుండుము. శత్రునృపుఁడు గాని మఱియెవ్వఁడుగాని వచ్చుచుండిన ముందుగా నాకుఁదెలియఁజేయుము. నీవునట్టిమాటలలోటివాఁడ వీరహాస్యము బయలుపరచక నోరుమూసికొనియుండుము.

వసం—ఇదిగో నేను నోరుమూసికొనియే పోవుచున్నాను. (పొదయందుదాగును.)

పాత్రి—మంజువాణీ! ఆదంతినిమ్మ్రానిపంకున కట్టుపాది నేను పరిహాసపాత్రురాలనైతినిగదా. శెకన్న జగన్మోహనసౌందర్యవంతుఁడయిన కృష్ణుఁడెక్కడ, నేనెక్కడనే!

కృ—(ఎదుటికివచ్చి)

మ. ఎవనిన్ సర్వభువనంబు నెంచెదో లతాంగీ! వాఁడె, నీకై మనో
భవసంతాపముచే దశింపుచుఁ గడున్ ♦ భారంబుగాదీర్ఘపుం

బవళుల్ రేఖన బుద్బుదముండెవలిసీ ♦ పత్త్రోల్లసచ్ఛ్యామలన్
నవనీహారవయోవిశీర్ణమ్మలయుజ ♦ స్నానోపచారంబులన్.

సాత్రా— (సంభ్రమమున లేచిసిగ్గుతో) మంజువాణీ! ఈరేడు వనవిహారసంగమంతయు వినసేయనైనకాఁబోలు. (పూవుటీరముమాటున డాఁగును)

కృ— నెచ్చెలీ! నిర్వ్యరపడిసిగ్గుచేఁ గలదు లేదనట్టులున్న నీయున్నవ గొనసియాడఁ బూవుటీరముమాటున కేలపోయెదవు? మనోహారిణీ!

చ. త్వరపడిపోవఁబోకు తెఱ ♦ వా! పెఱవారెవరిందు? మన్మథ
జ్వరపరితాపతప్తము భ ♦ వత్తనువల్లిక యిప్డు పిల్లతె
మ్మెరనయినన్ సహింపదు సు ♦ మీ, మఱి మూదల కేమి, తెమ్మెరల్
మురియుచు నీముఖాబ్జమును ♦ ముట్టఁగనుంచేరకు పూవుటీరమున్

(సమీపించి)

(స్వగతము) ఆహా! విభ్రమవిలాసహసితహాలాదియావనచేష్టాలలితంబయిన యీ లజ్జావతీమూర్తి యిప్డు నామానసంబును నెంతయాకర్షించుచున్నది. ఆహా! యిక్కడీమె యుందు

మ. శ్రీమహామూర్తి సహించె హోవ, మవతా ♦ రం బెత్తి వర్తించె వి
భ్రమ మాకారముదాల్చె భావను, సుహా ♦ సవ్యక్తమయ్యె విలా
సము, మైదాల్చి చరించె లీల యుఁ మె ♦ చ్ఛందానుశంబైన యీ
కమనీయాకృతి కామసృష్టికి నలం ♦ కారంబుగా నొప్పెడున్.

సాత్రా— (స్వగతము) అయ్యో! ఈపాపిష్టిసిగ్గుచే బ్రియునితో కోరారమాటాడను టకుఁగాని కన్నారఁజూచుటకుఁగాని శక్తురాలనుగాకుంటిగదా! నేనిప్పుడు ప్రియునకేమనిప్రత్యుత్తరంబిచ్చిన బాగుండును. ఇట్లని యూహించెదను. (ప్రకాశముగా) మంజువాణీ! ఇవిరేయిపగలు పట్టుపడయైన నక్కలీయుందు బద్ధానురక్తమైనతనమనస్సును నానిమిత్తమున నీతఁడెందుకు నా మూసపెట్టుకొనవలయునే?

మంజు— ఏమోనే! నాకీలాటిసంగతులు తెలియవే (నేనుపోవుచున్నాను.)

సాత్రా— మంజువాణీ! నేఁగూడవచ్చుచున్నాను. [పోఁబోవ]

కృ—నాదేవేరీ! ఆలాగైన నేను నిన్నాశ్రయించితిని రావలసినవాఁడనే [చేయి పట్టుకొనును]

సాత్రా—[చేయియిచ్చి యానందమొందుచు] ఎల్లరిచల్లనా! నిన్నాశ్రయించుకొనియున్న యన్నుమిన్నలు నేవవేఁచున్నారు

కృ—ఔరీ! వారందఱికి నీవగ్రగణ్యవయ్యెదవు అది యుండంగాక, పుష్పబాణుని జయింప నీవు లేక రాజిల్లుచున్న నేమి ప్రయోజనము మాను.

మ. శ్రీకృష్ణ జూపులందూపుల్ భామల సిం ♦ గారంబుల్ జాపముల్
జిలుగుంబల్కుల్ జెల్వరాయరదనముల్ ♦ శృంగారవేణీరుచుల్
గలికజ్జ్యాలతికల్ జయించి, సుమబా ♦ ణ ప్రాజ్యసామ్రాజ్య ని
స్తుల భోగంబులఁ దేల్ప నీకొలఁదియుం ♦ దుల్లేరు నాకెవ్వరుల్.

సాత్రా—కాముకా! నీవంటి రసికులైనపురుషులు మావంటి ముగ్ధాంగనల నీలాటిపలుకులచేతనే లోఁబఱచుకొందురు.

గీ. పదుగురిల్లాండ్రలో వేగ ♦ వలయు భద్ర
యింపున శృంగారముల మొగ ♦ మిచ్చకముల
నవతె నెటు దేర్పవలయునో ♦ యొఱుఁగఁడేని
తృణము నిగ్గించుకొనలేఁడు ♦ కాపురంబు.

కృ—మానినీ! ఏమి నీవు నన్నింతగా సందేహించుచున్నావుగదా. నిన్ను నేనెట్టి యసామాన్యప్రతిపత్తి చేఁ జూచెదనో నీవు కనుఁగొనఁగలవు. విశేషించి,

మ. తరుణీ! నీ విధివానిపోణిమియు వా ♦ క్త్రాణంబునందుంతునో
మురవిద్వేషిసిరిన్ బలెన్ నిను నురో ♦ భూమిన్ బ్రతిష్ఠింతునో
హరుఁడా పార్వతినెట్లు యుక్తునిగ ♦ రాంగంబునన్ దాల్తునో
త్వరలోఁ జూచెదవేల నేఁదలఁచెద ♦ వ్వన్ ముందుగా మానినీ!

అన్నుమిన్నా! ఇప్పటికైన నన్ను గన్నెత్తి చూడుము.

సాత్రా—ప్రియా! నేను స్వతంత్రురాలను కాఁగదా. మాతండ్రి మాపినతండ్రి కారణమున గోల్పోయిన శ్యమంతకమాణిక్యం బేలాగనైన సంగ్రహించి తెచ్చి మాతండ్రికి

చ్చిన న రయుం జక్కఁబడును. కరుణించి తదన్వేషణమునకై త్వరపడి యేగితె
చ్చి నన్ననుగ్రహింపవలయు.

కృ — దీనికా నీవుసందేహించుచున్నావు. దేవీ! నీవు మేరువును దెమ్మన్నను తేనులేకుం
దునా ? ఇంక విచారంబుమానుము,

* మణిగణనికరవృత్తము *

మతివెతవిడువుము ♦ మణి వెదకి తగ
త్రితయమునను నెల ♦ దినముల మితిలోఁ
జతురతఁబడసి యీ ♦ సఁగి వినమిఁక నీ
పితరుని మతిదని ♦ పెదగుణవతిరో !

సాత్రా — ప్రియా ! అలాగైనఁ ద్వరపడుము. నన్ను మాత్రము మఱవకుండుటకీహారము
యొద్దనుంచికొమ్ము.

శా. మా రాగిన్నెఁ దెగఁగాఁగి నీలమణిదా ♦ మంబైన ముక్తామణీ
హారంబిచ్చెద నీకొసంగెద నను ♦ గా! నాదుచిత్తంబులో
నేరాత్రింబవలున్ దలంతు మఱువన్ ♦ నన్నా ! నీరాకకు
న్నేరాన్ దివసంబులన్ క్షణములన్ ♦ లెక్కింతు నుందున్ బ్రియా !
[హారమిచ్చుచున్నది.]

కృ — దేవీ ! ఇది కామదేవునిపరిపాలనముగావునఁ గన్నులనద్దికొనియెద. (అట్లొనర్చి)
అహా! ముక్తామణీహారకా! నీవుఁదా యింక మాయమ్మంగారలకుఁ జక్కని
దోహదంబిచ్చి వృద్ధిపొందఁజాలవైతివి. మాకు నీయట్టి యాప్తబంధువు
లింక లేరు.

మ. రమణీరత్నము నీపదంబుఁగల గుణ ♦ ప్రాశస్త్యముం జేసి తాఁ
గమనీయమ్ముగ నీమెడలంబడలం ♦ కారంబుగా నిన్నుదా
ల్చి మాఁ బిచ్చి ప్రియురాలివంటి నిను బంచెన్ ♦ నన్ బ్రియున్ గూర్చు ను
త్తమ ముక్తామణిమాలికా! యుంకను దా ♦ త్యంబెట్లుగా వించెదో

మంజు — [అవ్వలనుండి] భర్తృదారిక ! త్వరపడుము; త్వరపడుము. సాయంకాలమ
గుచున్నది, మూడు;

గీ॥ తనవిడిచి నూర్న పద్మినిగా • దలిలి ట్టి
పెరిమిటియునుండు పద్మిని • గని యమునను
గోపర క్రిమచే నదు • ర్కొనిను నగని
నవరకాంత యదేమాడు • నంబుజాక్షి!॥

సాత్రా—ప్రియుండా! అలాగైన శీఘ్రపడవలయు.
కృ—నేను త్వరపడుచునేయున్నాను.

(పిమ్మట మదనికతో రుక్మిణి ప్రవేశించుచున్నది.)

మద—అమ్మా! రుక్మిణీ! ఈకుద్యానవనమునందిప్పుడే చెప్పకొనగను కొట్టి నీకే యుంగలదు రమ్మా. [అని పరుగుడు] ఇదిగో గర్భశత్రువైన వసంతకుండు చావురుబిల్లివలెనీపొదలోదాగియున్నాడు. వీనిందరిందరి వృత్తాంతినరయుదము

రుక్మి—ఎక్కడెక్కడ [అని సమీపించును.]
వసం—[తనలో] అయ్యో! నేనిప్పుడు చావనేవచ్చినది.
మద—కేవీ! ముందు నీవు వీనిపై నాగ్రహించవలదు. నేను మెల్లమెల్లగా కృష్ణుని సమాచారమంతయు వీనిచేతనే తెలియించెదను. [ప్రకాశముగా] అయ్యా! వసంతకా! నీవు కోటిపాటికి జేయివచ్చినదేమి!

వసం—[పొమ్మని చేతితో సైగచేయుచున్నాడు.]
మద—అయ్యో! పాపము బ్రాహ్మణుండా! నీకీమూగతనమెక్కడనుండి వచ్చినది?
వసం—ఏమే! తొత్తుకూతురా! నేను మూగవాడనా?
మద—ఇప్పుడుకావుగాని నోరెందుకుమూసికొంటివి? ఎవ్వరు నీమాటినిపెట్టిన్నారు?
వసం—ఆ! గోపాలకృష్ణుని వేడుక చెలికాడనైన నన్నెవ్వడే మాటపైకొనువాడు?
మద—మరియేమి లేక యూనోరుమూసికొంటవిరా దుర?
వసం—మాయమన్న గుప్తముగానుండకలసినరహస్యమొక్కటి తెలియబడినపంజరము లోనుండి చిలుకవలె నానోటనుండి యెగిరిపోవునని.
మద—అట్లయిన నీవిప్పుడు నోరుతెరచియే మాట్లాడుచున్నావు గదా!
వసం—లేదు; లేదు. ఇదిగో మూసికొనుచున్నాను. [అని నోరుమూసికొనును.]

మద— ఇదుగో తెలిపితిఁ జూడుఁ. [అని చేతిపైఁ గొట్టును.]

వసం— ఏమే! మదనికా! బ్రాహ్మణునిఁ గొట్టుచున్నావు?

మద— అయ్యో! యిక్కడిదీ రహస్యము? నాచేతిలో దూరి బాధించుచున్నయది.

వసం— ఏమే! మదనికా! నారహస్యము జారిపోయినదా యేమి?

మద— నాచెవులో దూరినదదే. దీనికొరకా నీవింతసేపు నోరుమూసికొని యున్నది?

వసం— మదనికా! నీకుఁ దెలిసినదా యేమే?

మద— తెలిసి చాలసేపైనది.

వసం— నారహస్యము!

మద— నీరహస్యమే.

వసం— కృష్ణుఁడు ద్వారకవదలక సాత్రాజితితో మాటలాడుచున్నాఁడను రహస్యమే!

మద— ఆహా! అదియే. చవిపివాఁడా! నీవిందుకొరకా యిక్కడనున్నది. [కొట్టును]
అమ్మా! రుక్మిణీ! యింక నీవిరాభ్యని నీచెట్టునకు బిగిచికట్టుము.

రుక్మి— దుష్టబ్రాహ్మణుఁడా! నీపైజము మావపై తివిగదా?

వసం— అమ్మా! వెండటినుండియు నాకిదియే కూడు. ఈనాఁడు నేచేసినతప్పునకు మద
నికయే నాచిన్నపాటు చావఁగొట్టినది నీవింక నూరకొనుము.

మద— అమ్మా! వీనితో నేమి మనము పోదమురమ్మా. [నడచి] దేవీ! అదుగో వచ్చెదొంగ

రుక్మి— మదనికా! దూరముగనున్నావుగదా భర్తగారిదుర్నయము.

మద— అమ్మా! నీవీసమయమున మెత్తబడఁగూడదు.

కృ— [చూచి] ఆహా! దేవీ రుక్మిణీ! రాసెవచ్చెనుగదా?

సాత్రా— [పాఱిపోవును]

కృ— [స్వగతము] నేనిప్పుడీమెతో నేమనిమాట్లాడుదును?

రుక్మి— [నటుపించి] కాముకా! నీప్రియరత్నము నారాకవలన భంగమైనందులకు
నన్ను క్షమింపుఁడు.

కృ— [తనలో] ఓహో! ఈమె కోపకార్యమును మిక్కిలి సరసముగా నుపక్రమించినది.

గీ॥ కినుకఁ జిగురాకు మోవి బి ♦ గింపలేదు
వెలఁది కనుబొమ్మలను ముడి ♦ వేయలేదు
లేతనవ్వులలీల చా ♦ లింపలేదు
పలుక నీకమానుచు నే ♦ మనివచింతు॥

అయిన నిట్లనియాచెద: (ప్రకాశముగా) దేవీ! నీవు మఱియొకవిధముగాఁ దలంచుచున్నావాదేమి?

రుక్మి—ప్రకృతము నవకుఁ దలంపులతో జేమిపని?

కృ—దేవీ! నీ వేమనుకొంటివో కాని నేనుమాత్రము నిక్కముగఁ గాంతా! మణినన్వేషింప నిక్కడికివచ్చితిని.

రుక్మి—ఔను నిక్కముగ మీరు కాంతామణి నన్వేషింప వచ్చితిరి. పాపమన్వేషణ కార్యమై చేఁజిక్కినదికూడ నావలన జాఱిపోయినదిగదా!

కృ—దేవీ! నామాటలను నీవు వికారార్థములు చేయకుము. నీకన్న నాయనురాగమునకుఁ దావలమైన యాకాంతామణి యెవ్వతె?

రుక్మి—చాలుచాలు నీవయ్యగారములు.

శా॥ హాహా మ్మంతయు నేఁటితో, దెలిసె నీ • మాయామాట ...లే
పైపై నిచ్చకమాడి నన్నునయిం • పంజూచు నీమానసం
బేపూఁబోణిపయిన్ రహింపుచునెక • వం • దే ...ట్టి శృంగారవి
ద్యాపాండిత్యముఁజూపి, తేలుము తదీ • యానందకల్లోలినిన్

(పోఁబోవును)

కృ—(ఆపి) దేవీ! అపరాధిని నిష్కారణముగా శంకించుచున్నావు. ఇది యువతీజనసులభమైన సహజగుణమే మాను.

మ॥ ఇఁకముందెన్నఁడో తప్పొనర్తురని, ముం • దేభర్తల్ లొంగఁజే
సికొనన్, గన్బొమలన్ ముడించి,కినల • శ్రీకంబు మానిన్ బిగిం
చి, కనుంగోయిని గెంపుగించి, పయికిన్ • చేసేత నిష్కారణ
ప్రకటక్రోధముఁజూపు టంగనలకున్ • స్వాభావికంబే కదా॥

(చలికత్తెతోఁ) మదనికా! నీవైన నావిషయమై దేవిగారితోఁ జెప్పవే.

మద—చెప్పవలసినదేదియో యిదివరకే చెప్పియున్నాను.

రుక్మి—గోపాలా! నీ మదన సామ్రాజ్యమంత్రియగు వసంతకుఁడే నీయావిషయవృత్తాంతమంతయూ నాకుఁజెప్పినాఁడు.

కృ—దేవీ! కల్లలకుఁ బుట్టినిల్లగు వసంతకునిమాటలనమ్మి యిట్లు నీవు నన్నింతకోపగించుచున్నావు. అయినను వాఁడేమి చెప్పెనో వన్నుడుగనిమ్ము. వసంతకా! నాపై లేనియపరాధమేమి మోపితివి?

వసం—అయ్యో రామా! నేను నీవు చెప్పినట్లు నోరుమూసికొనియే కూర్చున్నానయ్యా! ఈతోటకు కూతురు మదనికయే నాచేత యేమో ప్రేలించినది.

మద—నే నేమి ప్రేలించితిని?

వసం—ఏమో నాకు జ్ఞాపకము లేదు.

రుక్మి—ఓ బ్రాహ్మణుఁడా! కృష్ణుఁడెక్కడున్న సంగతి నీ వెఱుఁగ వేమి?

వసం—నే నెఱుఁగను.

మద—పోనీ నిన్న నీ వెఱుఁగుదువా?

వసం—ఏమో నే నెఱుఁగను.

మద—నీ విప్పుడెక్కడ నుండుచున్నావు

వసం—ఏమో నాకుఁ దెలియదు.

మద—దేవీ! యీ బ్రాహ్మణుఁడు వట్టి కల్లరిగాని వీని నేమియు శిక్షింపుము.

వసం—అమ్మా! రుక్మిణీ! చేయవలసిన శిక్ష యిదివరకే మదనిక చేసినదిగదా!

కృ—(స్వగతము) ఈ బ్రాహ్మణుఁడు తెలివితక్కువచే నేదియో కూసియే యుండును. మదనిక మిక్కిటి వంచకురాలు నాపై దేవికి చెప్పియే యుండునుగదా! అది యటుండఁగాక,

గీ॥ మగల దవడిపై నను ♦ మానపడుదు
రాడువారూరకే తమ ♦ తోడిసకియ
లున్నదియు లేనియును బల్కి ♦ యూనుచున్న
జెప్పవలసిన దేమింక ♦ చెలులయలుక॥

రుక్మి—మదనికా! ఈలాగున బరాభవింపఁబడియు నింకను నీ ధూర్తగోపాలునికడ నేల నిలువవలయును? పోదము రావే [అని పోవుచుండ]

కృ—(చేయిఁబట్టుకొని) దేవీ! నేనింత చెప్పుకొన్నను నీవు నన్నపరాధియనియే తలంచుచున్నావుగదా? అట్లైన నన్నెట్లు నీవు శిక్షింపవలయునో యట్లు నన్ను శిక్షించి ద్రుమ్మ మాను,

మ॥ కనబొమ్మల్ ముడివైచి మోహనకటా ♦ క్షశ్రేణి దగ్గించి యొ
య్యనఁ గన్నీరు నింపి, లోనదరహా ♦ సాంకూరముల్ డించి కో
పన! పైపై బెదరింపనేల ననునీ ♦ బాహామృణాళంబులన్
వెనసారంబిగియించి దోషినయునన్ ♦ మర్దింపుమిచ్ఛారతిన్॥

రుక్మి—కాముకా! ఇంకను నన్నేల సంభావించెదవు?

మ. పెదమోమెన్నఁడు లేదు, దాస్యమునకున్ వేసారలే, దీలువున్
గడవన్ లేదొకయింతయేనిఁ, బాలయు ల్కాంబూనలే, దిట్టనీ
యడుగుల్ దక్కఁగొల్చి సొంపొనదె యవ్వాణీ యానాటి కం
గడిలో నేదె సముత్తముంటఁగనిని యింకన్ పైకొనేపాపముల్?

కృ—(స్వగతం) ఆహా! ఇంక నీమె ననుగ్రహింపవలెను!

గీ. చిత్తమనుపాత్రమున వగన్న స్నేహారసము
పొంగుకోపానలంబునఁ బొంగుచుండ
శాంతివచనామృతంబుపైఁ జల్లుకొలఁది
మేరమీఱకున్నఁ గాని చల్లారఁగలదె.

(ప్రకాశముగా) సఖీ! నీవు కోపకార్యము చక్కఁగా నిర్వహించితివి యింక
నీవారమెపుడు ప్రియసన్నాలవుగమ్మ. ఇదిగో లాలనము,

మ. ముదితా! బాసయొసంగుచుంటి నెన్నటికిన్ దాఁచేయుంచున్ భవ
త్పదపద్మంబులపై, నితంబతటిపైఁ, బాలిండ్లపై మోవిపై,
వదనాంభోజముపైఁ గపోలములపైఁ బల్మాఱుఁ గేలుంచి నే
నిదె యింకేనియుఁ బ్రియనన్నరాలవగునే తీ మానికాఱెయ్యమున్.

రుక్మి—మంచిచాతుర్యము నేర్చుకొంటిరి. (అతికోపముతో కాళ్లుమన్నది.)

కృ—వసంతికా! యిసంతయును నీవుచేసిన యవర్గమే!

వసం—అంతయు నన్నుమాకే యింతవరకుఁ గలిసిరాని దినములవచ్చినవి.

కృ—వసంతికా! దేవియెట్లు పోవుచున్నదో చూడు! ఇంక నా మెమందిరమున కేగి
ప్రసన్నురాలిం జేసికొనవలెను రమ్ము [అనివెళ్లుదు] నీవిక్కడ నేయుండి శతధ
న్వుని వృత్తాంతమరయుచుండుము.

వసం—అలాగునకే నీవుపొమ్ము ఇప్పుడిక్కడనుండి కంబరానున్నది సత్యభామదేవివద్ద
నా గొబ్బోలు జేసి పొదమాటునఁ బొందియుండి వానివర్తనము గనిపెట్టెదను.

కృ—అట్లే చేయుము [అని నిష్క్రమించును.]

[సమ్మెటనూయాసత్యభామ ప్రవేశించుచున్నది.]

మాస—జేసి శతధన్వుని నెగ్గుడనైనందులకు సెట్టులైనఁ గృష్ణునిపంపించింది యతి
నియొద్దనుండి శ్యమంతకమాణిక్యంబు సంగ్రహించి శతధన్వచే సత్రాజిత్తున

కిప్పించి యాతనికుమారీమణియగు సత్యభామను శతధన్వునిభార్యగాఁ జేయవల యును. కృష్ణుఁడీతఁడు మున్నె మణిసంపాదించి చేతనుంచుకొని సత్యకై యీ యుద్యానవనమునకువచ్చియే యుండును. ఇప్పుడు నేనుధరించినసత్యభామరూప ము చక్కఁగా నున్నదిగదా [అద్దముచూచుకొని] ఛీ! ఛీ! గర్విశిఖామణినైన నేను నీచనటకునివలె నిట్లు రూపువహించుట మిక్కిలి నైచ్యముగా నున్నది సుమీ! ఆ! అట్లన నేల,

గీ. పాలవెల్లి మథించిన ♦ కాలమందు
మోహినీరూపమును దాల్చి ♦ మోసగించె
నసురకులమును విష్ణువ ♦ యుంగనాఁడు
కాన నాకిదియొక తప్పు ♦ లోనిదగునె?

వసం — ఈచక్కనిచుంటకొడుకు నిజముగా సత్యభామయున్నచో యున్నాఁడుసుమీ ఓరి పిరికిముండ పాడయిపోనూ? ఇదియెవ్వతె యీలాగు వచ్చుచున్నది.

మంజా — [ప్రవేశించి] భర్తృదారికా! యెక్కడకేగితివే? నీకొఱకై యుద్యానవనమంత యు వెదకితిని.

మాస — ఇక్కడనే యుంటిని. [స్వగతము] ఇది నన్నునిక్కంపుసత్యభామయని యె తలంచినది. దీనిపేరు మంజువాణియే కాను [ప్రకాశముగా] మంజువాణీ గోపాలకృష్ణుఁ డెక్కడనుండి వెడలిపోయెనే?

మంజా — రుక్మిణియే యతని వెడలించినది.

మాస — [తనలో] ఓహో! రుక్మిణికూడ మోసపోయినది కాఁబోలు ఇంతకు నేను నాఁటిన పన్నిన మాయాలతిక చక్కఁగాఁ జిగిరించినది.

మంజా — భర్తృదారికా! యేమిటే ఆలోచించుచున్నావు?

వసం — (జనాంతికముగా) ఈతెలివితక్కువముండ మంజువాణి యీరక్కసుని మా యారూపమునుజూచి భ్రమిసినది ఇంక నానిర్భాగ్యపుశతధన్వుఁడు కృష్ణుఁ డై వచ్చునుగాఁబోలు మొత్తముమీఁద నిదియంతయు నొక నాటకమువలె న న్నది దీనికి నేనే సూత్రధారుఁడను.

మంజా — అదుగో నీ కృష్ణుఁడు నిలిచి నీకై వచ్చుచున్నాఁడు.

మాస — మంజువాణీ! మనముపోదాము రావే యెవరయినఁ జూచినచోఁ బరిహాసమునకుఁ బాత్రులమయ్యెదము.

మంజా — ఉండవే అతఁడేమిచేయునో చూతము.

[నిమ్మట మాయాకృష్ణుఁడు ప్రవేశించుచున్నాఁడు]

నపం — ఓరీ నిర్భాగ్యుఁడా! శఠధన్యుఁడా! కృష్ణవేషము వేసినప్పుడు నీకెంతగానికొంత తెలివివచ్చినదిరా! కాని నీకర్మమేమియుబాగున్నదికాదు. ఇక్కడిసత్యభామ ప్రముక్కడిరూపిసుల దిను రక్కసి పిముఁద నిన్నుగూడ పిలిపించికొని తినుమనే వద.

మాకృ — ఆహా! (పరలో) కన్యాలలామయగు సత్యభామకై చేసిన్నిపాట్లుపడఁవలసి వచ్చినది. వేదిరా ఖైనను,

ఉ. అత్తయుకాయసిద్ధిఁ బడ ◆ యంగ మునుత్సులు శుద్ధకాలము
పొత్తిరియున్ పడతోరియు ◆ ధ్యానము జేసి కృశింతురేను న
త్యాతురయుగ్మమంత్రిము వ ◆ సందితి నత్మమకాయసిద్ధి న
ద్వితీయపాత్రమైన ప్రిథ ◆ విష్ణుని కృష్ణనిరూపమూన టన్.

మజేమిఁ గామాతిరుంపనైనను చేసిప్పుడనన్యసామాన్యమయినగౌరవభాగ్యమునే పొందియున్నాను. ఎట్లన,

మ. అరయన్ గానఁ బెద్దకాలముని వినుా ◆ హారులై యున్యమున్
బంభాషింపక నత్తపోనిముఁచే ◆ వరిగను స్వాగులై
ఋషి శ్రేష్ఠులిందరాని యాలిన్ ◆ కృష్ణస్వామిసారూప్యమున్
దనణేగింతినడితిన్ తోఁమునా ◆ నన్ సేనగాథనన్యఁడన్.

భగవానుఁడైన కృష్ణుని మహాత్మ్యం తెలింగిన వాఁడనయ్యు నీసత్యపై మోహావేశము చే వాతని సేవించుచుండితి కాని నీభ్రాంతిరోయంతెంత యకార్యంబులఁ జేయింపదు!

కాని, యీ నారూపము సూర్పు జేసితియుం గర్వపడవచ్చు నెందుచేతననఁగా

గీ. వి జగము లేలు నింద్రుఁడు ◆ మున్న హాల్య
వలఁచి నీచ పుఁగోడియై ◆ మెఁగు సేను
నత్యకై కృష్ణమూర్తినై ◆ సంచరింతు
నేన మిక్కిలిమాన్యుఁడ ◆ నందురికంటె.

నవింక పాత్రాజి యొద్దకుఁబోయి తత్ప్రేరిత హాసమహోత్సవ మనుభవించెద. (నలుదుమ నెమ్మ న్నదరుట సూచించి) ఏమిది ఒళ్లు రాలైన పాత్రాజితిని సమీపించుచుండ నపశకునముగా నామచేతి స్పందముగుచున్నయది. నాకృష్ణ రూపము యథార్థముగానున్నదిగదా (మాచికొని) ఇంక నీయపశకునములు నన్నేమి చేయఁగలవు. అదిగో నాభాగ్యలక్ష్మియగు సాత్రాజితి తనచెలికత్తియ

యగు మంజువాణితో కెమ్మోవేలమాడుచున్నది సమయమునకేగి యామె సరసకేగెదను.

వసం—(తనలో) ఇప్పుడు వీరితోఁ గొంతపరిహాసము చేసెదను. (అనిమాయాకృష్ణుని సమీపించి) కృష్ణా! అదిగో నీమదనసామ్రాజ్యలక్ష్మియగు సాత్రాజితి తొందరగా సమీపింపుము.

మాకృ—(తనలో) ఈవిప్రబ్రాహ్మణుఁడు నన్నుఁగృష్ణుఁడనియే తలంచినాఁడు. వీనితో మిక్కిలిజాగరూకతతో మెలఁగవలయును. వీఁడు నాకడనుండుటయు నొక కేళి. అందువలన సందియమేమియు లేక యీసాత్రాజితి నన్నుఁ గృష్ణునిగా, దలంచును. (ప్రకాశముగా) మిత్రమా! వసంతకా! నీవు నాయొద్దనేయుండి యీవినోదతంత్రమంత జూచుచుండుము.

వసం—నటువలె చేయుచున్నాను. యింక నవ్వఁగలను.

మాస—మంజువాణీ! నీచేతిలోనిదేమిటే?

మంజు—అది జాజిపూబంతి కొంతసేపు నీతో బంతులాడవలయునని నాకు ముచ్చటగానున్నదే.

మాస—నీముచ్చటను నేనేల భంగము చేయవలయును కానిమ్ము.

(ఇరువురు బంతులాడుచుందురు.)

మాకృ—ఆహా! మిత్రమా! కందుకకేళీలోలయైన యీబాలామణి, తనరూపలీలావిభ్రమముల నామనంబును మఱింత నాకర్షించుచున్నదిచూడు,

సీ. మించుమిన్నుతెను లావ ♦ రించు తామరవోలె
 జెమటచే మోము కెం ♦ పెన్నుఁదాల్ప
వలలోని జక్కవ ♦ పులుఁగుజంట విధాన
 జనుదోయి పైట సం ♦ దున నటింప
అలరువిల్తునిదాడి ♦ కలరువాద్యములట్లు
 కంకణఝణఝణ ♦ త్కారమెసఁగ
కలువరేకులమూఁగు ♦ నళిపోతములరీతిఁ జాడ
 గన్దోయిముంగురుల్ ♦ సిందు
గీ. కేలుగెంటూఁడి పిఱుదుల ♦ వ్రేలుకురుల
 వేగనొక కేలఁ బెడమడి ♦ వేసికొనుచు
 అలపుటూర్పులతో బంతు ♦ లాడుచున్న
 బోటి పాటిమతిసుద్దుల ♦ మాటగట్టు.

వసం — మిత్రమా! నీకొఱకే బ్రహ్మాదులింత చక్కఁగా సృజించినారు వారను జైటుల
నుటకేదియే సమయము

మా కృ — రమ్యప్రదేశము [మాయాసత్యభామను సమీపించుచుండఁ బూబంతి లేచిపైఁ
బడిన] హా! కామినీమణీ! యెంతదయమూలవసని చేసితివి

ఉ॥ అసురసుపర్వ తతిస్పటికె ♦ యంగజు కోల్తుఁ గోఁతాంగి! సా
హసముస నీవు నాకికిన ♦ వశియముగాని చెందు నాపయిన్
విపరితిపే ధరించుటకు ♦ నేనలభీమ్మ్రడనో త్రిశూలినో
యసితపరోరుహాక్షి! కను ♦ మా వను నీకడగంటిచూపులన్

మా స — మంజువాణీ! యెంతపని జరిగినదే! గోపాలకృష్ణా! నాయందయంబునను న
న్ను క్షమింపవలయును.

మా కృ — బాలా! క్షమింపుటకు నీవుచేసిన తప్పేమున్నది! చూడు,

శా॥ ఏలాజంకెద? నేను నీకతిథనై ♦ యేతెంచితిన్ గానుక
బూలంబూజరొనర్చి నిర్ప్రతివిన ♦ న్నేఁ గావ వక్షోజపా
ళీలావణ్యరసంబులం కలికి! క ♦ ర్కీ! తానమాడింప మే
మోలే నీయధరామృతంబునకె న ♦ మ్మోదించి నేపోమెదన్

వసం — ఈముందభాగ్యుఁ డేమి యూర్విశ్వారుడుగాఁడు పాపము నీయందు జూచిన
బాహునోకమూలనుండి నవ్వుచు నోకమూలనుండి జాలిచూఁగనుచున్నది.

మా స — మంజువాణీ! మనకుఁ బ్రొద్దయినది పోదము రావే. [పోవుచుండ]

వసం — చెలికాడా! పోనీయము.

మా కృ — అలిచినరా! యేమియింత యనాదరణము?

శా॥ ఏమాటాడక చూచిచూడనటులే ♦ విట్లేఁగుచున్నావి నే
మే? మేవర్ధులమామునీకడకుని ♦ శ్లీతేర మగ్యాగగా
సేమంబారయవా? పథశ్రమాధన ♦ త్స్వేదంబుఁ జల్లార్పవా?
మోమోటంబుఁ గొమింతంబెట్టుఁగిన ♦ మోమ్మ్రదంబుఁ జేల్పవా?

వసం — ఓబాలా! సత్యాప్రాణుడవయిన నేనుగూడ నోరు చేసికొని చెప్పుచున్నాను
నీవనిరోవచ్చిన యీకృష్ణునకు నీశక్తికి మించకుండ నేదోయుపచారము జేసి పంపు
టమంచిది. పిదప నీయిష్టము.

మా స—గోపాలా! మీవంటియర్థుల కామితంబు లెటింగితీర్చుటకు నేనేపాటి సమర్థురాలను?

మా కృ—పారిజాతీ! ఏమట్లు దీనోక్తులు పలుకుచున్నావు? అనన్యకన్యాసామాన్యమైన లావణ్యభాగ్యంబునఁదులతూఁగు నీవేమాకోరికలు దీర్పకున్న మాకును తెవ్వరుదిక్కు? చూడు,

మ॥ అలకాధీశుని పెన్నిధానములలో ♦ నబ్జాననుండేర్చి కుం
తలనీలంబుల నేత్రపద్మముల దం ♦ తశ్రేణికుందమ్ములన్
గళశంఖమ్మున నాదటచ్ఛపములన్ ♦ గైసేసి మావంటి య
ర్థులఁబ్రోవంగిల దానిఁజేసెదన ♦ నేర్పుంజూపి నీరూపమున్

మా స—పల్లవపల్లవా! నన్నుఁబ్రోవఁగల కాంతానిధానంబులు వేనవేలున్నవి.

వసం—ఎందఱున్న నేమి? నీవంటిదొరకుటయు నీతని కింతదనుక లభింపలేదు.

మా స—అయ్యో! నేనుమాత్ర మెంతపాటిచక్కనిదానను?

మా కృ—బాలా! ఆలాగనవలదు,

గీ॥ అంచమహేశునసంతమా ♦ మాఁర్వమట్లు
మోహనాంగి! చక్కఁదనమున ♦ నింతియుఁ ధాత
యారయ లేఁడయ్యెఁగాన నే ♦ మాఱలనిన్ను
బోలిన నెలంత సృజియింపఁ ♦ జాలఁడయ్యె

మా స—అయ్యో! మీకీయుపస్తుతిప్రశంస యేటికి? యేకాంతమున నున్న పరకాంతాజనమును మీరింత చనవుఁ జులుకఁజేసి మాటాడుచున్నారు. ఇది మాగౌరవంబున కింతయుఁ దగని పవిత్రవన్త గదా.

మా కృ—ప్రియసఖీ! నీవు నాకుఁ జిరపరిచితురాలవే కాని పరకాంత వెట్లగుదువు? చూడు,

చం॥ పిలిచినఁగూరుచుండినను ♦ నిద్దురవోయినఁగల్వరించినన్
బలికిన, వాసిసిన్ మనము ♦ నన్నసతమేయువతిన్ దలంచి ని
శ్చలవులకాంకురప్రకట ♦ సాత్త్వికచేష్టలతో రమింతునో
యలచెలి వామనోహరి ♦ యోహృదయేశ్వరి పీవులాతి వే?

కావున నాకెంతయు స్వతంత్రురాలవే.

వసం—కామినీ! యింతనమ్మకముగాఁ జెప్పుచున్నప్పుడు నీవతనిని నవశ్యము చేపట్టవలసినదే.

మంజు—భర్తృదారికా! నిజమేనమ్మా! ఈతఁడు నీకు తగినవాఁడే

మా స—మంజువాణీ! నిన్నెవ్వరిచ్చట రాయబారములు నడుపుమనలేదు గాని యూరకొమ్ము.

మా కృ—ప్రేయసీ! నిష్కారణముగా మంజువాణిపై నేలకోపగించెదు? దాని రాయబారములతో నేమిపని? చూడు,

చం॥ తడవులనుండి మన్మథుఁడె ♦ తానయి లేఖ దిరాయబారముల్
కడకిటు నన్ను నీదునను ♦ ఖంబు నకంపెనుగాన, నాకు నై
నుడివితి లోనికోరిక, న ♦ నూ మతిఁ యూఁ అసికొట్టకింతకున్
గడగిన మధ్యవర్తియగు ♦ కాముని జుల్కనఁ జేసినట్లగున్

వసం—ఓకాంతా! మన్మథునితోఁబాటు నేనుగూడ మీకిరువురకొక మధ్యవర్తినై నామాట నీవు బొత్తుగాఁ దీసివేయరాదు.

మా స—గోపాలా! నేను కాముని జుల్కఁ చేయుటకాదు కాని నీవు నామూలమున నీభార్యలందఱిచేఁ జుల్కనయి పోదువు.

మా కృ—నీ విట్లనుటచే నేను మఱింత చుల్కనగుచున్నాను

మా స—ఎవరిచేత?

మా కృ గీ॥ తరుణి! నీచేయు నీయనా ♦ దరము చేత
ముక్కు నన కోపరసముంచి ♦ ధిక్కరించు
చెలికవిలుకాని ప్రోదిరా ♦ చిక్కుచేత
నలుకఁగన్నట్టి నేయుకో ♦ యిలల చేత

మంజు—ప్రాణసఖీ! ఇంతగా బతిమాలుచున్న యీగోపాలదేవుని నీవు నిరాకరించుట మిక్కిలి విరసముగా నున్నదే

మా స—చాలుతే నీవు మహాసరసురాలివి దొరికినావు.

మంజు—పోనీ నాకెందుకే నీగొడవ నీవేమైనఁ జేసికొమ్ము నేఁబోయెదను
[నిష్క్రమించును]

వసం—మిత్రమా! నేనుగూడ నిక్కడనున్నచో సిగ్గుచే నీవు గతిమాలినకొలంది నిలువ

యుండిన కటికబియ్యపు రొట్టెవలె నీబిస బిగిసికొనిపోవుచున్నది. నేఁబోయెద నీవుమాత్రి మీమెసెట్టైనఁ దక్కించుకొనుము. వేసారకుము. ఏమన,

ఆ వె॥ కాముకునకు నేమి ♦ గర్భాశునున కేమి
విసుగుసిగ్గు నున్నఁ ♦ బోనఁగి దెంకు
కార్యమైనదాకఁ ♦ గాంతచే దాతచేఁ
దట్టులెన్ని యైనఁ ♦ దినవలయును

(విస్మయ)మీరొండొరుల నిక్కపుఁబంపు రూపములు కనుఁగొనుదాక నేనిక్కడనుంటినా యారక్కసిముండ గొడుకు నన్ను గుటుక్కున మ్రింగివేయును కావున నేఁబోయి మాకృష్ణునకు వీరివార్త యెఱింగించెదను. (నిష్క్రమించును)

మాస—మంజువాణీ! పోకుము. నేనును వచ్చుచున్నాను.

మాకృ—(చేయిఁబట్టుకొని) ఓసి కఠినురాలా!

చ॥ సరసతచేత నందనుక ♦ సాగితి మేలిమిలేక పోయె నిం
కిరమరమూరి నీనుమధు ♦ రాధరసారసుధారసంబులన్
స్మరశరతాపదాహమును ♦ మానిచి తేల్చవదాక నేనునీ
చరణసరోజముల్ విడువ ♦ చాలరో! మన్మథునానతప్పినన్

(కాళ్ళపైఁబడును)

మాస—(తనలో) ఈకృష్ణుని గాటమైనవ్యామోహమున ముంచి నామాయాజాలమునఁ బడసైచితివి. వీనియొద్దనుండి శ్యమంతకము సంగ్రహించుట కిదియే తగినసమయము. మాయలమారియైనకలంబరాసురుండెంతకుఁజాలఁడు. (ప్రకాశముగా) గోపాలకృష్ణా! అస్వతంత్రురాలవయిన నన్ను నీవింత మోహిపెట్టిన నేనేమి చేయఁగలను?

మాకృ—నీ వస్వతంత్రురాల వెట్లయితివి?

మాస—మాతండ్రి సమ్మతి నాకు లేదుగనుక

మాకృ—నాకప్పుడయి మీతండ్రి యన్యథాయోచింపఁడే

మాస—శ్యమంతకంబిచ్చిన యెడల

మాకృ—శ్యమంతకంబిచ్చియే తీరవలయునా?

మాస—నీవు నన్ను వివాహమాడియే తీరవలయునా?

మాకృ—అవును.

మాస—అలాగైన నిచ్చియే తీరవలయును.

మాకృ—[తనలో] నేను గోపాలకృష్ణుని రూపమువవచ్చినను నీసాత్రాజితి నన్నింకను కృష్ణాఁతకమపేక్షించి యుపేక్షించుచున్నదే. ఇప్పుడేమి చేయను యిట్లని చూచెద, (ప్రకాశముగా)

గీ. వెలఁది! గాంధర్వవిధినన్ను ♦ బెండ్లి యాడి
మొదట నాకోర్కెఁ దీర్పుము ♦ పిదప మణిని
నచటనుండిన నేఁగిణే ♦ యుంచి తెచ్చి
యింతి! నిన్ను బరిగ్రహి ♦ యింతు నిజము.

మాస—అదియే పనికిరాదు.

మాకృ—(కోపముతో) ఛీ! ఛీ! బ్రతిమాలుచున్న కొలఁది నీవు మఱింత యవినయము చూపుచున్నావు. ఇప్పుడు నీకడ్డము వచ్చువారెవరో చూతము. నిన్నీశతధ న్వుఁడు (అపవారించి) ఈకృష్ణుఁడు రక్షించుకొనక మానఁడు. (అని పట్టుకొనును.)

మాస—ఏమిది! శతధన్వుఁడనుచున్నాఁడు. వీఁడు శతధన్వుఁడా యేమి? (ప్రకాశముగా) ధూర్తుఁడా! మణిమాట యటుంచి తొలుత నీవెవఁడవో చెప్పుము?

మాకృ—[తనలో] ప్రియాదర్శనమున నోరుజారి నాపేరు చెప్పకే చెప్పితిని. ఇప్పుడింకను నాకిచారమేల [ప్రకాశముగా] ఓసాత్రాజితీ! నేనెవ్వఁడనైన నీకేమి నిన్ను మాత్రము నేను విడువను.

మాస—అటు గాదు. నీవు కృష్ణుఁడ వేయైనచో నేను నిన్ను వివాహమాడను.

మాకృ—ఎందుచేత?

మాస—నాకాతనిపై ననురాగము లేదు.

మాకృ—ఆలాగయిన కృష్ణుఁడను నేఁగాను మఱెవ్వరిని వివాహమాడుదువు?

మాస—నాకు శతధన్వునిపై ననురాగము మెండు.

మాకృ—[తనలో] తొత్తుకూఁతురు కళావతి యీసాత్రాజితికిఁ గృష్ణునిపై ననురాగము కలదని యబద్ధములు చెప్పినదేటికో? ఇప్పుడు నాపేరు చెప్పినయెడల నీమె నన్ను చేపట్టక పోవునా? ఓసాత్రాజితీ! నేను నీకు నిజము చెప్పనా?

మాస—చెప్పుము.

మాకృ—నేను నిజముగా కృష్ణుఁడను కాను.

మాస—మఱెవ్వఁడవు.

మాకృ—నీకెవ్వనిపై ననురాగముగలదో యట్టి శతధన్వుఁడను యింక నన్ను నాద రింపుము.

మాస—అలాగయిన నేను సత్యభామనుకానే.

మాకృ—మఱియెవ్వతవు ?

మాస—మఱియెవ్వఁడవనుము.

మాకృ—త్వరగా చెప్పుము. ఎవ్వఁడవు?

మాస—నీప్రియమిత్రుఁడను శంబరాసురుఁడను.

మాకృ—అయ్యో! యీ తమోసము వాటిల్లినది. మిత్రమా ! శంబరా ! నీవీసత్యభామా రూపమున నెప్పుడిక్కడకు వచ్చితివి.

మాస—నేనెప్పుడువచ్చిన నేమిగాని నీవింతకు సత్యభామతో మాటాడితివా ?

శత—నీతోడనే మాటాడితిని.

శంబ—అయ్యో! మనము త్రవ్వినపల్లమున మనమేపడితిమి. ఇది నిక్కముగాఁ గళావతిచేసిన పొరపాటు.

శత—కళావతి యేమిచేయఁగలదు యింతకు నాయదృష్టమీపాటిగానున్నది. ఇంకను మనకీ పగటివేషములెందుకు? నీమాయవిద్య నుపసంహరింపుము.

శంబ—(అట్లుచేసి) అదె వచ్చునది కళావతికాఁబోలు.

కళా—(ప్రవేశించి) నేనుచేసిన సహాయమునకు మాశతధన్వుఁడేమి బహుమతి చేయునో అనుకొని శంబరునితోఁగూడ నిక్కడనే యున్నాఁడు [సమీపించి] అయ్యా శతధన్వుఁడా ! నీవిషయమై నేనెంత శ్రద్ధతోఁ బనిచేసితిని సత్యభామను నీ యొడిలోనుంచితినిగదా ! మఱి నాకానుక మాటచెప్పుము.

శత—ఓసీ ! రాలుగాయీ! యేడ్చువానిని మఱింతయేడ్పించుచున్నావు. నీవు నామొగమున పెద్దబండఁ గొట్టితివి.

కళా—ఏమయ్యా! అట్లనుచున్నావు?

శత—ఇదివరకయిన నవ్వులాటలు చాలునమ్మా. కృష్ణుఁడెక్కడనున్నాఁడు?

కళా—ఇప్పుడే శ్యమంతకాన్వేషణమునకయి బయలుదేరి పోవుచున్నాఁడట.

శంబ—అట్లయిన మఱియొక యాలోచనము చెప్పెదరమ్ము.

(అందఱు నిష్క్రమింతురు.)

ఇది ద్వితీయాంకము.

సాత్రాజితీయము

తృతీయాంకము.

రంగము—అరణ్యము.

(అంతటఁ గృష్ణుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

చ. నిలయములున్ బురంబులవ ♦ నీధరదుర్గములున్ నికుంజముల్
కోఁకలు పక్కణంబులు ని ♦ శాంధపుఁ జెక్కిలిగాండ్రగూడెముల్
గలయఁ జరించి వెదకితి ♦ గాని మణిన్ గన నైతి నెత్తఁ జే
తులనిటువోయియే మొగముతోఁ ♦ బ్రియురాలినిఁ బల్కరించెదన్.

మరియు

చ. ఎదిమెట్టులైనవచ్చెద సు ♦ మీ నలకేయని చేతగాని వ
ట్టిదొరతనంపుసీటు బ్రిక ♦ టించితి నెచ్చెలియొద్ద నేఁటికో
క్కదినము మాత్రమే కొఱఁత ♦ గాగడు వేగము మెంత పట్టినో
గద మఱి రెండుమాసముల ♦ కాలము నీనయితిన్ నెంతకున్.

అయ్యో! ఆకామిని నామీఁదఁగల ప్రేమాధిక్యముచేఁ దన్నుమఱచి నేమో యనికదా యీముక్తాహారమును నాకొసంగినది. అట్టి నాప్రాణసఖికి నేనెంత యాశాభంగము గలిగింపవలసివచ్చె. (ముక్తాహారమును జూచి)

క. ముక్తాహారమ! నాకై
ముక్తాహారము గఁ బూవు ♦ బోఁడి కృశించున్
శక్తించరాదిఖలులు కు
యుక్తిం జెలినేమిజేసి ♦ రో యాలోచన్.

గీ. కాంత! యీ క్రూరమణిమాలి ♦ కా! దురంత
పాతకుఁడ నిన్నుఁ జెఱిచెడ ♦ బాపినాఁడ
దగ్గఱనె యున్న సకియె ♦ తాపమందు
గొంతవడి కేఁ యుంబంచు ♦ కొందువుగద.

ప్రసేనుని జాడ నీయరణ్యమంతయును నన్వేషించితిని పురంబునకు మఱలెదను. నా టవచ్చిన పరిఁవ మెంతదూరమున నున్నయదియో? (అని నడిచిచూచి) ఎవ్వని దేహము! పోల్పనైనను వీలులేకుండ కరచరణంబులు నక్కలచే నూడఁబెఱుకం బడినవి ఏమిది! యిచ్చట హేమకంకణము లగపడుచున్నవి ఇవి తప్పక ప్రసేనునివే. అహో! ఇదియేమి చేరువ నొకసింహశవంబు గానఁబడుచున్నది. యీ సింహమే ప్రసేనుని వధించి యుండునా? అలాగైన నీసింహమును వధించిన బలశాలియెవ్వఁడో? ఎట్టయెదుటఁ గనుదీర్ఘమయిన కొండదఱియొకటి నేత్రగోచరమగుచున్నయది. అహో! యీపర్వతరాజ మెంతమనోహరముగానున్నది.

గీ. చఱులఁ జెంబసిఁ డొనదొనన్ ♦ జారుచున్న
సన్న సెలగేటితో నొప్పు ♦ శైలరాజు
కరము పైఁబడి మదవారి ♦ గురియుచున్న
చండవేదండవిభుతోడ ♦ సాటియగును.

మఱియు

క. ప్రవిమలగైరిక ధాతు
చ్ఛవిచేతఁ జిరగ్నరగ్న ♦ సానుతతుల నీ
యవనీధరము రహించెన్
మెఱుపులన్ వారిచాపయుక్ ♦ మేఘము వోలెన్.

ఇందిరము నిక్కొంచు సత్త్వముల యావాసముఁ గాఁబోలు నగపడుచున్నది. యింకా ద్వారముతో చూచెదను. ఓహో! యిదియొక గుహాకాంతిలోలను ఇక్కందరం బాటవి కచోరల సురక్షితమైయుండునా? (ప్రవేశింపఁబోయి) గాఢాంధకారబంధురంబై యిక్కందరంబు దురవగాహముగానున్నదే!

గీ. ఖలజనుని చిత్తమునఁ బోలి ♦ ఘనతమఃప్ర
పూర్ణమై రాత్రిచరవార ♦ సంకులమువసతి

యడుగుచు లంకాపురంబునఁ ♦ దగిన యట్టి
కందరం బేదికిం జన ♦ కందరంబు॥

(మెల్లఁగా నడచుచు) నడిచినకొలంది వెలుతురుగానవచ్చుచున్నయది ఆహా! యిదియొక దివ్యభవనమువలెనున్నయది ఈగుహారంబున నెవ్వఁడో భాగ్యశాలి కాపురముండనోపు ఇదిగో నిచ్చట మణిడోలిక త్రేలాడుచున్నది. ఆహా! యిదియే శ్యమంతకమాణిక్యము (పరిగ్రహించి) ధన్యోస్మి యెవరిది యూవంకనుఁ బరువెత్తుకొని వచ్చుచున్నయది.

(ప్రవేశము దాసి) ఎవరయా నీవు ఇచ్చటిమణియేది? నీవు దొంగవలెనున్నావే. అయ్యో జాంబవంతా! (అని పరుగెత్తును)

కృ—(తనలో) ఈగుహ జాంబవంతునిదా!

[పిమ్మట జాంబవంతుఁడు కోపముతోఁ బ్రవేశించును.]

మ॥ తులువా! యెవ్వఁడవీవు వేల్పులకునేఁ ♦ దుస్సాధ్యమై యొప్పినా
బిలముం జేరి హరించినాఁడవు మణిన్ ♦ వీరుండవే యైనచో
నిలువీ యింతట బాఱిపోక భయమున్ ♦ నిర్ఘాతపాతంబులో
దులతూఁగంగల నాదుముష్టిహతినే ♦ తూలింతు నీప్రాణముల్

కృ—భల్లూకేశ్వరా!

గీ॥ అడచిపడకుము నీకట్టి ♦ యదనఁ జేతఁ
బడుటకితఁ డంతపాటిదు ♦ ర్బలుఁడు గాఁడు
పరధనంబు హరించిన ♦ పాపకర్మ!
నిలుము నీప్రాణధనముల ♦ నేహరింతు

జాంబ—మాతో నిర్భయముగా మాటాడుచున్నాఁడవు నీవెవఁడవురా? పరు, నదూ పరధనమేమి! స్వధనమేమి?

మ॥ ధనరాజ్యంబులు బాహువిక్రమబలా ♦ ధారంబులై యుండునో
కన్నిచెంతన్ స్థిరతన్ వసింపవవి సం ♦ గ్రామంబునన్ భద్రమై
వ్వనిదో వానివి నీవినావనెడు దు ♦ ర్భ్రాంతిన్ బడన్ బోకు దీ
యరిలో నన్ను జయించితేని మణి నీ ♦ దారమ్ము దేనై నచోన్.

కృ—ఏమిరా! చోరశిఖామణీ! నీకో శాస్త్రపాండిత్యమంతయు నీకృష్ణునియొద్ద జల్లడించు చుంటివి.

జాంబ—ఓహో! కృష్ణుఁడవనీవేనా! అందులకేవను చోరశిఖామణియని దూషించితివి కాని,

క౦॥ ఏకీ వ్రేపల్లెకురా
పోదము వానరిత్రవాద ♦ ములతో నేమిరా?
నాదొంగతన మదేదో
నీదారిన మేదొయుచట ♦ నిర్ణయమగుఁగాక

ఉ॥ గోపసతీమనోధనము ♦ గొల్లగఁగొట్టితినో? తదీయపుం
గాపురముల్ హరించితినొ ♦ కమ్మనికాన్కలఁజూరలాడితి? యే
దీ పరికించి తెల్పుమొక ♦ టేనియునాయెడఁగానిచో వృథా
రోపితయట్టులాడిన జ ♦ నౌఘము మెచ్చునె? నమ్మవచ్చునే?

కృ—భల్లూకపతీ! చాలునీవాచాలత్వము అపక్రమంబులగు మాలీలావిక్రమంబులు మృగప్రాయుఁడవైన నీవెఱుంగుదువు.

జాంబ—నేనెంత మృగప్రాయుఁడనయినను నీవిక్రమంబుల నెఱుంగకపోలేదు. వినుము.

సీ॥ అడలుచుండఁగఁ బట్టి ♦ యామదానివధించి
ప్రబలినాఁడవుగదా ♦ బాహుశక్తి
చదవురూపు చేఁబుచ్చు ♦ శకటము విదళించి
వివరించితివిగదా ♦ విక్రమంబు
చిఱుతదూడలను మ్రిఁగు ♦ చీకుఁగొంగను జంపి
చాటినాఁడవుగదా ♦ శౌర్యపటిమ
కనవుమెనవుఁ బట్టి ♦ మసలిమొద్దును జంపి
మొనఁగినాఁడవుగదా ♦ లసితకీర్తి

గీ॥ గొల్లజుల్లాఁడ్రయిండ్లలోఁ ♦ గొల్లఁగాను
బాలుపెరుగుమున్నాదిత ♦ ద్భాండములను
బగులఁగొట్టినసద్భుజా ♦ బలుఁడవీవు
నిన్నెఱుంగకపోలేను ♦ వెన్నదొంగ!

కృ—ఓరీ పరనిందాపరాయణా!

కం॥ చీమలదోమలఁ బోల్చెదు
నీమగటిమిమాత్ర మేమి ♦ నెగడినదోరీ
నీమాటలేల? పద రణ
భూమికి నదె నిర్ణయింతమఁ ♦ బో మనబలముల్.

జాంబ—ఓరికృష్ణా! మాటిమాటికి యుద్ధము యుద్ధమని మొఱయుచున్నావు. యుద్ధమన నేమని నీతలంపు?

సీ॥ గొల్లయిల్లాండ్రతో ♦ నల్లాపములుగావు
సమరక్రియాప్రసం ♦ గములుగాని
తరుణాంగుళీన్యాస ♦ మురళీరవముగాదు
సమదోగ్రసింహనా ♦ దములుగాని
చెలువుఁ జెక్కిళ్ళపై ♦ నెలవంకలివిగావు
తనువుసించెడు బాణ ♦ తతులుగాని
మొనవగాఁగడుపార ♦ మిసిమిముద్దులుగావు
నిష్ఠురంబగుముష్టి ♦ నిహతిగాని
గీ॥ కొమరుటావుల యంభార ♦ వములుగావు
సమద మాతంగబృంహిత ♦ చ్ఛటలుగాని
బాలికాపాళికాజల ♦ కేళిగాదు
వాలుగండ్రదండ్రతో రణ ♦ కేళిగాని

కృ—ఓవృద్ధభల్లూకమా!

ఆ॥ అవయవంబులెల్ల ♦ నవసి నెమ్మనిలో
సంధిబంధములును ♦ సడలిపోయి
వయసు నచ్చెగాని ♦ వాఙ్మాత్రశౌర్యమ్ము
చావదింక మెచ్చఁ ♦ జనునె నిన్ను॥

జాంబ—కృష్ణా! యేమన్నావు? నాదివాఙ్మాత్రశౌర్యమా! భుజశౌర్యము కాదేమి?

శా॥ ముష్టాముష్టిగ నీవునేనుగుత్తిగాఁ ♦ బోరాడుచో విక్రమా
వష్టంభంబునఁ బట్టినీదుచరణ ♦ ద్వంద్వంబు చక్రిక్రి ద్రు

బుష్టిం గిట్టునఁ ద్రిప్పి రాతను శిరం ♦ బున్ గొట్టుచో నీకువి
స్పష్టం బాభుజశౌర్య మో మఱి వచ ♦ శ్శౌర్యం బానాదారయన్॥

కృ—జాంబవంతా! అప్పుడు నీభుజశౌర్యమును లోకులు మెచ్చరే పోరు

జాంబ—మూర్ఖా! ఒకరు మెచ్చవలసిన పనియేమున్నది?

శా॥ రక్షస్సైన్యముఁ జొచ్చి మున్ను భుజద ♦ ర్పంబేర్పడన్ గాళ్లతో
విక్షేపించుచుఁ జేతులన్ జరచుచున్ ♦ వీరావళిన్ దున్ముచో
సాకేతాద్విష్ణుఁడు రాముఁడే నను భళీ! ♦ శాబాసనెన్ నీవున
న్నాక్షేపించిన నేమి? మెచ్చిననునే ♦ మౌ? వల్లవీపల్లవా!

కృ—ఆక్షేపించుటకుఁగాని మెచ్చుటకుఁగాని యిప్పుడెట్లు వీలగును సంగర రంగంబున మనయిరువుర భుజబలంబుల తారతమ్యంబులఁ బరీక్షించినప్పుడుగదా!

జాంబ—అట్లయిన నిప్పుడే యుద్ధభూమికి నడువుము. (అని చేయిఁబట్టిలాగికొనిపోవును)

(పిమ్మట ఘుండపాలుఁడు ప్రవేశించును)

అక్కటా! యిల్లు వెడలినప్పుడు తప్ప కృష్ణుని జాడయే కేఁజాలనైతి. యీగుహలో నుండి కృష్ణుని కంఠస్వరము మాత్రము వినఁబడుచున్నదిగాని పోయి మాచెదనన్న నావంటి వాఁడొంటిగాఁబోవదగినది కాదు. ఈసమాచారము పురంబులోని పెద్దలకెఱింగింతును. (అని నిష్క్రమించును)

(పిమ్మట కృష్ణ జాంబవంతులు ప్రవేశింతురు)

జాంబ—కృష్ణా! ఇంక యుద్ధప్రక్రియ చాలును,

శా॥ విద్వేషంబునఁ జేసి యింతదనుకన్ ♦ వెన్నాడి పోరాడ న
న్మద్వీర్యంబడుగంటె నోడితి జయిం ♦ పన్ జాలనిన్నింక సా
కేతాద్విష్ణుఁడవు నీవు కానియెడఁదాఁ ♦ కన్ జాలునన్నేఁడు? పా
దద్వంద్వంబుల వ్రాలినాఁడ నికనా ♦ దౌరాత్మ్యమున్ సైఁపుమా॥

కృ—జాంబవంతా! మనభుజబలంబుల తారతమ్యంబిప్పటికైన నీకు బోధపడినదా!

జాంబ—స్వామీ! చక్కఁగా బోధపడినది

సీ॥ భువనసంతతి సృజిం ♦ ప విరించు మెవ్వాని
బొడ్డు కెందామర ♦ పురుటిపాప

సిరులిచ్చిరక్షించు • తరళాక్షి యెవ్వాని
పేరురంబున కర • విందమాల
విశ్వపావనమై • వినువాక యెవ్వాని
యడుగుఁదామరలోని • యలరుఁదేనె
భూభారమువహించు • భోగీంద్రుఁడెవ్వాని
పడక కేర్పడినట్టి • పట్టుపాన్పు
గీ॥ సురలనదిరించి వేల్పుటో • గిరముఁగొన్న
పక్కిరాయఁడెవ్వానికి • నెక్కిరింత
విశ్వమయుఁడై నయామహా • విష్ణువీవ
దేవదేవ!యనంతకీ • ర్తిప్రభావ!
మ॥ మనువంశంబున భూధరంబుదొలగిం • పంబుట్టి, ధర్మప్రవ
ర్ధనకీర్తిన్ ధరణీసుతన్ గొని, సుమి • త్రాపుత్రుతోఁగానకున్
జనకాజ్ఞం గొనియేగుదెంచి, ఖరర • క్షస్సంఘమున్ దున్మి మా
కనుకూలించిన రాఘవేంద్ర! గుణసాం • ద్రా! నిన్ను ధ్యానించెదన్
శా॥ సుగ్రీవప్రముఖుల్ బలీముఖులు నీ • చున్న నమ్రాదంచు నే
కగ్రీవమ్మగనాడిన్ గృపణర • క్షాదీక్షఁజాటింప భీ
తిగ్రస్తుండగువైరితమ్ముఁశరణా • ర్థింబ్రోచు నిష్కారణ
వ్యగ్రోదగ్రమహాధీరరాఘవవర • బ్రహ్మంబు నన్నేలుతన్
మ॥ అరుణాంభోజవిలోకనోగ్రిమును బ్ర, • త్యాలీఢపాదంబు రౌ
ద్రిరసావేశమహోట్టహాసవికటో • గ్రిభ్రూవిలతాబంధన
త్వరితంబుల్, దశకంఠలుంఠనపటు • బ్రహ్మాస్త్రసంధాన ధూ
ర్ధరమో నాయుచవీరరాఘవవర • బ్రహ్మంబు నన్నేలుతన్
[అని నమస్కరించి]
పురాణపురుషా! లీలామానవ విగ్రహుండవైననిన్ను దొంతిం సాక్షాద్విష్ణువనియెఱుం
గక గర్వాతిరేకంబున నపరాధం బొనర్చినందులకు నన్ను క్షమింపవలయును.

ఇదిగో మణితోఁగూడ నాకుమారీమణియైన జాంబవతినిగూడ నీకుసమర్పించు చున్నాఁడను పరిగ్రహించి నన్ననుగ్రహింపవలయును.

కృ—భల్లూకపతీ! సఖ్యమే గాక నేఁటినుండి మాఁ చుట్టరికముగూడ లభించినందులకు సంతోషించితిని.

గీ॥ ధీరమతివీవు రామావ ♦ తారమందు
గపులతోఁ బాటునాచెలి ♦ కాఁడవైతి
పోరి యిప్పుడు కృష్ణావ ♦ తారమందు
గన్నియనొసంగి నామామ ♦ గారివైతి॥

మామా! నన్నొక్కమారుగట్టిగాఁ గౌఁగిలించుకొనుము. నీశరీరంబిప్పుడు వజ్రశరీరం బయ్యెను. మణితోడను నీకుమారీమణితోడను బ్రయాణమయ్యెదను. నాకు సెలవిమ్ము.

[ఆకాశమున] కృష్ణా! నేను దేవదూతనగు గంధర్వుండను క్రూరుండగు నరకాసురుం డమరావతీపట్టణమెల్ల ముట్టడించి పూజ్యులగు శచీదేవిగారిఁ జాలం తెఁబెట్టి చిరకాలము స్తంభమున నమృతసంభమునుఁగొని యిదపోవుచున్నాఁడు. దీనజనబాంధవుఁడవగు నీవు దేవకార్యమున నప్రమత్తుఁడవై వర్తించినంగాని సుధాసంభము దక్కనేరదు దేవా! త్వరపడుము త్వరపడుము.

కృ—(తనలో) నిప్పుడేమి చేయుదు? ప్రియురాలగు సాత్రాజితికి నేఁడివగకుండు గడచిపోయినదిగదా. నాకై యాకామినియెంత పరితపించుచున్నదో? ఏది యెట్లయినను దేవకార్యమనివార్యము. పరోపకారార్థము స్వార్థత్యాగమొనరించినవాఁడేగదా ధన్యతముఁడు (ప్రకాశముగా) దేవదూతవగునో గంధర్వా! ఇదిగో నేనువచ్చుచున్నాఁడ మీరిఁక జడియకుఁడు. మామా! నేను తిరిగి కొలఁదినాళ్ళకేవచ్చి నీకుమారింగొనిపోవుదు. ఆలస్యమయ్యెనేని నీవ మాపురంబునకు నీసుతం దోడ్కొనిరమ్ము. సెలవుగైకొనెద.

జాంబ—కృష్ణ ! [illegible] వృసుమా

కృ—ఎన్నటికిట్లు తలంపకుము (నిష్క్రమించును)

జాంబ—నేఁడుగదా నాజన్మము సార్థకంబయ్యె (నిష్క్రమించును)

♦ఇతి తృతీయాంకము♦

సాత్రాజితీయము

చతుర్థాంకము.

[మంజువాణి పూలపుట్టికతోఁ బ్రవేశించుచున్నది.]

"మంజువాణీ! నేఁడుసాయంకాలము నామనోనాథునకు శుభంబుగా దుర్గాపూజ నిర్వర్తింపవలయును నీవుద్యానవనమునకేగి మందారవకుళచాంపేయాదికుసుమంబులఁగొని కళావతితోఁగూడ సత్వరముగరమ్మ" అని భర్తృదారిక చెప్పినది కదా నేను త్వరపడవలయును, కాని యిప్పుడు కళావతికై యెక్కడ వెదకుదును. ఎందులకో యెప్పుడాపాపకు కతధన్వునితో దానికి గుసగుసలు. ఏమైన నేడ్చికొనవమ్మా నాకేమి నేను నాపనిమీఁదఁ బోవుదును.

(కళావతి యీవలప్రక్కనుండి ప్రవేశించి)

ఏమే మంజువాణీ! ఎదుటనున్న నన్నులాంటి మాటాడకయే పరువెత్తుచున్నావు. ఇంతలోనే యైశ్వర్యము వచ్చినదఁటే?

మంజు — నాకేమియైశ్వర్యమురాలేదే పనితొందరమీఁదఁబోవుచు నిన్నుజూడనయితిని.

కళా — అంత పనితొందర యేమివచ్చినది?

మంజు — నేఁడు సాయంకాలము దుర్గాపూజకై పూలఁదెమ్మని భర్తృదారిక చెప్పఁగా నుద్యానవనమునకేగుచుంటిని. నిన్ను బిలుచుకొని రమ్మని చెప్పినది. అదృష్ట వశమున వెదకనక్కరలేకుండ నిక్కడనే దొరకితివి పోవుదమురా?

కళా — (స్వ) ఓహో! కృష్ణసమాగమునకై కాఁబోలు నిప్పుడీ దుర్గాపూజ. ఈవిషయము శతధన్వుని కెఱిఁగించిన నతఁడేమయిన నుపాయమునచే నీపెను దక్కించుకొనునేమో. (ప్రకాశముగా) మంజువాణీ! నీవు పోయిరమ్మా. నే నిప్పుడే మిమ్ముఁ గలిసికొనియెదను.

[ఇరువురు నిష్క్రమింతురు]

(ఇది ప్రవేశకము)

[అనంతరమున సాత్రాజితి మంజువాణితోఁ బ్రవేశించుచున్నది.]

సాత్రా—మంజువాణీ! దుర్గాలయమునకు దారిఁదీయవే.

మంజు—భర్తృదారికా! ఇటు యిటు.

సాత్రా—ఏమే! చేఁటిదినము గూడ గడచినట్లే కదా? ప్రియుఁడింకేమియచ్చునే?

శా॥ లలనా! యెక్కడనున్న వాఁడో ప్రియుఁడే లారాఁడో? యెందేనియున్
గలయందిమ్మరి వేసటన్ మణికినై గాసిల్లెనో లేనిచోఁ
బాలయుల్కంబచరించి నాథునివాసం బున్ దిప్పెనో భైమి, హా
కలకాలంబిటు చింతతో జరుగ సౌఖ్యం బెన్నఁడే నాకికన్?

మంజు—సెచ్చెలీ! అధైర్యపడకు నీపై వలపులేక యతఁడింతకాలము మసలలేదు. కాని మణికై యెవ్వరో యొకానొక బలవత్కారణమున నతనికి రాను దీరిక లేకుండ వచ్చునని నే నూహించెదను.

సాత్రా—మంజువాణీ! నీవును నావలె బట్టివెట్టి బాగులదాననే సుమీ కుదుము చేతికిచ్చిన పండుగయని యెంచుదువు. ఇంతకు నేనెంత పాపాత్మురాలనైతినే!

ఉ॥ అక్కట! చేలనే వలపు లాఁచినిఁ వో వెలియైతిఁ గాక, నా
దిక్కనరాతఁ డేటికి రఁ డెంచు? మణిం గణియింపవానికే
మక్కువ? యింతగా మసలు నావలపున్న ప్రియుండు? బాగుబా
గొక్కటె కాపురంబునకు నవ్వెరులూరిన దక్కనేర్చునే?

మంజు—సెచ్చెలీ! నీతో నాఁడింతయనుఁ గనుక మాటాడి మణిపట్టులేక గణియించి తెత్తునని పెక్కుబాసలిచ్చి ముక్తాహారమును వలపుఁ గానుకగాఁ బరిగ్రహించి యేగినవాఁడు నిన్ను మఱచునటే?

సాత్రా—అక్కటా! ముక్తాహారపు మాట స్మరణకుఁ దెచ్చి నామనస్సు మఱింత కలఁత పఱచితివి గదా. (ముక్తాహారము నుద్దేశించి)

మ॥ తరుణీ! నీవె యదృష్టశాలినివి ము క్తామాలికా! గోపికా
వరశృంగారకళోపగూహనము నెం భాసిల్లి హైమాంబుజా
కరగంధాఢ్యుల సన్మదీయుల నుదో గక్రాంతి సంతావదు
ర్భరమున్ బాసి కృతార్థతన్ గుణవతీ ప్రాణప్రియుం గాంచితే॥

మంజు—సెచ్చెలీ! ఊరడిల్లుమూరడిల్లుము

సాత్రా—ప్రాణసఖీ! నాకూరటజనించుటెట్లు. ఈయుద్యానమున నెక్కడఁ జూచినను బ్రాణిలోకమెంతసంతోషమునఁ దమజీవయాత్ర గడుపుచున్నదో చూడు.

సీ. వెలిదమ్మిమొగ్గమొదలం • బెనవైచికొని కన్న
        లరమోడ్చి చెలిని కేకు • నంచదోయి
మావిలేఁజిగురుఁద • మ్మలమొండొరులనోళ్లఁ
        గలిపి సేవించుకో • యిలలజంట
బొండుమల్లియపొదల్లో • మొనయందు జతిగూడి
        తేనెమోగిరమాను • తేఁటిజోం
కులుకుటొయ్యారంపుఁ • బలుకులఁ గ్రవకెల్ల
        సొంపారు పావురా • దంపతులును ॥
గీ॥ ప్రకృతితోఁ బంచుకొన్నవి • ప్రాపుచెల్ల
   ఘనఘుదాంపత్యసౌఖ్యంబు • లందుచుండ
   నకటకట! నాకు నాసౌఖ్య • మనెడుమాట
   దూరమైపోయెఁ గదనర • సీరుహాక్షి!

మంజు—ప్రాణసఖీ! నీకుసౌఖ్యపుమాటదూరముకాలేదుకదా! కనుఁ జేరువనే యున్నది.

పాత్రా—చెలీ! ఇదేమిమాట? నాప్రియుఁడు శ్యమంతకముకై పోయి యొకవత్సరముకంటె యెక్కువకాలేదఁటే?

మంజు—ఎక్కడిదే! ప్రియవిరహమునఁ గాలము నీకట్లు దుస్సహముగాఁ దోఁచుచున్నదికాని గడువుగడిచి వారముదినములకంటె యెక్కువకాలేదు.

పాత్రా—అక్కటా! గడువు గడిచియేపోయెనుగా! ఇంక నే జేమని జీవింతునే!

చ॥ గడువను తెప్పనూఁది ముదుఁ • గెంబడ కీవిరహాబ్ధి నానతో
   గడ చెదఁ బంచు నింతదనుఁ • గల్గె వెడసీనిని నిఁక నెవ్వఁడో
   పడతి! గతిం చెనాసయు; న • భంగురభంగవిఘాయొన్నా
   గడువను తెప్పయుం జెడితిఁ • గాఁ కడియూనలతోడ నేమిఁకన్ ॥

కావున,

మ॥ మనసా! నూసలఁ బొంచికొం మదపిఁచుం • పంగోకము కేశి
   మనిమోహించితిబెసిమాలి బహుకా • తాఁపీనాఁజానాసి సుం
   తి నిజంబావభిజాతగౌరవమెయు • న్నఁగ నీకు వైరాగ్యము
   న్గొనినూకృష్ణునియందెకా దఖిలమున్ • న్ఁగ నిన్నుపాఁగఁజెందుమా ॥

మంజు — భగవానుఁడైన కృష్ణునియందుఁగూడ నిస్పృహవైనచో నీవైరాగ్యమునకు ఫలమేమున్నది.

సాత్రా — పేరాసమండియూత్రిము పొందుచున్న ఫలమేమి చెప్పుము? ఆదిగాక స్త్రీయ కాంతాభోగ్యుఁడైనవాఁడు నాకెట్లు భోగ్యుఁడగును?

మంజు — చెచ్చెలీ! నీవూరక హతాశురాలవుగాకుము. నేనిప్పుడుకృష్ణునిమందిరంబునకేగి సమయోచితములైన వాక్యముల నాతని మనసుఁ గఱఁగించి నావెంటఁదోడ్కొని వత్తును ఇంతలో నీవు దుర్గాపూజ నిర్వర్తింపుము.

సాత్రా — ఓసి వెఱ్ఱిదానా! నీవేమికృష్ణుని దోడ్తెచ్చెదవేమి! ఎంతయునాలోచనముగఁ బల్కితివే! చూడు.

మ॥ సుమబాణంబులఁబోని నెచ్చెలులతో ♦ శుద్ధాంత కేళీవిలా
సములం దేలెడువానిఁ బోఁచుట తట ♦ స్థంబా? నీకెయ్యెనే
ని మదీయాంబకసీయవస్థ నెటువి ♦ న్నింపంగసాధ్యంబగుఁ
రమణీకోటి కెఱుంగకుండ? వలదీ ♦ ప్రారంభముల్ వ్యర్థమా

మంజు — చెచ్చెలీ! ఇంతయేమిందుకు? నేను సమయమెఱిఁగి కృష్ణునింగాంచి నీకతనినుండి ప్రత్యుత్తరముఁ దెచ్చినప్పుడు నన్ను "మంజువాణీ" యని పిలువుము.

సాత్రా — మంజువాణీ! నీయిప్పటిపల్కులను నమృతపుఁ జినుకులచే నాయాశాతిలక మాఱాకుచిగురుచున్నది. కావున నిప్పుడె యాకృష్ణునిమందిరమునకేగి వినయవినయముల నాతనిమనముఁగఱఁగించి యిట్లనుము. "కృష్ణా! నాయంతయనురాగమున మాచెలిఁ బలుకరించి మాఱుపలుకఁగమైనఁ జూపకుండుట నీయిట్టిరసికునికుదగునా? అయ్యో! మాసాత్రాజితి యవస్థయేమని నీకువక్కాణింతును!" అని మఱియు నిట్లనుము.

సీ॥ ఎలదోఁటలోనాఁడు ♦ దిలకించుటే మొదల్
కన్నారనిద్దుర ♦ గాంచదనుము
ఎవరేమిచెప్పిన ♦ యువిద నిక్కేకాక
యితరుననెవ్వని వరి ♦ యింపదనుము
సుదతి నీరాకకై ♦ మొదటఁదూఁచమునుండి
క్షణము యుగంబుగా ♦ గడపుమనుము
మదనాతపముచేత ♦ మఱఁగుమైదీవతో
నతివ యిప్పుడు నగ ♦ మయ్యెననుము

గీ. ఒడలుమాత్రింబె చెలిచెంత ♦ నుండెననుము
చిత్తమంతయు నీయందె ♦ హత్తెననుము
వలపు లేకున్నఁ గబురైన ♦ బంపుమనుము
బ్రదికియున్నది దానికే ♦ పశఁతి యనుము.

మంజు—ఇఁకఁబోవలెను; సెలవిప్పించు.

పాత్రా—పోయిరమ్మా. నీకుదారిలో శుభశకునము లయ్యెడుఁగాక. మఱల దుర్గాలయమున నన్నుఁ గలిసికొనుము.

మంజు—అలాగే. (పోవుచుండ)

పాత్రా—(మంజువాణింబిలిచి) ఇచ్చెలీ! పరసాగ్రిసరుఁడగు కృష్ణునితో నీవు సమయమెఱింగి మాటాడెదవుసుమీ!

మ. కనిపెట్టందగు నాథుమోముఁగనియే ♦ కార్యాంతరాసక్తుఁడుం
డెనో కోపంబుననుండెనో యతని నిం ♦ తీ! యంతినవ్వేళలున్
వినకుండన్ జెవిలోన నంతయు రసా ♦ విర్భూతి, శీఘ్రింబుగా
వినిపింపందగు నాయవస్థ బతికిన్ ♦ విజ్ఞప్తిమూలంబుగన్.

మంజు—అయ్యో! నాకిన్ని చెప్పవలయునఁటే!

పాత్రా—నీకన్ని యుండఁటిసియున్నను నాయపేక్ష చేనింత చెప్పితి. కోపింపకుము. పోయిరమ్మా. నేనొక్కతె నిక్కడనుండుటవని సందేహింపకుము కళాపతియిప్పుడే వచ్చును.

మంజు—(నిష్క్రమించును.)

పాత్రా—(స్వగతము) మంజువాణి తెలివితక్కువదిమాత్రముకాదు. కార్యము సాధింప నేనచ్చును. ఈమీఁది పేరుచేనిక్కడియుంజ నక్కడకుపోసి యీపాటికవ్వడే కృష్ణుని మందిరముఁ బ్రవేశించియే యుండును కాని, నేనెంత తెలివితక్కువ పనిచేసితిని!

గీ. హాలఁతి యటకేగి యేమేమి ♦ పలుకఁగలదొ
చెలియపలుకుల కతఁడేమి ♦ దలఁచునొక్కొ
వలపుగలిగిన నతఁడె రా ♦ వలయుఁగాక
పిలువఁబంచినఁ జులుకన ♦ పలుపఁడొక్కొ.

ఏమో యెట్లుకానున్నదో భారమంతయు మాతల్లి దుర్గపైనిడి దేవి కొలువఁబోయెదను.

(నిష్క్రమించును.)

[పిమ్మట నొకమూలనుండి కళావతి శంబరాసుర శతధన్వులతోఁ బ్రవేశించును.]

కళా—(దూరమునుండి సాత్రాజితింజూపుచు) శతధన్వుఁడుగారూ! అదిగో నీవలపు లదీవి సాత్రాజితి. ఇప్పుడామెయొంటరిగా దుర్గాలయము సమీపించుచున్నది. ఇప్పుడైన మెలఁకువతో నామెను దక్కించుకొనుము. వెనుకటివలెఁ దెలివి తక్కువగానుండి తెల్లమొగముతో నాకడకువచ్చి నన్నుదూరవలదు. ఇంకెంటె నీకు మంచిసమయము చిక్కదు. ఎట్లు దానిని స్వాధీనము గావించుకొందువో ఇదిగో నావలన నేరము లేకుండ నీకామెను నొంటరిగా నగపఱచితిని. నేనుపో యివత్తును నీవిక్కడనున్నయెడల నన్నుసందేహింతురు. కార్యాంతరమున నాబహుమతిక మాత్రము సంగనామము సేయకుము.

శత—ఓరే సామ్యా (అని శంబరుంజూచి) మిత్రమా! శంబరా! ఇప్పుడే యుపాయమున నాకీ ముప్పులుప్ప నప్పగించెదవు?

శా. ఈరామామణి, యావిలాసవతి న ♦ న్నేకోరి పెండ్లాడినన్
స్వారాజ్యంబదియేల? దివ్యముల లం ♦ చాలిచ్చి మేనాఘృతా
చీరంభావారిణీము ఖతిత్రివశమా ♦ పిదరిత్నముల్ సన్నుఁదా
రైరమ్మన్న నీసీ! యటంచవలమో ♦ మైధీరతిం జోవనే.

శంబ—మిత్రమా! శతధన్వ! ఊరక యువ్విళులూరి యేమిప్రయోజనము? సమ్ముఖంబునకునచ్చి రాయబారములుసల్పవేల? నీవాచాచమత్కృతింజూపి యాకన్యాలలామ మనంబుజూడ నారంభించుము.

శత—దీనిమనసుజూచ నిప్పుడారయుట యేమి! ఇదివరకెంతయో ప్రయత్నము సల్పితిని. దీనికి నాపొడయన్ననే గిట్టదుగదా. అదుచేతనే,

మ. ఎలసిగ్గుంగొని కాదు నొగ్గదు క ♦ న్నెయెత్తి వీక్షింపద
న్బాలయుక్కన్ వహియించికాదు పెడమో ♦ ముంబెట్టురోషంబునన్
పోలుపుంజూపులఁగాదు, మూను విరినం ♦ పుంజూపులన్ నన్నునీ
లలనారత్నము దీనెట్లు సరసా ♦ లాపంబులం దేల్చెదన్?

మఱియు,

శా. నాయందేప్పుడు మాఱుమోము సెడుక ♦ న్యారత్నమిద్దాని మో
హావత్తుండను పల్కరింపఁగడు హా ♦ స్యాస్పదత్వమా నేదియో

మాయోపాయమువన్ని దీనిగ్రహియిం ♦ పంజెల్లునే కాని యీ
యాయత్నంబులఁ జెంతకేఁగఁగదు నే ♦ హ్యాఁబుః రసాభాసమా.

కావున నీయుపాయమున దీనిసంగ్రహించెదవో? మిత్రమా! నీవదే భారము.

కంబ—అట్లయిన దేవిం గుఱించి యీ మెకావింద ప్రార్థనముచే నీమెమనం బెవ్వరి యందున్నదో స్పష్టముగాఁ దెలిసికొనవచ్చును. నేనుపోయి గర్భాలయమున దేవికి వెనుకగా నొదిగియుండి యిప్పుడొక పన్నుగడఁ బన్నెదను. నీవీమెకుఁ గనఁబడకుండ నీపొదయందొదిగియుండుము.

శౌ—నీవిట్లు చెప్పినట్లాచరించెదను. (పొదయందు దాఁగును)

కంబ—(దేవికి వెనుక నొదిగియుండును.)

పాత్రి—(దేవికభిముఖముగా నిలిచి ప్రాంజలియై)

దేవీ! విశ్వజననీ! కొండొక కార్యసిద్ధికై నీపదాబ్జముల నాశ్రయించితి. దుర్లభ జనానురక్తనైన నన్ను విఫలమనోరథం జేయక విరహాబ్ధిఁ దరిఁ జేర్పనీవే యొక నావవై నన్ను రక్షింపవలె. జంగమస్థావర విశిష్టంబగు జగజ్జాలంబునకెల్ల సాక్షి భూతవగు నీకు నామనోరథం బేదియో తెలియకున్నదే తల్లీ! యూఁహూ,

గీ. ఆరయ సర్వజ్ఞురాలగు ♦ నైన నీకు
నేనెఱింగింపనేల నా ♦ యింగితంబు?
అరయ నెఱుఁగున్న నాకయ్యె ♦ నాలకించి
యూరడింపు మభీష్టప ♦ ద్రోపలబ్ధి.

దుర్గ—వత్సా! సాత్రాజితీ! నీయభీష్టము మిక్కిలి గౌరవాస్పదముగా నున్నది. నేమిది వఱకే నీయింగితమెఱింగియున్నారము. కాని నీవందఱానిమూర్తినికబ్బు సాధింపవు కేవలము విధికిం బ్రతికూలమగు నీకోరిక దుర్లభము సుమీ!

పాత్రి—హా! కృష్ణా! నేను నీకిల్లాలినై నీకుం బరిచర్య యొనరించుట విధికిఁ బ్రతికూలమై పోయెనుగా హా! హతవిధీ! (అని మూర్ఛిల్లును)

దుర్గ—బిడ్డా! దుఃఖించిన ప్రయోజనము లేదు. నేయిమాట లేటికి నీకీజన్మమున శతధన్వుఁడే పెనిమిటి కాఁదగినట్లు విధిచే నిర్ణీతమైయున్నది.

పాత్రి—అయ్యో! అయ్యో! శతధన్వుఁడేనా నాకీజన్మమునను! ఆలాగైనఁ బ్రాణపరిత్యాగ మొనరింపనేల జాగొనరింపవలదు?

దుర్గ—బిడ్డా! నీపూర్వక పాపకర్మంబులందిగకును. శతధన్వయైనను గలకాలమవియో రూపముఁ గొంతకాలమె నాఁడు కాఁడు.

సాత్రా—తల్లీ! నీవుగూడ నాపాతుకశతధన్వి పక్షమే యంగీకరించితివా? ఆర్తత్రాణ పరాయణవైన నీచేతఁగూడ నిట్లు పరాభవింపఁబడి దురాత్ముఁడగు శాతధన్వి కీయొడలొప్పగించి చేతుజీవించియుందునా? తల్లీ! చూడు,

మ. అనురూపుండగు భర్త చేకుఱమి క ♦ న్యాత్వంబు చేఁబొట త
ప్ప నిజం బేమిసుఖంబొ యూహఁ దెఱుపుదాం ♦ పత్యంబులన్ జాలు నో
జననీ! యాశతధన్వతోఁ జెలిమి వే ♦ జన్మంబు నర్థిం వల్దిఁకన్
దనువుం బాసెద ముందుజన్మమున కై ♦ సంకల్పమా మాధవున్.

(అని నిరాశతో) హాప్రాణకాంతా! హా! రుక్మిణీప్రియా! హా! యశోదాకిశోరా! హాబలానుజా! హా! కామినీమన్మథా! నీకుఁగాని యీ నాశరీరముతో నాకేమి ప్రయోజనము! పంతులున్న లసై చేసి నీకై ప్రాణపరిత్యాగ మొనరించికొనవలసి వచ్చెనుగదా! కృష్ణా! కృష్ణా! నీచేత నుపలాలింపఁదగని యీనీచజన్మము నాకేల యావిధి విధించెనో! అకటకటా! ఎంతటి నిరర్థకపుఁబుట్టువొందితిని,

సీ. అకట! పిల్లనగ్రోవి ♦ నైనఁగానైతి నీ
యధరామృతముఁగొంత ♦ యానుచుందు
నలతులసీమాల ♦ నైనఁగానైతి నీ
మెడఁగౌఁగిలించి నే ♦ మ్మొనర్తు
నలకౌస్తుభమునుగా ♦ నైతి నంతతము నీ
పీనురంబున నల ♦ రారుచుందు
నలనెమ్మిపింఛంబు ♦ నైనఁగానైతి నీ
యుత్తమాంగమునఁ దా ♦ శోభిల్లుచుందుఁ

గీ॥ బుడమిఁగోజమాలనీ యాఁడుఁ ♦ బుట్టువొంది
ప్రాణసమ! యడివో దైన్య ♦ పడితిఁగాక
తుదకు నీనందలోనొకఁ ♦ తొట్టిఁగుచుఁ
బుట్టనైతిఁగదా! యింక ♦ నెట్టియాస!

హా! కృష్ణా! మందభాగ్యురాలను నాకోర్కెలన్నియు నేఁటితోఁబరిసమాప్తినొం దెనుగదా!

సీ॥ చిన్నారికోడలీ ♦ చెలువ దేవకికంచు
పత్రిక సన్న్యలుకమద్దుఁ బడయనైతి
కొమ్మ కృష్ణతోడి ♦ కోడలుగాదంచే
సత్య నా మడికేము ♦ జాలనైతి
వాంఛి ద్రౌపదికాడు ♦ బిడ్డనై పాండవు
లను సరింపఁగ వాసి ♦ నందనైతి
నెలతేనిశోడిని ♦ న్నెలీల నేనీకు
నర్థాంగినై కీర్తి ♦ నందనైతి
గీ॥ కోర్కెలన్నియు నేఁటితోఁ ♦ గూలిపోయె
నెవరికో యక్షిశరీరమింకేటిబ్రతుకు
తనవుఁజాలింతు నింక మాం ♦ దటికినైన
నన్ను గ్రహింపుమయ్య మో ♦ నల్లనయ్య!॥

[అని తీఁగ మెడఁదగిలించుకొనును]

శత—(హఠాత్తుగాఁ బ్రవేశించి)

శా॥ చాలుంజాలును గట్టివాయిపడఁతీ! ♦ శాంతింపుమీ పాటికిఁ
బోలుంగోలను లెంచకీ దిడిదా ♦ పుంజత్తువే? గీచగో
పాఖంగాఁ వరింపనొల్లవు తలం ♦ పట్టస్వర్గమా మోక్షమా
బాలా! యోగినేస్త? మెంక కుఁదేగిం ♦ పంజాలిన వక్త టా!

పాత్రి—అయ్యా! శతధన్వ! ఇప్పుడు నీవు కాపాడియున్నను నను భంగముగాఁ బంచి జాతీవనమును మరింత దుఃఖభాజనముగా నొనరింపకు.

శత—మెచ్చితి! నీకేమిటుఁగా అంతయుని నీజీవనము దుఃఖభాజనమగు? అయ్యో! నీకు దక్కుడి సాహసము?

మ॥ అలరుంగ్రాయము నేబ్రఁదోసి, యిహసౌ ♦ ఖ్యానందమున్ రోసిన
ట్లెల్లపుడుం బెడఁబాసి, కన్నకడపుం ♦ జిలాచిల్కఁ జేసి నీ
చెలిమిం గోరి లభించవా బదుకుగా ♦ సింజేసి యేమంచుఁదో
యుంజాలి! ఏపట్టురివా సికోఁగడఁగితా ♦ వా! యెంతగయ్యాళివే॥

పాత్రా—అన్నా! శతధన్వ! మాత్రోపకరాకము.

చ॥ ఎఱుఁగుదు నీమనోవికృతి • నీవునెఱుంగుదు నామనస్స్థితిన్
దఱచిఁక నేఁటిలాభము వృ • థాదరపేక్ష వహింపఁబోకు నా
కొఱకు; మదీయమానసము • గోపకిశోరునియందె గాఢమై
వఱలదు నాకునన్నవుసు • మా యిఁకనొందుతలంపుమానుమీ॥

శత—కామినీ! నీవుబొత్తుగాఁ బెడతోవం దొక్కుచున్నావు నీపై మోహావేశమున నాడినమాటలుగావు నీకై నేనింత చెప్పుచుంటిని. కృష్ణునియందు నీవెంతయో దుర్భ్రాంతివహించియున్నావుగాని వానినడవడి సుంతయోజింపవైతివి; చూడుము.

సీ॥ అరయఁగొంపగోడి • యావానికొకవంక?
నూళ్ళన్నియును వాని • యుంకిపల్లె
తనవారునావార • లనియెక్కడిదివాని?
కందలుగారాదు • రతనివారు
అచ్చుగనొకగుణం • బావానికే? కవగుణం
బులగుణంబులనొక్క • లలిజరించు
ఉపమింపనొకకులం • బున్నదే? కడజాతి
మొగిలికేఁయు • నేవపడఁడు
గీ॥ చక్కఁదనమెన్న దమఁటన్న • నొక్కచూపు
చందమేర్పడునే వాని • యందుఁజెప్పు?
కోమ! నీవిట్టినామూటా • పాలు లేని
వానిఁగువలచితి విదేమి • వాత్తిచెప్పుమ?॥

పాత్రా—ఛీ! ఛీ! కృష్ణదూషణమొనరించు నీముఖముఁజూడఁగూడదు పొమ్ము.

శత—ఓసియజ్ఞానబాలా! ఎందుకై నాపై నీకీయనూజ? నిజంబాడిన నీకు నిష్ఠురమాఁ గాని,

ఉ. నాతిరో! కాలుమబ్బువలె • నల్లగఁ లేఁడనియూ? పదారువేల్
వేశ్యలతోడ వేగడుప • వికృతుఁడగాఁడనియూ? మఱెందుకీ
మూతిబిగింపుసగ్వి? ముద్దియ! • నీకలవెన్నదొంగయే
తాతలనాఁటిచుట్టమయి • తానొతిధనవ్ఁడుగాక పోయెనే?

పాత్రా—అయ్యా! శతధన్వ! నాపై నీకేటియనూజ? నీవు సాక్షాన్మన్మథుండవే యనుకొమ్ము; అయినను నీయందుఁగాక కృష్ణునియందు బద్ధానురాగనగుటకు గారణముఁ జెప్పెదన్న నీవు సేమని చెప్పెదు చూడు,

చ. తొఁగ మొగమున్ ముడించికొనఁ ♦ గోయజమిత్రుని దోసమేమొ యిం
పుగ వికసింపఁ జంద్రికృప ♦ పుణ్యము దేమొ యెవండెఱింగెడిన్
బగిదియొ ప్రియంబొ యొక్కొకరి ♦ పైన నొకప్పుడ కారణంబు గాఁ
దగులు; ననన్యవేద్యము, న ♦ తర్క్యము దీని నెఱుంగు దుర్మతీ!

మఱియు,

గీ. చక్కఁదనముగాదు ♦ సరసత్వముంగాదు
కులముధనముచదువు ♦ గూడఁగాదు
పడఁతి యొకని మేలు ♦ వలచుటకు మూలంబు
జడుఁడ! వారిపూర్వ ♦ జన్మకృతము.

కళ— ఏమీ నేను జడుఁడను దుర్మతినా? నీవు సన్మతివా? కానీ యిప్పుడేల? నీవా జెట్టిగొల్లతోఁ గాపురముఁ దిద్దుకొనుట చేఁజూడక పోవుదువా? అయ్యో! ఆభోగ భాగ్యము లనుగవలెనా? నీవా గోపాలుని కట్టికొమ్ము,

సీ. చలిదిచిక్కాలూని ♦ ఫలగోలఁ జేఁబూని
కానలోఁ బసులను ♦ గాయవచ్చు
ఊరూరఁ బెరుగుపా ♦ లోయమ్మలో యండంచుఁ
గుండ మూపునఁ బెట్టి ♦ కులుకవచ్చు
పదియాఱు వేల న ♦ వతులతో సిగపట్ల
ముచ్చటలను బ్రొద్దు ♦ బుచ్చవచ్చు
మగఁడూరఁ గొంపఁ గొం ♦ పలఁ దోచి తెచ్చిన
గడవతో నీవిల్లు ♦ గడుపవచ్చు
ఆ. వె. ఇన్ని సిరుల కేమి ♦ యింతటనంతట
గొల్లవారియింటి ♦ కోడలవని
అవని లోకులెల్ల ♦ ననుకొన్న చేచాలు
వన్నె వాసినీకు ♦ నన్న మిన్న!

సాత్రా—ఛీఛీ! మూఢమతీ! పరనిందాపరాయణా! అలోకగుణసంపన్నుండును భగవంతుఁడునగు కృష్ణుని దొంగయనిదూషించుటకు నీ వామహామహుని మహిమం బేమియెఱుంగుదువు? చూడు,

సీ. ఘన యోగిజనమనో ♦ ధనముగ్రుచ్చిలియెందు
దొరకకుండెడుగద ♦ దొంగయగుఁడు
ముక్తికాంతామణీ ♦ సక్తులౌవిటులకున్
వెరవుఁజూపెడు పెద్ద ♦ విటుఁడతండు
పలువలారకఁగ్రాసి ♦ పసులనువదలించి
ఘనతఁజెందినమంద ♦ గాపతండు
వసుమతి యనుగోవు ♦ వలనధర్మంబులన్
బాలుఁబిండెడుగొల్లఁ ♦ డాతఁడతండు
గీ. అన్నిగుణములతోనిండి ♦ యున్నవాఁడు
గుణములకతీతుఁడై నెల ♦ కొన్నవాఁడు
పడఁతి! నీవేల నేనతె ♦ ల్పెదనువినుము
దొంగలకు దొంగ దొరలకు ♦ దొర యతండు.

శత—ప్రేమాధిక్యముచేఁగృష్ణునిఁ భగవంతుఁడని యెన్నైనఁజెప్పఁగలవు చూడు,
గీ. తనకుఁబ్రియమగుపదార్థంబు ♦ ననుగొనంత
యెంతయుండినఁగనఁబడ ♦ దింతయేని
చండభానునిలోనివె ♦ చ్చందనంబు
కలువకేకాక నలినికిఁ ♦ గానఁబడునే?

సాత్రా—నిజమే కనఁబడదుకావునసే,
మ. అడిగూనంపదఁదోఁగు నానలన నీ ♦ కానంతయో సౌఖ్యమే
ర్పడ దనోత్కర్ష్యము చిత్తముల్గలిసి నీ ♦ రక్షింరమట్లున్న య
ష్టాకు సంసారము రక్తిగాక పెడమో ♦ ముంబెటునాతోడ నీ
కడుగర్వ బడినాగునే? పడకపా ♦ మైన్నా వేగింపనే?

శశ—కాంతా! నీకింతటిమాధవపాదారతు లగదు. పిరికి మోకాలడ్డినట్లు నా యంతి వాఁడు నిన్నుపేక్షించు పరిణయమునకుఁ బ్రోత్సహించుచున్నావు. ఏల నిష్కారణముగాఁ జెడిపోయెదవు!

మ. వనజోఁదుల్వదివేలు నీకుఁగను న ♦ న్నర్థ దాస్యంబుల్ సల్పు మ
న్నని గేఁదిని గేఁటుదాటక త్వదా ♦ జ్ఞల్ నేను సాఁగింప నా
ధనముల్ ప్రాణము నీయధీనముగ ర ♦ త్నస్నిగ్ధసౌధంబులం
దనుభోగింతువు నన్వరించిన నన ♦ న్యాకుత్ర భోగంబులన్.

సా—అన్నా! యేమిటిమాటలాడెదవు? నీవంతకంతకు నీమూర్ఖతను బయలుజేసి కొనుచున్నావు నీకు యుక్తాయుక్త జ్ఞానము భగవంతుఁ డేల ప్రసాదింపఁడయ్యె?

శా. స్వాంతంబింతకుమున్నె యొక్కనిపయిన్ ♦ హత్తించియున్నట్టి శు
ద్ధాంతస్త్రీ బలవంత పెట్టి యుటురా ♦ ధ్వాంతంబుగావింతె? నా
యంతర్వృత్తికి నేవిరుద్ధముగ నీ ♦ యైశ్వర్యమూసించి నీ
పొంతం జేరినమాత్ర మొంతటిసుఖం ♦ బుంగాంతు నా చెంతలన్.

ఉ. మాటికిభోగభాగ్యముల ♦ మాటఁ దలంతువు; మాధవుండు నీ
పాటికి రాకయున్న విభ ♦ వంబున దాఁదనకొమ్ము భాగ్యపుం
గోటికిఁ బాటియొక్కఁడికి? ♦ కూర్మిఘనంబున కమ్మ ట్టిరో
బోటికిఁగాక నీవిభవ ♦ పుంగొడవల్కుల కన్య కేటికిన్?

ఇంక నీవిడుగుంబోకడల మానుము,

గీ. విపుల ధనవంతుఁడైన నీ ♦ ప్రేదయైన
రూపవంతుఁడైనఁ గు ♦ రూపుఁడైన
గృష్ణుఁ డిందఱకన్యువ ♦ రింపఁగోను
అతనితో గంజియైనఁ బా ♦ యసము నాకు.

ఇట్టి నామనోనిశ్చయము బ్రహ్మాదులుం ద్రిప్పఁజేఁగు నీవింక నావలసుంబొమ్ము.

శశ—ఛీఛీ! యెంత చెప్పినను నీవాగర్భశ్రీకనవు మానవైతివి. నీమనోనిశ్చయము బ్రహ్మాదులుం ద్రిప్పఁజేరరుగా! ఎట్లు దిరుగదో చూచెద. పామరాక్షసుల నీమనంబుఁ జేకొనుట తెప్పించుని యింతదనుకఁ దేవంగితిగాని యిప్పుడు నిస్సత్తిఁ గొనిపో

యిన నీకిక్కడ దిక్కెవ్వరు? ఇంక నీయందు దండోపాయమే ప్రయోగింపవలయును

సాత్రా—ఏమి శతధన్వీ! నీకింతటిదుర్మతము పుట్టుటఁజూడ నీకు వినాశకాల మాసన్న మైనట్టున్నది. అకటకటా!

చ॥ మనోహరి! నేఁటికెంత వార్తి ♦ మాలిన వెంగలివైతి వన్బలా
త్కృతిగ హరింపఁ దలఁచితే యువ ♦ తిం దునిసర్గ? బ్రతిమాలుచున్న మొం
డితనము మానవైతివి; శ ♦ ఠించి వనల్ చనవింతనుండియున్
బ్రతుకుము నీకు మేల్పడిన ♦ భార్యనుఁ జేకొని ముద్దుముద్దుగన్.

శత—చాలుఁజాలు నీబుద్ధులు వినవిననక్కఱలేదు. మిత్రమా! శంబరా! రమ్ము ఈతం డులాడికిఁ దగిన శిక్ష గావించినఁగాని దీనిదుర్మతము మానదు.

(శంబరుఁడు దేవిగుడినుండి ప్రవేశించును)

సాత్రా—(సంభ్రమముతో) (తనలో) అక్కటా! దిక్కుమాలి యొంటరిపాటున నీదు ర్మార్గులచేఁ జిక్కితిఁగదా. ఇప్పుడు నాచేత నాయుధమున్న నీరక్కసుల నుక్క డింగించి వైతుఁగదా.

శంబ—బోటీ! ఇఁక నీ మాటలు సాఁగవు. నీవిఁకఁ గదలుము. మామధురాపురమున కొంపోయి కృతిబిన చెఱసాలం బ్రవేశింతువుగాని,

సాత్రా—శతధన్వీ! నీవంశముయముగుట నీవూహింపక దురాత్ములగు రక్కసుల దురాలోచనములనుండి చెడిపోవుచున్నావు. ఓరీ దుర్మతీ!

మ॥ పరకాంతన్ హరియించి బాగుపడె నె ♦ వ్వాఁడింతకున్ రావణా
సురవృత్తాంతము నెన్నఁడున్ వినవె యె ♦ చ్చోనైన నైదుఃఖస
స్వరణంబేటికి నెత్తిఁగట్టుకొనెదవు ♦ ప్మద్వంశ విధ్వంసన
స్ఫురదుత్పాత ధూమకేతువు నటం ♦ చున్ నమ్మి నన్నీవుమా

మ॥ హితవాలింపక రాక్షసంబెకితవో ♦ ద్వృత్తిం బ్రమోగింపఁ బూ
నితివా? నేనును సస్త్రశస్త్రములవై ♦ శేష్యంబు నొక్కింత నే
ర్చితి విల్లో కరవాలమో యొసఁగి వా ♦ సింబోరుమా నేర్పుఁగా
వుత నాయోధుతనంబు నీమగతనం ♦ బుంబోనముల్లోకముల్

శత—ఏమీ! యుద్ధమొనర్తువుగా! తొందమువరియూసర వెల్లియైనట్లున్నది. పెట్టపెంగి పుంజయినదే! ఎట్లూచెప్పవు!

చ॥ వెఱఁదిరో! యింతపాటిమగ ♦ వీరము లెప్పుడు నేర్చినావు? గా
జులు దొడిగించుకొంచు పరి ♦ జోటులతో నొకమూలనుండఁగా
వలసిన మూడుపుట్టువుల ♦ బంటుతనంబున నేఁడు వాలుసర్
బులకయుఁ బూని మేటిమగ ♦ వారలఁ దోలికిఁ జేసుచుండ్రిగా ॥

ఏమీ! కాలమహత్త్వము! ఓ నీచండీ! నిన్న వరలకీవదేమి కాలమిట్లున్నదికాని నీపెద
రింపులికఁ జాలించి రథమెక్కుము.

సాత్రా—ఛీఛీ పిఱికిపందా! ఏమి నీచపుబ్రతుకు బ్రతుకుచుంటివిరా!

గీ॥ పుడమి మగవాఁడవై తల్లి ♦ కడుపుఁ జెఱుప
జననమొంది గడ్డాలు మీస ♦ సాలు పెంచి
పడఁతిచే యుద్ధమునకుఁ బి ♦ ల్వంగఁబడియు
పదవలెయూరకుందువే ♦ పాడుబాడువ! ॥

చేతకాక స్త్రీలు యుద్ధమొనరింపుట కాలమహత్త్వమని యొకసిక్కుమలాడుచు
న్నావుగా విద్యాశూన్యుఁడవైన యోపశువా! మాడు,

శా॥ విల్లుంగైకొనుఁ జేఁబూని సమరో ♦ ద్వేగ ఘోరవీరవ్రతో
ద్యల్లీల విహరించి రెందఱు నెలం ♦ తల్ శౌర్యవిద్యాది భా
స్వల్లాభంబులు స్త్రీల కేటికి బహి ♦ ష్కారంబు? నీవంటి పం
దలజింతుఱ్ఱు పురాణవీరయువతీ ♦ దర్పోద్ధతుల్ విన్న చో॥

మూఢుఁడా! స్త్రీజనమంత లాఘవమయ్యె నేమి!

సీ॥ చండముండాదిర ♦ క్షఃకోటినొంపదే
యాదిగర్భేశ్వరి ♦ యైనదుర్గ
ఖలులఁ బెక్కండ్రనా ♦ ర్యలరూపుమాపదే
వీరవ్రతాచార ♦ విశ్వవార
పరిపంథిరాడ్ధ్వ ♦ భరమణంపదె విశ్వ
లాకేవికీర్తి వ ♦ ల్లరికిఁ దావి
అరిభయంకరవిక్ర ♦ మాఢ్యగాదే వధ్రి
పతియనునింతి చె ♦ ల్వాలవలంతి

గీ॥ వెఱఁగయెన్నటిమాటలో ♦ తడవనేల ?
ప్రమీలయనువీరకాంత యి ♦ ప్పటిదె కాదె ?
వీరిలో నీవుచెప్పు మె ♦ వ్వారికీడొ
పాడుమగరూపుగొన్న యో ♦ యాడుదాన ! ॥

శంబ — మిత్రమా! దీనికింతకంతకు మాటలు హెచ్చుచున్నవి; దీనిం బలిమిఁబట్టి రథంబునఁబెట్టెద. (అని సమీపింపఁబోవ)

సాత్రా — శతధన్వా! నిరాయుధనై యుండుటచే నీకుం జిక్కవలసివచ్చె. కానీ! నేనే రథమెక్కెదను? నన్నిట్లుబలిమిం బట్టి నీవనుభవించు సౌఖ్యమేదియో చూచెద. ఆర్తరక్షాపరాయణుండైన భగవంతుఁడు నన్నురక్షింపకేల విడుచునో చూచెద. యిదే రథమెక్కితిని. (రథమెక్కు)

సీ॥ నాఁడు గజేంద్ర సం ♦ త్రాతుఁడై సదయార్థి
నేఁడు నాకును దోడు ♦ నీడగాఁడె
నాఁడు రావణునిపైఁ ♦ దోడునేలిన తేఁడు
నేఁడు నాకును దోడు ♦ నీడగాఁడె
నాఁడు పాంచాలి బ ♦ న్నము వాపిన ఘనుండు
నేఁడు నాకును దోడు ♦ నీడగాఁడె
నాఁడు రుక్మిణికి మ ♦ న్ననఁజూపినమగండు
నేఁడు నాకును దోడు ♦ నీడగాఁడె
గీ॥ భువనత నాపన్నరక్షణాం ♦ క ప్రసిద్ధ
బద్ధకంకణుఁడైన కృ ♦ పావనోని
సంతతాత్మైకచింత నా ♦ స్వాంత, దుష్ట
పరిభవాక్రాంతనగు న కుఁబ్రాపుగాఁడె

శత — శంబరా! చూచెదవేమి! మఱియెవ్వరడ్డము రాకమున్నె దీనిని మధురాపురమందలి కారాగృహము చేర్పవలయును; రథముపోనిమ్ము. (రథమునఁ బోవుచున్నారు)

సాత్రా—

శా॥ అకటా! యెక్కడనుండనంటివీయెడను గృష్ణా! దీనమందార! న
న్నాకసీచుంచు పరాభవింపనెడన ♦ య్యో! పోవనిమ్మంచుఁ జెం
తకునై వన్ జనుదేర వింతకతీన ♦ త్వంబూన మేలయ్య! మా
నక నన్నే మదినమ్మియున్న నతిసిన్ ♦ నట్టేట ముంచెదే? ॥

అకటకటా! నాకింకదిక్కెవ్వరు నా యవస్థ నెవ్వరు నామనోవ్యధనకలేంగింతురు!

సీ॥ గోపాలునకునాడు ♦ గోడజెప్పరే
మందమున్ నాల ♦ మందలార!
మురళీధరునకు నా ♦ దురవస్థఁ దెల్పరే
శ్రుతినూను చూపు మధు ♦ వ్రతములార!
రామానుజునకు నా ♦ బామెచింగింపరే
శ్రీరామనుతిసల్పు ♦ చిలుకలార!
వనమాలికీ నా వి ♦ పద్దశం దెల్పరే
సుమనోమనోహర ♦ భ్రమరములార!

గీ॥ అరుణచేజిక్కి దిక్కరి ♦ యుంగలార్చ
నాదు గంపంపుచీకటి ♦ నట్టిలోక
బాంధవుఁడవయ్యు నిట్లుగఁ ♦ బాడియయ్య
కరుణ నీకేలరాదయ్య ♦ కర్మసాక్షి! ॥

శంబ— మిత్రమా! వాయువేగమున రథముఁదోలుకొనిపోయి నీవు మధురాపురమునకు చేరుము. (రహస్యముగా) చెనిప్పుడు వసుదేవునింటికేగి పుత్రుండు రామునికి జెంతిల్లుమండెను నావృద్ధుని మఱింత యేడ్పించివచ్చెద? నీవుపొమ్ము.

(అందఱు నిష్క్రమింతురు)

ఇది చతుర్థాంకము.

సాత్రాజితీయము

పంచమాంకము.

(రంగము వసుదేవుని మందిరము)

(వసుదేవుఁడును అక్రూరుఁడును ప్రవేశించుచున్నారు)

వసు—అక్రూరుఁడా! ఇన్నిదినములైనను కృష్ణుఁడు మరలి రాకుండుటకుఁ గతమేమై యుండును? నందాదులును గుజ్జువానిం జూచువలయునని యెంతో కుతూహలపడు చున్నారని నిన్ననే బృందావనమునుండి వర్తమానము వచ్చినది. క్షాత్రవభూయిష్ఠమైన ప్రదేశములఁ బెద్దవాఁడు బలరాముఁడును వెంటలేకుండఁ గొండికవాఁడిట్లు సంచరించుచు నింతకాలము రాకుండుటచే నాకేమియుందోఁపకయున్నదికదా.

అక్రూ—రాజేంద్రా! కృష్ణుఁడు శ్యమంతకాన్వేషణమునకై బయలువెడలుట మీరెఱుంగుదురుకదా. అమ్మణికై యతఁడెందుఁ దిరుగుచుండెనో అమ్మహామహాటవులెక్కడ సంచరించుచున్నను వానికేమిభయము? ధాత్రీతలంబు శేషంబలెనిచే నీవరకే నిశ్శేషక్షత్రియంబుగా నొనరింపఁబడినది. ఇంక క్షాత్రవులవలనిభయమెక్కడిది? కుజ్జువాని బలపరాక్రమంబులెఱింగి యుండియు నేలభయమొందుచున్నారు!

మ॥ శకటారిన్ దెగటార్చె, నోర్చె బకునిన్ ♦ చాణూరుమర్దించె ము
ష్టికు నష్టంబొనరించె వత్సునినొం ♦ చెన్ జెంచెంగాళింగునిం గం
సకులధ్వంసమొనర్చె నట్టితనయున్ ♦ సామాన్యుఁగానెంచి మి
న్నక చింతించెదరుగాని వానికెటనైన్ ♦ వగ్గీడు చేకూడునే?

వసు—వానికేమికీడుగాని యెందున్నాఁడో వర్తమానమైన రాకున్నదే యని దిగులొందుచున్నాను.

అక్రూ—వర్తమానమేటికి? నేఁడో రేపో యతఁడే కృతకృత్యుఁడై వచ్చును.

(భటుఁడు ప్రవేశించి) దేవా! ద్వారమునందొక యతీశ్వరుఁడు వేచియున్నాఁడు.

వసు — ఆహూత్రియుఁడా! ఆమహామహుని మనమే ప్రత్యుత్థానముచేసి పిలిచికొనివత్తము రమ్ము. (అని ద్వారముకడకువత్తురు పిమ్మటనొక కపటయతిప్రవేశించును)

యతి — ఆహా! మిత్త్రకార్యము దీర్చుటకు నెంతవఱకెన్ని పోదికలైన వేసములు వేసితిని.

గీ॥ తెగువగడ్డాలు మీసాలు ♦ దీసివేసి
ఆడువేసాలతో నాట ♦ లాడినాఁడ
మూతికడ్డముగా గుడ్డ ♦ మూత జేసి
మొండిసైని యుప్పు కపటయతి ♦ దండినైతి ॥

ఎన్నిపాట్లుపడినను గార్యము సానుకూలమైనచో నంతచింతయుండదు. కార్యము ననుకూలపడక యేమి? మఱేమి గణింపకపోయినను సాత్రాజితినివాహించి శతధన్వునిచేత నుండతిఁగదా కృష్ణునకెట్లును మణిలభింపదు. లభించినను వానికాకస్వం దక్కనీయను కృష్ణుఁడింకను మరలిరాలేదని తెలిసినది. వాఁడువచ్చునంతలో వసుదేవాదులకొక దుర్వార్తం దెలిపి బలరామాదులతో వసుదేవుఁడు చిచ్చురుసట్లు చేసెదను. పిమ్మట నసహాయుఁడైనకృష్ణుని ననాయాసముగాఁ జెకటార్చెద. అప్పుడుగదా కంసుని ఋణము దీర్చినవాఁడనౌదు.

వసు — యతిచూడామణీ! నమస్కారము. దేవర యీపీఠంబలంకరింపుఁడు.

యతి — మీరును మీ మీ పీఠంబులఁగూర్చుండుఁడు.

వసు — చిత్తము మునీంద్రా! తామెందుండి యిందులకేతెంచితిరి? మీవంటిమహానుభావులరాక కేదేనిమహాత్మ్యకారణ ముండకపోదు. ఏమైనను,

శా. ధన్యంబయ్యె గృహంబు, జన్మముకృతా ♦ ర్థంబయ్యె, మార్గంబున
న్నాన్యత్ర్యంబయ్యె భవత్పదాంబుజ రజో ♦ న్యాసంబునన్ మాలిమూ
ర్ధన్యా తాపసవృత్తి యోగివర్యా సప ♦ ర్యాసిద్ధి మానవటిసా
మాన్యశ్రీలభించెను లోఁ ♦ బుణ్యమిక్కేమనన్.

యతి — (స్వగతము) ఆహా! పుణ్యము చెప్పవలసినదేమి స్వర్గసుఖమే చేకూరనున్నదికదా (ప్రకాశముగా) రాజచంద్రా! నీయుపచారవాక్యములకే సంతసము సంతసించితి గాని నీవంటి సంపన్నగృహస్థునకు నాబోటిమీఁదుగాఁ గొక దుర్వార్త యెఱిం గింపవలసివచ్చినందులకు నేను లోలోఁగృశించుచున్నాను.

వసు — యోగివర్యా! దుర్వార్త యెవ్వరివిషయమున?

యతి — ఎవరివిషయమైనదైనచో నింతచింతయుండునా? మనకృష్ణునివిషయమే.

వసు — అయ్యో! మునీంద్రా! మాకృష్ణుని కేమికీడు మూడినది?

యతి – ఏకీకృత మూడిన వారమేమి చేయఁగలము? చూడు,

మ. ధరఁబుట్టో ఁ దిఁ ప్రాణికెక్కడి స్థిర ♦ త్వంబాయువుల్ దీరఁ జ
త్తురు వేఱొక్కెడఁబుట్టుచుండుదు రలం ♦ తులోన్మాద లైమోహసం
సరణభ్రాంతి సతీసుతాలయ దురా ♦ శంజిక్కి దుఃఖింతురో
క్కరికైకెయ్యొక్కరుప్రాజ్ఞులై చెదరు దుః ♦ ఖంబుఁ సుఖంబొక్కమై

వసు — యోగివరా ! ఎందులకీ వేదాంతములు ?

యతి — పుత్రవియోగ దుఃఖోపశమనమునకు.

అక్రూ — మునీంద్రా! పుత్రవియోగదుఃఖ మెవ్వరికి?

యతి — ఈదేవకీ వసుదేవులకు.

వసు — హా కృష్ణా ! (మూర్ఛిల్లును)

(దేవకి ప్రవేశించి) అక్రూరుఁడా! ఏమి యప్రియము!

అక్రూ — అయ్యో ! ఇంకేమున్నది. ప్రపంచమే మునిఁగిపోయినది.

వసు — హా కృష్ణా హా ! బలానుజా ! హా ! యదుకులధురంధరా ! హా ! యశోదా
కిశోరా! హా! పాండవపక్షపాతీ! హా! శకటాసురభంజనా! హా! కేటువాద విశా
రదా? హా భువనైకమోహనా? (మూర్ఛిల్లును)

దేవకి — తండ్రీ! నేను చావకేవచ్చితిని. (మూర్ఛిల్లును)

అక్రూ — అయ్యో! అంతబలపరాక్రమశాలియైన కృష్ణుఁ డెవ్వనిచే వధింపఁబడిరో!

వసు — మునీంద్రా! నాకుమారుఁకు మారకుండైన యాక్రూరుం డెవ్వఁడో సెలవిండు ?

యతి — వధింప కేవలింపఁబోయిన నీకుమారునిఁ గంసమిత్రుండగు శంబరాసురుఁడు పట్టి
వధించినాఁడు.

దేవకి — హా! బిడ్డా! కన్నకాన్పులన్నియు నాకంసుని పొట్టఁబెట్టి కడ్డకనినైన మిగి
లెనంటి నకులొంటి దరా తండ్రీ! దైవమునిన్నుఁగూడ మాకెడఁజేసెనే!

వసు — అక్కటా! ఎంతవైపరీత్యము సంభవించెను.

మ॥ బకచాణూరక ముష్టికాదిరిపు సంబా ♦ ధోగ్ర బాహాబల
ప్రకటుండా సుతుఁడొక్క శంబరునిచేఁ ♦ బ్రాణంబుకోల్పోక, సిం
హకిశోరంబును గుక్క చంపుటయు త ♦ ధ్యంబింక ప్రారబ్ధమా
అకటా ! దేవకికన్న కాన్పులిటుల ♦ న్యాయంబులై పోవునే!

అక్రూ—అకటకటా! ఈఘోరవార్త విని మందభాగ్యురాలగు రుక్మిణి యింకేమి యోర్చుకొఁ గలదు! అయ్యో! నేఁటితో యాదవవంశమంతయు నస్తమింపవలసిన దుర్యోగము సంభవించెనుగదా.

దేవకి—అయ్యో! అక్రూరుఁడా! ఇంకఁ గోడలు రుక్మిణి బ్రతుకట యెక్కడిమాట ?

రుక్మి—(ఆతురతతోఁ బ్రవేశించి) ఏమిసంభవించినది?

వసు—కుమారీ! ఇంకేమున్నది,

సీ॥ భాగ్యహీనయగు దే • వకి యెన్మిదవకాన్పు
యాదవాన్వయ భూరు • హాంకురంబు
పడతి యశోదకే • ర్పడిన నోములపంట
వల్లవీ జనమనో • వల్లభుండు
కంసాది ఘోరరా • క్షస వీరసంహారి
నిరత బృందావనాం • తరవిహారి
కాళియఫణిఫణా • గ్రముల నట్టువకాఁడు
గోరక్షణము నెఱ్ఱు • గొల్లవాఁడు
గీ॥ మకరకుండలమండన • మండితుండు
వేణుగానసుధారస • విశ్రుతుండు
నాకుమారుండు నీమనో • నాయకుండు
భూమిపై లేఁడు మాయమై • పోయినాఁడు.

రుక్మి—హా జీవితేశ్వరా! హా భువనమోహన (మూర్ఛిల్లును)

దేవ—అయ్యో! కోడలా! మాకన్నులయెదుటనే నీకింకటి యవస్థ సంభవించెనే. అమ్మా! నిన్నుఁ జేసేమని యూరడింతు?

వసు—హా కృష్ణా! ఏండ్లుగడచి చీకటులపై త్వదేకశరణ్యులమై జీవించుచున్న నీజననీ జనకులకు మాకును నిన్నఁగాక యితరుని వరింపనని పట్టుపట్టి నీయందేకోరిన యంగా నీస్వయంవరవధువగు రుక్మిణికిని నేఁడిఁక జాడిపోయితివి? తండ్రీ! నీకుఁదెంతయుత్కృత్యపుగా నా శంబరుండెక్కడి దాఁపరించె? నాయనా!

వ॥ అవినీతిగా గరపాదబంధములఁగా • రాగారమందుంచి మ
మ్మతిచేర్చి బెట్టిన కంసునిఁ దునిమి మా • ప్రాణంబులఁ గల్పినాఁ

డవు; ఘోరంబుగ నీదురంతమును గూడ గంటిమద్దాన, నెం
త విరుద్ధపుటవస్థకై మనిపెఁ బుత్రా! దైవ మీచీకుల్॥

రుక్మి — హా! జీవితేశ్వరా! భువనైకవిక్రమ కళాధురంధరుండవగు నీవు నేఁడిట్టి నీచ దానవునిచే వంచితుండగుట నాదురదృష్టము గాక మరేమున్నది? హా! ప్రాణపతీ! నన్నుఁ బరిణయంబగునాఁడు శిశుపాలాది కుమారులఁ జెక్కుచెదర నుక్కడంచిన నీబాహుశౌర్యము నేఁ డేమైనది? జనకునకు ననిష్టమైనను సోదరున కసమ్మతమైనను నిన్ను గాక వర్యునివరింపనని పట్టుబట్టి తుట్టతుదకు నిన్నే పెండ్లియాడిన యీరుక్మిణి కింతలో నిట్టియిక్కట్టు సంభవించెనే? హా! హృదయేశ్వరా! నిన్ననుసరించి చిత్తము భవదాయత్తం బొనరించికొనిన యిల్లాలిఁ దిగనాడఁ జనునే? కృష్ణా! వాసుదేవా!

ఉ॥ ఏగతి నన్ను బాసెదవు హా! యదీశ్వర! నీవెట కేగుచుండినన్
నీవెనువెంటనే నడుచు నీడను నన్నెడబాప నేరికా?
పావనశీలయౌ సతికి భర్తృవియోగము దేడ? చిత్తరా
జీవము నీయెడన్ నిలిచె చీ! తను వేటి కిదే త్యజించెదన్.

దేవకి — బిడ్డా! రుక్మిణీ! నీవేతోఁ బ్రియుఁబైదవో నేనును నాతోఁ బ్రియనే యనుసరించెదను.

వసు — కుమారీ! ఊరడిల్లుము నీదుఃఖమునకిఁక మేర యెక్కడిది? నాయనా! కృష్ణా! ఎంతకష్టము తెచ్చిపెట్టితివో యీ

చ॥ చెఱిమఱిఁగాల్చు నీకడుపు శోకముచేత నె చచ్చుచుండఁగాఁ
బురపుర నీవియోగమునఁ బొక్కుచుఁ గన్గవ బాష్పపూరముల్
గురియుచు నేడ్చు నీయనుఁగు కోడలిదుఃఖముఁ గూడ నయ్యయో
కటకట యింపమై కడుపుఁ గండలఁ గోయుచునుండెఁ బుత్రకా!

నాయనా! ఇంతదురంతమైన దుఃఖమున దినదినము కృశించి చచ్చుటకన్న నిప్పుడే మేమందఱ మగ్నిముఖంబునఁ బ్రాణపరిత్యాగం బొనర్చుకొనుటయే మేలుకాదే.

యతి — రాజా! గోత్రపవిత్రుండనఁగువట్టి పుత్రుండు గతించిన వెనుక మీకింకను నీశరీరములతోఁ బనియేమి? నేను నీసాహసకర్మంబులఁ జూడఁజాలము. కానఁ బోయెదను (స్వగతము) నేఁటితో నీయాదవసంఘమంతయు నశింపఁగలదు. వీరెవ్వరు గుర్తింపకమున్నె నేనిక్కడనుండి వెడలిపోవుట మంచిది. (నిష్క్రమించును)

అక్రూ—(స్వగతము) దుఃఖోపశమన వాక్యంబులాడక యూరకుంటిని. నీ వసుదేవుని సాహసకర్మంబులకుఁ బ్రోత్సాహము చేసిపోయెఁగదా. అయ్యో! యదువంశంబు నేఁటితోఁ జెఱ మాసిపోవలసెనా! (ప్రకాశముగా) రాజేంద్రా! ఈదుఃఖము తలంచికొన్నచో మేరయే లేదు. ఇందొకరు చెప్పవలసినదేమున్నది! మీదుఃఖము మీరే యుపశమింపుకొని మందభాగ్యురాలైన దేవకీదేవిగారి నూరడింపుఁడు

దేవ—అయ్యో! అక్రూరుఁడా! ఇంక నాకెక్కడి యూరట!

వసు—అయ్యో! ఇంకెక్కడిశాంతి అట్టికొడుకు నేనాఁటికైన మఱపువచ్చునటోయి!

మ॥ లలితంపుంజిఱునవ్వు వెన్నెలలఁజిం ♦ ల్కంజాలు నామోము జా
బిలి యందంబు, దమామరందమసృణ ♦ స్వచ్ఛంబులౌ కన్నుఁగ
ల్వల చెల్వంబు మహేంద్రనీలశకలా ♦ భంబైన యామేనిక్రొం
దళుకా సిద్ధపుమూర్తియే మఱతునా ♦ స్వర్గ శక్యమే యెన్నఁడేఁ

అక్రూరుఁడా! నీవుగాను ప్రపంచమున నా తేజస్విని మఱచి పోవఁగలవారెవ్వరు! అయ్యో! ఇంక లోకమున శోభయెక్కడిది! తండ్రీ! గోపాలకృష్ణా!

చ॥ భువనములందుఁ జక్కఁదన ♦ మున్నిధి యారడివోయె గోపికా
యువతులకున్న దామరల ♦ యున్నవమూల్ నశిపోయె మహాహా
ద్భవనములెల్ల శూన్యతను ♦ బాడఱిపోయె భవద్వియోగము
ల్లవిధములందు లోకపువి ♦ లాసమె లోపముచేసె మాధవా!

అక్రూ—ఆహా! అట్టి తేజోమూర్తియస్తమింప లోకమునకు గంపెకుచీఁకటిగాక మఱేమున్నది!

వసు—నాయనా! కృష్ణా! నీబ్రతుకింతలో ముగింపుకొంటివి. తండ్రీ! విచారించి చూచిన

ఉ॥ ఎందులకై జనించితివొ ♦ యెందులకై తనువుత్యజించితో
నందన! నీచరిత్ర — వి ♦ నన్ గన నేరికశక్య మేల నా
యందొక తండ్రినావిశాల ♦ యంట భువిపై వటిసుంచి యింతలో
సింతటి కింతదుఃఖముగ ♦ నీగతి నాఁడివోయితో సుతా!

చ॥ బ్రతికిన నాల్గునాళులు ప్ర ♦ పంచమునందతిలోక వర్తనా
ద్భుత మహిమంబుచే వెలసి ♦ పోయితి దిక్కులఁగీర్తి నించి హా

సుత నిటుగన్నవారి కెల్ల ♦ శోకము మాత్రమె మిగిల్చె నింతకున్
బ్రతికిన మాయభాగ్యపరి ♦ పాకము దూరెదఁగాక కేమనన్ ॥

రుక్మి — మామా! ఇంకేల కాలయాపనము. పూజ్యురాలగు నత్తగారితోఁగూడ నేనిఁక జచ్చుటకే నాప్రియురాలినిఁ గలిసికొందును. మీరును మీయిచ్చవచ్చినట్లాచరింపుఁడు.

వసు — హా! ఎంతఘోరము సంభవించెను. దేవీ! దేవకీ! నీవెంతటి దురదృష్టహీనురాలవు.

క॥ కడుపెడు సంతానము గన నే
ర్పడియెన్ దుది నీకు గొడ్డు ♦ రాలితనంబే
పొడుగుచుఁ బాగిలెగయుచు నీ
కడుపు దహించుచున యుండె ♦ గా నిప్పటికిన్ ॥

హా! తండ్రీ! హా యశోదాకిశోరా!

చ॥ కడుపునఁ గాంచుటే తడవు ♦ గాఁ గసికంసుని కిన్ యశోద చే
నిడితి నెఱుంగ నిన్నునచు ♦ టేయెయుఁ గంసుని బారికిన్ భయం
పడి యెటనేని యున్ బ్రతికి ♦ బాగుగ నుండినఁజాలు మంచపుం
దొడుగులమైన మాకుఁ దిట ♦ తో యమునలిత్తువటంచు నమ్మఁగాఁ
గడకిటు నీకె మేముఁ గొడు ♦ కా! విడుమంటిమి బాష్పపూరముల్

అయ్యో! ఈఘోరవార్త బృందావనమునందలి నందాదులును బలరాముఁడును విన్న నేమగుదురో. నాయనా! బలరామా! నాపాపోరబ్ధమున నీవు నీతమ్మునికి సహాయము గుట కాతని వెంటనుండమి తటస్థించినదే.

(పిమ్మట బలరామ సాత్యకులు ప్రవేశింతురు.)

బల — పూజ్యులగు నందాదుల సందర్శింప బృందావనమున కేగి నేఁటికి నాల్గుదినములయినది. శ్యమంతకాన్వేషణంబునకై యేగినతమ్ముండింకను రాకుండునా! వానింజూడ నానేత్రములు త్వరపడుచున్నవి. తమ్ముఁడా! సాత్యకీ! ముందుఁ గృష్ణునిరాక నారయుదమురమ్ము. (అని హజారపు ద్వారముప్రవేశించి) తమ్ముఁడా! ఏమిది నేఁడు నగరమంతయుఁ జిన్నవోయి చెన్నుతఱిగి యున్నది. పరిజనుఁడొక్కఁడును ద్వారముకడ లేకుండుటకుఁ గతమేమి? అదియుఁగాక,

సీ॥ వినఁబడదేమి యే • వేళ నందఱి మ్రోఁగు
వీణామృదంగ ని • క్వాణపటిమ
కనఁబడదేమి కా • న్కలఁబట్టి పదిపంచఁ
గాంచు సామంత భూ • కాంత వితతి
అగపడదేమి ని • త్యము హజారము నిండు
స్వస్తి వాచక విప్ర • సముదయంబు
వినరాదేమి త • మ్మునికుఁ బోత్సాహులై
నాకాకెఁదెలుప దౌ • వారికులును

గీ॥ అనుజ! నేఁడేమిచూడినో • హానిఁగాంచి
పరిజనులు నించుచున్నారు • బాష్పవారి
ఎచటఁగనుఁగొన్న శోకమా • కృతివహించె
నల్లనే నగరునిండె హా • హారవంబు॥

సాత్య—అగ్రజా! ఏమో తెలియకున్నది! పూజ్యులైన దేవకీవసుదేవుల క్షేమమువలె మియుఁ గొంతయు లేదుకదా.

అక్రూ—బలరామసాత్యకులు వచ్చుచున్నారు. ఈ దుర్వార్త యిదివఱకే వినినారు కాఁబోలు.

వసు—అయ్యో! అక్రూరుఁడా! వారిమొగము చూచుటెట్లు మాటుదును. హా, కృష్ణా!

బల—(ఆకర్ణించి) తమ్ముఁడా! సాత్యకీ! తండ్రిగారిమాటయే వినవచ్చుచున్నది. త్వరగఁ బోవుదముపద. (అని దేవకీవసుదేవులకడకుఁ బోవుచున్నారు.)

వసు-దేవకి-నాయనా! బలరామా! నీతమ్ముఁడు మాయమైపోయెను గదా. (అనిమూర్ఛిల్లుదురు)

బల—అక్కటా! ఏమియీదైన్యము. అక్రూరుఁడా! ఏమి సంభవించినది!

అక్రూ—నాయనలారా! మనకృష్ణుఁడు........అయ్యో! ఏమనిచెప్పుదును!

బల—ఏమీ! ఏమీ!

వసు—నాయనా! ఇంకేమున్నది!

మ॥ కుదువచ్ఛాంకురమె వ్వఁడు త్రిలో • కానంద సంధాత దు
ర్మద కంసాద్యఖిలాసురాళి వళిపే • వాత్యేభ మెవ్వాఁడు నా
హృదయాభీష్టమెవండు నందకుల వివ • రిష్ణుండు నాకృష్ణుఁ డీ
ముదునళ్ళన్ దిగనాడి యక్కటకటా! • పోయెంగదా మాయమై

బల — ఏమిది యెక్కడ కేగినాఁడు? ఎక్కడ కేగినను వానికేమి భయము?

వసు — నాయనా! కంసమిత్రుండగు శంబరుఁడు నీతమ్ముని వధించి మిత్రుని ఋణము దీర్చుకొన్నాఁడట.

బల — ఎవరు చెప్పిరి?

అక్రూ — ఒక ఋషీశ్వరుఁడు.

బల — ఎవ్వఁడా మాయలమారిఋషి?

వసు — ఎవ్వరో నేను నేఱుఁగ నడిగితిని.

బల — అయ్యో! పెద్దతండ్రీ! ఎంతటి యమాయికప్రవృత్తియిది. చిన్ననాఁటనుండి నీతమ్ముని బలపరాక్రమ క్రీడలం గన్నారఁ జూచుచుండినవారు మీరెట్టి యసంభావ్యపువార్త విశ్వసించితిరెట్లు? బకశకటాదిక ఘోరరాక్షసుల నెక్కుడు ప్రక్కడంచిన యఖిలలోక పవిత్రకీర్తిధురంధరుండగు నీకొడుకును శంబరుఁడు గాదు త్రిలోకములొక్కటై వచ్చినను నిర్జింపఁగలుగునే?

శా॥ రాద్రిస్ఫూర్తి వహించెనా? ధరణిచ ♦ క్రంబెల్ల వ్రీలాడదే?
కద్రూజాతఫణాసహస్రములు వ్ర ♦ క్కల్గావె? యాశాతటీ
భద్రేభంబులు త్రుంగవే? హరిహయ ♦ బ్రహ్మల్ ప్రకంపింపరే
రుద్రాక్షుద్రిలలాటదృక్శిఖిశిఖా ♦ రోషంబు చల్లారదే॥

అట్టి నాసహోదరుండగు కృష్ణుని నొక నికృష్టపు రక్కసుండా వధించువాఁడు? ఇట్టి యవివేకంపువార్త మీరందఱెట్లు విశ్వసించితిరి? చూడుఁడు,

మ. భువనక్షోభము పుట్టలేదు పవిత్రరూ ♦ భోవాహముల్ భూర్యస్వ
ఙ్నివహంబుల్గురియింపలేదు భయకృ ♦ న్నిర్ఘాతఘోరాంబుముల్,
రవిచంద్రగ్రహతారకల్ జలదరిన్ ♦ రాలంగ లే, దూరకే
యవతారంబుదొరంగఁ గృష్ణుఁడనఁ దాయ్యాసమ్మశోకింతువే.

సాత్య — తండ్రీ! ఈదుర్వార్త బొత్తుగా నమ్మఁదగినదికాదు. ఎవ్వఁడో క్షుద్రరాక్షసుం డొక్కఁడు మిమ్ము మోసగించినాఁడు.

రుక్మి — అత్తగారూ! ఈమాట నిజమైయుండును.

దేవకి — నాయనా! నిజమేనా?

బల — తల్లీ ఏలదుఃఖించెదవు? నీకొడుకున కేకీడును లేదు. ఏట్టికను మాడిన దమ్ముని నెచ్చి నీయొడిం గూర్చుండఁబెట్టకున్న నే గురుజనంబుల పాదంబులకుం దప్పినవాఁడనగుదు. నేను బ్రతికియుండఁగా నాతమ్ముని నింద్రాదులకైన నేలొక్కండు శక్తుఁడగునే చూడు,

శా॥ చింతుల్ గంతుహరుల్, గృతాంతకుని శ్రీ ◆ క్షీంతుల్, బలారాతిసా
ధింతుల్, లోకపతుల్ గలంతు, నవర ◆ దిక్పాలకాండముంబట్టి బా
ధింతుల్, సాగరసప్తకంబు పరిశో ◆ ధింతుల్ భవచ్ఛిత్తమె
ప్పింతుల్, జూడుమిదే జగత్త్రితయమున్ ◆ వేధించి తెత్తున్ హరిన్

అక్రూరుడా! మందా దొంగముని యెటుపోయెనో చెప్పుము!

అక్రూ—అయ్యా! ఇప్పుడే వాడీవంక నేగెను.

బల—తమ్ముడా! సాత్యకీ! రమ్ము ఆదుర్మార్గునిఁబట్టికొని చేయవలసినపని చేయుదము

సాత్య—ఇదిగో ధనుర్బాణములతో నేను సిద్ధముగానే యున్నాను నడువుడు.

(అని యిరువురు పరువున బోవుదురు)

వసు—అక్రూరుడా! బలరాముడు మిగుల తొందరవాడు. కోపతీవ్రమున నెవ్వరి నేమి చేయునోగదా?

అక్రూ—అయ్యా! ఎంతతొందరవాడైనను యుక్తాయుక్తముల విచారింపక పోడు. అతడనినట్లెవ్వడో రక్కసుడొనరించిన మోసకృత్యముగానే నాబుద్ధికిఁ దోచ గట్టుచున్నది.

(పిమ్మట శంబరాసురుడు పరువెత్తుచు బ్రవేశించుచున్నాడు.)

వీటికో బలరామసాత్యకుల ఉద్రేకమున నాకొరకుగా బరువెత్తుకొని వచ్చుచున్నారు. నేజేసిన మోసకృత్యము వారికిఁ దెలిసినదికాబోలు నేనిఁక వారికిఁ జిక్కితినా చావని యున్నదే. ఇందెందైన దాగియుందు (అని యొకమూల దాగుచుండ బలరామసాత్యకులు పరుగునఁ బ్రవేశింతురు)

శంబ—ఎవరయ్యా! మీరు? ఎక్కడ నెవ్వరితో సంబంధములేని యలౌకిక పరివ్రాజకుల నిర్బంధించుచున్నారు.

సాత్య—ఆహా! ఏమి తపస్తేజము గాంభీర్యము మూర్తిభవించినది.

బల—(అపహాస్యముతో).

క॥ తారుపరివ్రాజకుల
యయ్యా? రాచదివాణమునకు ◆ నరుదెంచిన వా

శంబ—(స్వగతము) క్రిక్కిరేకా? (పైకిప్పుడేమనను) వారెవరో
పోరయ్యా మనుమ్మసడ్డలదువిరాకుల్

బల—ఆహా! మహానుభావులు మీరు

శా॥ వ్యాసాదు ల్మునులెల్ల రీరవరగ ♦ న్యస్త్రభాగ్రితలా యేమి తా
మీనవ్యాసము నూనంధులకు నేఁ ♦ డే మీకు నీరైమహిం
బాసంబంధములన్ని యుండొలఁగు మో ♦ త్సావాప్తి యా, బాడుగో
ల్వేసాలేవ్వయు నవస్థయుంగడచు ను ♦ ర్వీభారమూర్ఖ దూరమా॥

పాత్య—అగ్రజా! అక్రూరునిగూడ నువెంటఁదీసికొనివచ్చిన బాగుండునుగదా. ఆతఁడు చూచినవాఁడు గాన దొంగనునినిగుర్తింపఁగలుగు.

(అంతట నక్రూర వసంతకులు ప్రవేశించుచున్నారు)

వసం—అక్రూరుఁడా! నీవు ముందుఁబరుగిడి బలరామ సాత్యకులఁ గలసికొనుము. నే గెంట్లుగడచిన ముసలివాఁడనగుటచే నీతోఁ బరువెత్తలేను. వయసునఁ గొంచె మిద్దుతగ్గిన కేమి సమానుఁడనైనను రాజుగారి కుమారములోనుండు రాజబంధుఁడనౌటచే శరీరదార్ఢ్యము నీకంతగాఁ దగ్గలేదు.

అక్రూ—వసంతకా! ఇప్పుడును హాస్యము లేదా?

వసం—నాబ్రతుకే హాస్యముకదా.

అక్రూ—(త్వరగఁబరువిడుచు) బలరామా! వాఁడే వాఁడే పోనీకుము.

(అనుచుఁ గలసికొనును)

బల—అక్రూరుఁడా! వీఁడేకదా యాదురాత్ముఁడు (అని వానినిఁగొట్టుచు) రేవంచకా!

క॥ ఇపుడేసునివాగితిరా
కపటపునన్యాసినీవు ♦ గావా చెపుమా
నృపునకు వెగటుగ నేదో
విపరీతము విఁచినట్టి ♦ పీఁఅడిపి ఖలా!

చెప్పుము నిన్నింక విడువను.

చ॥ వెడవెడనీచవుంబగటి ♦ వేసవుఁ బాండితి మెల్లఁజూపి నీ
కొడుకగతిం జెనంచఱవ ♦ గూతలుగూసి నృపాలుచిత్తమా
అదిరొయించి తెవ్వఁడవు ♦ రా? అవురా! యిటువంటిమోసమా
నడునడుఘింక రాజభవ ♦ నంబునకేగ మొడిగోసినైచెదఁ

(అని లాగుచుండ వాఁడు వెవగులాడును)

క॥ ఈనీలు గేలయింకం
లోనేర్చు త్రావమ్ముంగడచి? ♦ బుద్ధిగలిగిమా
జేనికడ నిజము చెప్పదు
వా నినువిడు నడువు నడువ ♦ వా మెడఁగోఁతుఁ

వసం—(కఱ్ఱఁబట్టుము) అయ్యా! వానికిఁ దగినశాస్తి గావింప బ్రాహ్మణసూరుండనైన నేను వచ్చుచున్నాను. నీవు వానినిఁగట్టిగాఁ బట్టి గ్రమ్ము (అనుమఁ బ్రిజేసించి వానినిఁ దవదండములోఁ గొట్టుము)

క॥ భడవా! యొంతకుఁ దగితివి
నడిపగఁటని కన్న పెట్టు ♦ నాలివినిన్న
పడవేసి కడుపు నలగు
మ్మడికాయుంబోలెఁ గోసి ♦ మడ పెనరమూత్ర

(బలరామునితోఁ) అయ్యా! ఈఋషీశ్వరు లెవరో మీరెఱుంగరు కాఁబోలు

బల—వసంతకా! ఎవరేమి?

వసం—వీరు శంబరఋషీశ్వరులు

పార్థ—అవఁగా మాయాఋషులనియా?

వసం—అయ్యో! మీకింకను దెలియదయ్యెనా! మీరందఱు నన్ను మందబుద్ధియని నవ్వుచుందురుగా, నేనే యిప్పుడు కుశాగ్రబుద్ధినైతిని వీరు శంబరాసురఋషీశ్వరులు ఇప్పటికైనఁ దెలిసినదా!

బల—ఎట్లూ! నేననుకొన్నట్లేయైనది. కంసమిత్రుఁడు శంబరుఁడా వీఁడు కంసుని పరివారములలో జావక మిగిలినవాఁడా వీఁడు. వీనినింకనూరక పోనీయరాదురే! శంబరా! కదలకుము చేఁటితో నీయుంకనుముగింతు (అనిలాగికొనిపోవుచున్నాడు)

వసం—ఓరీ శంబరుఁడా! నీవాత్రికి చేఁ దేమిటాసన్న కాసురా కన్నములోఁ జిక్కిన పగటికాంగడైతివి. ఓరి బానిసకొడుకా! యెన్ని వేషములు వేసితివిరా

గీ॥ కులికితివి సత్యభామవై ♦ తోలుతఁబిదప
మోసపుంగతి మొండిన ♦ న్నాసివైతి
పాడుశతధన్వకయి ♦ పాకులాడి
గోఁతఁబడితి నేఁడు నీ ♦ కొంపమునిఁగె॥

ఆ! ఏమిరా మిత్తిమిత్తి చూచెదవు (బలరామునితో) ఆర్యా! వీనిని సడలువిడిచెదవు సుమీ బ్రాహ్మణహత్యమట్టుకొనును నాకొల్లాయిగుడ్డనిచ్చెదను వీని రెక్కలువిరిచి కట్టుము.

బల — ఇంక వీఁడెక్కడకుఁ బోవఁగలఁడు (అని నగరులోనికిఁ జేరుదురు)

వసు — నాయనా? నీవు నిజముగా దొంగయేకదా!

వసం — దొంగ కాక దొరయేమి వీఁడు కంసునిపరివారములో నిశంబరుఁడు.

వసు — ఓరి దురాత్ముఁడా! శంబరుఁడా! యెంతపనిచేసితివిరా?

వసం — వీఁడో దిపాతకరాయుఁడు వచ్చినను నెత్తి మీఁది దేవతతుని మీరు నమ్ముదురు అట్టివారికొంపలార్పువాఁడు అగస్త్యుఁడొకరొత్తు ఆయనకమండలవు నొకరొత్తు అనువట్లు వీఁడొకరొత్తు వీనిగడ్డమొకరొత్తు చూచుఁడు బావురుపిల్లివలె నెట్లుజూచుచున్నాఁడో. మనకృష్ణునకుఁ బ్రతికక్షియై వీఁడెంతలేసి సాహసములుచేయుచుండెనో మీరెఱుఁగరు ఇప్పుడేమి మనకృష్ణుఁడు రానీ వీనిభరతముపట్టించును.

కందుకి — (ప్రవేశించి) ఆర్యా! మనచిరంజీవి కృష్ణుఁడిదె వచ్చుచున్నాఁడు

వసుదేవాదులు — ఎక్కడెక్కడ

(అంతట రథారూఢుఁడై సత్రాజితితోడను నొకసూలఁ బెడ రెక్కలు విఱిచి కట్టఁబడిన శతధన్వితోడను కృష్ణుఁడు ప్రవేశించును)

ఉ॥ పాత్రికటనర్మసంచరణ ♦ పౌరవరుల్గనుఁగొండు రండు వీఁ
డేకులపాంసనుండు మనదు ♦ రీహుఁడునా శతధన్వనీపై
నీ కులకన్యకం బలిమి ♦ చేఁ జెఱఁబట్టుటకూడదంచు నం
బూకృతమాచరింపుఁడన ♦ వుంగన మీరును మీరు మీరునుర్॥

వసు — (ఇంతలో వసుదేవాదు లెదురువచ్చి) కృష్ణా ఎన్నాళ్లకు మాకంటబడితివి తండ్రీ

కృష్ణు — జననీజనకులారా! అభివాదనము అగ్రజా! నమస్కారము.

దేవకీ — వసు-బల-చిరాయుష్మంతుఁడవై యుండుము

దేవ — అబ్బాయి, ఈయమ్మాయి మనసత్రాజిత్తుబిడ్డగదా అమ్మా ఇటురా రథము నెమ్మదిగా దిగుము.

కృష్ణు — అమ్మా! పాపమీకన్యం బలిమిమై బట్టి రథంబునఁ బెట్టికొని దురాత్ముఁడగు నీశతధన్వుఁడు పోవుచుండఁగా నే నెదురుపడి వీనినీరథంబునఁగట్టి యిక్కడకుఁ దెచ్చితిఁ.

రుక్మి — సాధు! అభివందనము.

కృష్ణ—దేవీ ! కుశలమా

రుక్మి—నాథుని యనుగ్రహమున్నఁ గుశలమునకేమి ?

దేవ—ఎంతటి దుర్మార్గుఁడు వీడు

రుక్మి—(స్వ) ఈవిడ కేకదా నాథుఁడు మణినన్వేషింపఁ బోయినది. చెల్లెలా! అత్య ద్భుతముగ మృత్యుముఖమునుండి యీడివడితివి. సౌభాగ్యవతివికమ్మ.

వసు—దేవిగారనుగ్రహింపఁ దినలోపమేమి!

రుక్మి—(స్వగతము) ఈబ్రాహ్మణాధముఁడు తనవక్రత మాపింపకున్నాఁడు.

కృష్ణ—తండ్రీ! సత్రాజిత్తునకీ వార్త దెలియఁబంపుఁడు. అతఁడు నాపై వేసిననిందకై యీతని శ్యమంతకమును జూపి సెలవింగి తెచ్చితి ఇంతలో నాతనికి మణియిచ్చెదఁగాక (ఇంతలో సత్రాజిత్తు ఆతురతతోఁ బ్రవేశించి) అయ్యా ! వసుదేవా! మాకృష్ణుఁ డెక్కడ?

వసు—కన్నులువిప్పిచూడుము అతఁడే కృష్ణుఁడు. ఈవసుమకృష్ణవేషగాండ్రు బయలు దేఁటచే మోసపోయి నిజమైనకృష్ణుఁడెవ్వఁడైనది తెలిసికో లేకున్నాఁడవు కాఁబోలు.

సత్రా—కృష్ణా! నాకూఁతురమాయాఁడైన శతధన్వుఁడెత్తికొనిపోయినాఁడట వాఁడు నీకంటఁబడలేదా!

వసు—వాఁడు మాయావియగుట యిప్పుడు తెలిసినదికాఁబోలు తొలుతనమ్మి నిగ్రహింపుమనప్పుడు వాఁడే పరమబంధుఁడు. ఏదైనను సత్రాజిత్తికి చేతులువచ్చినప్పుడుగాని తెలియదు.

కృష్ణ—అయ్యా! వాఁడు నాకంటఁబడెను. అతఁడే శతధన్వుఁడు పట్టితెచ్చితిని. అదిగో నీతనయ. ఇదిగో నీశ్యమంతకమాణిక్యము.

సత్రా—(శతధన్వుతో) ఓరీ బంధుద్రోహీ! ఎంతసాహసము చేసితివిరా అమ్మా సత్యా! ఈదుర్మార్గునివలన నెంతభయము నొందితివే తల్లీ.

కృష్ణ—సత్రాజిత్తూ! నాఁడు నిర్దోషినగు నన్ను నిందించితివి గాని నిజమారయవైతివి. ఇఁక జరిగిన వృత్తాంతమాకర్ణింపుము.

క॥ అడవికిఁజనిన ప్రసేనున్
గడపి మణిఁ గొనియె హరియొకం డద్దాన్
గెడపికొని జాంబవంతుఁడు
కడకి తెనినెటోదయించి కంటిన్ సీకై॥

సత్రా—కృష్ణా! నేనపరాధిని. ఎఱుక లేనికతమున నిన్నెంతయో తూలనాడితి నానేరము క్షమింపఁబడుఁగాక.

శా॥ క్రూరక్రోశేశకిఁజిక్కి దిక్కుసెడి యా ♦ క్రోశించు నాకూర్మికన్
న్యారత్నంబును బంధులం, గలిపి పా ♦ సాపాయముం బాపి, ముర్
జోరగ్రస్తమునాశ్యమంతకమణిన్ ♦ శోధించి సాధించితీ
కారుణ్యంబున కేమి ప్రత్యుపకృతిన్ ♦ గావింపఁగాఁ జాలుదున్॥

కృష్ణా! నాఁడు నిన్నెంతగా నిందించినను నాకింతటి యుపకారమొనర్చిన నిన్నేమని యెంతని కొనియాడుదును. ఆహా యిదికదా మహోపకారిలక్షణము.

చ॥ ఇలనపకారికేనియిర ♦ పేక్షితులై యుపకారమేతిగన్
సలుపుదురుత్తముల్ ♦ సుగుణశాంతిసమున్నలసుగ్రహంబునన్
అలసుమనోగణంబిదిమ ♦ దాళికిఁ దాడనకోర్చి తేనెపూ
రులఫలముల్ ద్రుమంబుల ఘనత ♦ రుల్ తమకొమ్మలంగొట్టువానికిన్॥

కృష్ణా! ఇంక గతంబెల్ల మఱచి నావేఁడికోలంగీకరింపుము.

చ॥ ఎఱుఁగక దుష్టబోధనల ♦ కే చెవియొగ్గి మహాపరాధముల్
జఱిపిన నాయవజ్ఞతకు ♦ సైచి, దయామతి బంధుభావముల్
నెఱపుము నీగణించిమ ♦ ణిందన యీమణి యుగ్రహింపుమం
దఱుఁదయియింపు నాకులము ♦ ధన్యతమంబొనరింపు మాధవా!

కృష్ణ—ఆర్యా! ఇందు నాచేసిన మహోపకారమేమున్నది. నేనీమణిని సాధించి తెచ్చినది నానిందఁ బాపికొనుటకేఁగాని నీయుపకారార్థమై కాదు కావున నీమణిని నీవయుంచికొనుము. (మణినిచ్చుచున్నాఁడు)

సత్రా—అలాగైన నా కుమారీమణింబరిగ్రహింపక తప్పదు. వసుదేవా! మనము సంబంధము కలిపికొనుట లెస్సగదా.

వసు—నాయనా! కృష్ణా! ఈతఁడు మనసంబంధమున కెంతయు ననుకూలుఁడు. నీవింక నీసత్రాజిత్తుప్రార్థన మంగీకరించి యాతనికన్యం బరిగ్రహించి యనుగ్రహింపుము.

వసం—ఈవివాహమె దేవిగారనుగ్రహింపవలయు.

రుక్మి—[స్వగతము] ఏమి యీయాత్మదా యెంతసిగ్గుమాలినవాఁడు. [సత్రాజితిచేయి పట్టుకొని] చెల్లెలా! నావలెనే నీవును నీకసాలవృక్షమల్లికొనుము సర్వజగద్భరణుఁడైన యీమహానుభావుఁడు మనకీశ్వరుఁడు. నాకీయయోఁడు కాఁజాలఁడా!

(అని కృష్ణునిచేయితోఁ గలుపును)

గీ॥ మసృణమకరందరసమిదిమావిమోక
నేనల్లిన సమ్మోహమామానుకృతిని
అల్లికొనుమింపు నీటజాతిపల్లిపగడము
భువనముల సద్యశస్సుమంబు చెలఁగ॥

వసం — దేవీ! ఈమావిమోకకును నీజాతిలతకును నీక నీవే దక్కని వివాహమిచ్చి కాపాడవలయును.

రుక్మి — తోఁటమాలివి నీవున్నావుకదా.

వసం — సద్బ్రాహ్మణుఁడనైన నాకుతోఁటమాలి పనియేఁటికి. నేనిప్పుడు స్వస్తివాచకుండనయ్యెదను. "దేవీం వాచమజనయంతదేవాః" అని చెప్పుము సంధ్యావందనము తెలియకున్నను నీలాటి స్వస్తివచనంబులతో నేను వసిష్ఠుఁడనైతిని.

విదు — నాయనా కృష్ణా! ఇంక నీదుష్టుల యథార్థముగా శిక్షించి భూభారము కొంత తగ్గింపుము.

శత — (చేతులు జోడించి) కృష్ణా నేనపరాధిని దుర్బోధముచే నింతచేసితి నన్నింక నీవేమి యొనర్చినను సంతసమున భరింతుఁగాక (నమస్కరించును)

శంబ — ఆర్యా! ఈశతధన్వునితోఁ జేరి నేనాయపరాధము క్షమింతురుగాక నేనిదే నీశరణు వేఁడుచున్నాను. శ్రీరాముఁడల్ల విభీషణుని వలె నన్ను నీవు రక్షింపవలయును (నమస్కరించును)

కృ — శంబరా! శరణాగతులైన వీరిందండించుటపాడిగాదు ఓరీ శంబరా! ఓరీ శతధన్వా! ఇంకిటనైన నాబుద్ధిని మంచిమార్గమున వర్తింపుఁడు.

శా॥ దేవబ్రాహ్మణగోతపస్వులను ♦ నార్తింగూర్పకుండన్ సదాం
తా వారంబులఁదల్లులంగనెడు ♦ కంటం జూడుఁడస్తోకవి
ద్యావైశద్యమునన్ నిలింగుఁడు ♦ సురన్యాసంగములొల్లకుఁడీ
క్లైబ్యత్రింపరసేని వేశ్రిల్పెదము ♦ దీయుకూర్మిరచకాశ్రిస్సులకా

శంబర శతధన్వులు — దేవా అట్లే వర్తించెదము.

కృ — అక్రూరుఁడా! ఈశతధన్వుని బంధముక్తిగావించి పంపివేయుము.

(అక్రూరుఁడట్లు చేయుచున్నాఁడు)

శంబర శతధన్వులు — నమస్కరించి (నిష్క్రమింతురు)

వసు — కృష్ణా! మనమందరము కృతార్థులమైతిమి. శుభములన్నియు సమకూరె నింకేమి కోరుదుము?

కృ — మీ యాశీర్వాదబలమున నన్నియు సమకూడె మరియు నిట్లుఁ గాక.

గీ॥ సరసస స్వాతంత్ర్యమొసఁగి ♦ ధరను హిందు
జననీపుల కిచ్చుఁగాక శక్తి ♦ జానురక్తి
ఆర్యధర్మంబు లెల్లెడ ♦ వరలుగాక
జయము మాకొసఁగుఁగాక సత్యవతి ♦ శ్వరుల కృతులు॥

వసుదేవ బలరామాదులు — తథాస్తు తథాస్తు.

(అంతట వందనము సమర్పించుదురు)

సంపూర్ణము.

మంత్ర తంత్రములు:— మంత్ర రత్నాకరములు, మళయాళ మంత్రములు, సమ్మోహన శాస్త్రము, సకలమంత్రోపాసనక్రమము వగైరా.

వేదాంతములు:— సీతారామాంజనేయ సంవాదము, శుష్క వేదాంత తమోభాస్కరము, బ్రహ్మవిద్య, కైవల్యనవనీతము, భగవద్గీత, ముముక్షుజనకల్పము, భంహాలుసేన్ దాసు తత్వములు, వేమనపద్యములు, శివగీత, సుజ్ఞానరత్నావళి వగైరా.

ఉపనిషత్తులు:— కొలది రకములు.

సంస్కృతకావ్యములు, నాటకములు:— నీతిశాస్త్రములు, భర్తృహరి సుభాషితము, రఘువంశము ఇంకా ఇతరములు.

వ్యాకరణము, అలంకారము:— శబ్దమంజరి వగైరా.

నిఘంటువులు, అమరము:- ఆంధ్రనామ సంగ్రహము, ఆంధ్రపదపారిజాతము, గురుబాలప్రబోధిక వగైరా.

ఆంధ్రగ్రంథములు:— అపూర్వ సంఘసంస్కరణము, భారతము, భాగవతము, రామాయణము, గుప్తభావప్రదీపిక, చాటుపద్య మణిమంజరి, శృంగారకంఠాబరణము, శృంగార రసాలవాలము, శృంగార సావిత్రి వ॥.

శతకములు:— కవిచౌడప్ప శతకము, కన్యకాంబతారావళి, కాళగుణాదర్శనము అను శ్రీ తిరుపతి వెంకటేశ్వర శతకము, పెద్దచ్చు శతకములు, టీకా తాత్పర్య శతకములు వగైరా.

కథలు, వచనములు:— నిజమైన కాశీమజలీ కథలు, కాశీ రామేశ్వర యాత్రాదర్పణము, తెనాలిరామలింగని వింత కథలు, నలుగురు పక్కీర కథలు, మదనకామరాజు కథలు మొదలగు చాలారకములు గలవు.

నవలలు:— అనురాగవిపాకము, సుశీలామైనావతి, రాజమండ్రి, బెజవాడ, చెన్నపట్నము వగైరాలు ఎన్నోవందల నవలలు గలవు.

జీవిత చరిత్రములు: — ఆసియాఖండ విజ్ఞాన రహస్యములు దేశనాయకుల చరిత్రలు వగైరా.

ఆనందమయములు:— పడకటింటి రహస్యాలు, సతీపతి కుతూహల రహస్యములు వగైరా.

చిరునామా:— ఉప్పల లక్ష్మీకాంతమ్మ, బుక్ సెల్లర్ అండు పబ్లిషర్.
జయశంకర్ అండు కంపెని; 13/79, బొడ్డు రామయ్యగారి సందు;
బుర్జుపేట, విశాఖపట్నము.

డ్రామాలు:- బలిజేపల్లి, పానుగంటి, రామనారాయణ, చక్రవర్తుల, కోలాచల, చిలకమర్తి, ద్రోణంరాజు, చెన్నపట్నం, కాకినాడ, బెజవాడ, రాజమండ్రి వగైరా ప్రాంతముల ఎన్నోవందల డ్రామాలుకలవు.

కీర్తనలు:- అద్యాత్మరామాయణము, కబీరుదాసు, భగవన్నామ, రామదాసు, హరిభజన, హరినామ వగైరా కీర్తనలు.

హరికథలు:- అనసూయ, చంద్రహాస, సావిత్రి, పెద్దదాసు, రుక్మాంగద వగైరాలు.

నాటకములు:- ధర్మాంగద, మైరావణ, నంతవేలూరు, ప్రహ్లాదలు, వీరభద్ర. రాము నాటకములు వగైరాలు.

పదములు:- కుశలాయకం, గంగావివాహము, వైకుంఠమహాత్మ్యం, శారదరామాయణము మొదలగునవి.

జంగంకథలు:- కాంభోజ, కామమ్మ, బొబ్బిలి, బాలనాగమ్మ, కుమ్మరి గుండయ్య వగైరా.

యక్షగానములు:- కపటవేశ్యా నాటకము, రుక్మాంగద, గరుడాచలము వగైరా.

పాటలు:- ఊర్మిళాదేవి. తులసిగోవిందము. పడవపాట. మేలుకొలుపులు. విచిత్ర విడికథ సవాలు. లడ్డూ. పకోడి సంవాదం చెన్నపట్నం. బెజవాడ. రాజమండ్రి. మొదలగునవి.

ద్విపదలు:- బాలభాగవతము. నలచరిత్ర. వగైరాలు.

సంగీతములు:- గాయునగాయునీయ పారిజాతము. సంగీతసర్వార్ధ సారసంగ్రహము. గానవిధ్యావినోదిని. గట్టుపల్లివారివి మొదలగునవి.

వైదక గ్రంధములు:- బాహటము. చింతామణి. ప్రసిద్ధఆంగ్లేరుషౌషదయోగములు. వైద్యనిఘంటువులు. సుశృతశారీరస్తానం చెన్నపట్నం. రాజమండ్రి. బెజవాడ తదితర ప్రాంతముల వైద్య గ్రంధములు చాలకలవు.

జ్యోతిషగ్రంధములు:- కాలచక్రం. బృహజ్జాతకం. చెన్నపట్నం. బెజవాడ. రాజమండ్రి. కాకినాడ తదితర ప్రాంతముల వగైరా ఎన్నోకలవు.

అట్టలు, పాకశాస్త్రములు, ఫారుమ్లు. వర్తక మర్మములు మొదలగునవి.

చిరునామా:— ఉప్పల లక్ష్మీకాంతమ్మ. బుక్ సెల్లర్ అండు పబ్లిషర్.
జయశంకర్ అండు కంపెని; 13/79. బొడ్డురామయ్యగారి సందు;
బుర్జుపేట. విశాఖపట్నము.

బృహజ్జాతకము 2-0-0 గ్లేజు 3-0-0
కాలచక్రము 1-0-0 గ్లేజు 1-8-0
జ్ఞానప్రదీపిక అను మళయాళ ప్రశ్నలు వెల 5-0-0
తిలకఫల విజ్ఞానమను పుట్టుమచ్చల ఫలము 0-3-0
కేరళపంచపక్షిప్రశ్న శాస్త్రము 0-8-0
రసయోగ రత్నాకరము 2-0-0
సుశ్రుత శారీరస్థానము 2-8-0
సర్పశాస్త్రము 0-8-0
షర్బత్ పాక రత్నావళి 0-6-0
సహదేవ పశుచికిత్స 0-6-0
వైద్య శతశ్లోకి 0-4-0, 0-6-0
అనుపాన మంజరి 0-8-0
నాడీనిదానము తాత్పర్యం 0-4-0
నాడీజ్ఞానము 0-4-0
బ్రహ్మవిద్య 0-2-0
శుష్క వేదాంత తమోభాస్కరము 3-0-0
సీతారామాంజనేయ సంవాదము
సంగ శేషాచలశాస్త్రిగారి ఆంధ్రటీకా
తాత్పర్య విశేషార్థ సమన్వితము
వెల 3-8-0 గ్లేజు 6-0-0
కైవల్యనవనీతము 5-8-0
ధ్యానామృతం 0-6-0
సమ్మోహనశాస్త్రము అందు అదృష్ట రాజము 1-8-0
అభ్యాసన చక్రము 0-4-0

వేదాంత భక్తి కీర్తనలు 0-1-0
యాజుషప్రయోగ చింతామణి 2-0-0
వ్రతచూడామణి 2-0-0
సకల మంత్రోపాసనక్రమము 0-6-0
దేవీస్తోత్రకదంబము 0-8-0
శివస్తోత్రామృతం 0-4-0
కవిచౌడప్ప శతకం 0-2-0
కల్కిపురాణము 0-12-0, 1-4-0
తెనాలిరామలింగని కథలు 0-4-0
రంగదాసు భజన కీర్తనలు 0-4-0
సుశీల మైనావతి 0-8-0
మరకతవల్లి 0-10-0
శమంతసేన 0-4-0
దొరికితివిరా దొంగ 0-6-0
నేనే దొంగను 0-8-0
విషాద వాసంతిక 0-6-0
వలపుల మడుగు 0-4-0
శకుంతల జనన నాటకం 0-8-0
వైకుంఠ మహాత్మ్యం 0-8-0
ఉషాకళ్యాణం బాణాసురయుద్ధం 0-12-0
కపటవేశ్యా నాటకం 0-10-0
మైరావణ నాటకం 0-8-0
ధర్మాంగద నాటకం (పాలుట్ల) 0-6-0
ఉషా నాటకం (తిరునగరు) 0-4-0
వీరభద్ర నాటకం త్యాగకవి 0-10-0
పడకటింటి రహస్యాలు 1-0-0

ఇంకా అనేక రకములు గలవు.

☞ కాలమానపరిస్థితుల ననుసరించి ధరలు మారుచుండును.

చిరునామా:— ఉప్పల లక్ష్మీకాంతమ్మ, బుక్ సెల్లర్ అండు పబ్లిషర్.
జయశంకర్ అండు కంపెని; 13/79, బొడ్డు రామయ్యగారి సందు;
బురుజుపేట, విశాఖపట్నము.

నవీన ప్రింటర్సు, విశాఖపట్నం. 9-11-51.